




ప్రెస్టీజ్
ప్రెషర్ పాన్

దీనితో వండిన భోజనం తింటే ఎంత సంతృప్తికలుగుతుందో
దీనితో వండడం కూడా అంత సంతృప్తికరంగాను వుంటుంది!



వేపుడు	హెచ్చు వేపుడు	సాట్	ప్రెషర్ కుక్
			

బిర్యానీని చాకచక్యంతో వండండి. లేదా గ్రుడ్డును వేగంగా వేపండి. లేదా పూరీని చక్కగా పొంగించండి. మరి కూరను చకచక తయారుచేయండి. అన్నీ నిమిషాలమీద. ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ అంతటి బహుళ ప్రయోజనకారి అన్నమాట. అది అంత వాటంగా, వసతిగా వుంటుంది. దీనిలో మీరు వేపుడు, హెచ్చు వేపుడు, దోరవేపుడు మరియు ప్రెషర్ కుకింగ్ చేయవచ్చు:

ఒక్క ప్రెస్టీజ్ ప్రెషర్ పాన్ మాత్రమే నూటికి నూరు పాళ్ళ భద్రతను సమకూర్చగల అద్వితీయమైన గాస్కెట్ రిలీజ్ సిస్టంను కలిగియున్నది.

ఇప్పటికే ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్ మీవద్ద వుండివుంటే, మూత లేకుండా దీనిని కొని ఎక్కువగా సొమ్ము ఆదాచేసుకోండి. లేదా సొంత మూత కలదానిని కొనండి. ఈ ప్రెషర్ పాన్ మీకోసమే మరి.

Prestige PRESSURE PAN ©

TTK తయారి.

MAA (S) PP1B TEL 84

ముఖచిత్రం

20 జూలై – 1 ఆగస్టు ఆంధ్రసచిత్రవారపత్రికలో ముఖచిత్రము మా అభిమాన తార అయిన భానుప్రియ ప్రచురించినందుకు కృతజ్ఞతలు

ఎ. ఎస్. గిరిధర్, రాంచెర్ల

నెల్లూరు అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్ పోటీలు

నెల్లూరు అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్ వారు అక్కినేని నాగేశ్వరరావు గారి జన్మదినోత్సవాన్ని, నెల్లూరు టౌన్ హాలులో అతివైభవంగా జరుప నిశ్చయించినారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 19, 20 తేదీలలో అఖిలభారత స్థాయిలో ఏకపాత్రాభినయం, జానపద నృత్యములు, రికార్డు డ్యాన్సులలోను మరియు శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం, సినిమా పాటలలోను పోటీలు నిర్వహిస్తారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా, సినీ దర్శకులు, సినీ నృత్య దర్శకులు, సినీ సంగీత దర్శకులు వ్యవహరిస్తారు.

వివరములకు :–

సెక్రటరీ, అక్కినేని ఆర్ట్స్ అసోసియేషన్,
నియర్ అనితా హాల్, నెల్లూరు–524003
రాయాలి.



న్యూఢిల్లీ లేఖ

ప్రముఖ హిందీ నటి సుందాకని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రికలో డా. జయదుబాషిగారు వ్రాసిన "గూండాలు రాజ్యం చేస్తున్న గుజరాత్ అనే వ్యాసం నాకు చాల బాగా నచ్చింది

బుట్టిపు సత్యవంతుచురెడ్డి, ఇచ్ఛాపురం

"నేమ్ డ్రాపింగ్"

డా. జయదుబాషి న్యూఢిల్లీ లేఖలో నేమ్ డ్రాపింగ్ (పేర్లు వాడుకోవడం అనచ్చు) చాలా విరివిగా చేస్తున్నారు ఆయనతో చదువుకున్న వారి సంగతి, ఆయన తిరిగిన దేశాల సంగతి మొత్తం మీద "ఆత్మస్తుతి పరనింద" ధ్యేయంగా ఉన్నట్టున్నాయి.

గాడేపల్లి సుబ్రహ్మణ్యం, విజయనగరం ☐

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

శుక్రవారం : 20-26 సెప్టెంబరు, '85
శ్రీ క్రోధన నామ సం. భాద్రపద. శు. షష్ఠి

సంపుటము 78 : సంచిక 2

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-50
పోస్టులో 6 నెలల చందా	రు. 71-50
పోస్టులో 12 నెలల చందా	రు. 143-00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
[illegible]

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీ లేఖ


పత్రికలకి స్వేచ్ఛ ఉండాలి



డా. జయదుబాషి

వార్తాపత్రికలు ఏవీ చదవకుండా కేవలం మీరు ఒక్క దూరదర్శన్ మాత్రమే చూస్తున్నట్లయితే మీకు దేశం ఎంతో సుభిక్షంగా ఉన్నట్లు కనిపిస్తుంది. టెలివిషన్ వార్తాప్రసారం ప్రతి రోజూ ప్రధానమంత్రితో నే ప్రారంభం అవుతుంది. ఎవరో రచయిత రాసిన పుస్తకాన్ని దేనినో ఆయన ఆవిష్కరించడం తప్ప పెద్ద విశేషం ఏదీ ఉండదు. ప్రతి రోజూ చేసే పూజలో ముందు విఘ్నేశ్వరుడి ప్రార్థనలా ప్రధానమంత్రి పేరు వినపడుతుంది. టి.వి. అనౌన్సర్‌లు కూడా తక్కువవాళ్లేమీ కాదు కదా, ఆయన పేరుని భక్తి భావం ఉట్టి పడేలా ఉచ్చరిస్తుంటారు. కొందరైతే పేరు చదువుతున్నప్పుడు కళ్లు కూడా మూసుకోవటం మనకి కనిపిస్తుంది. తెర మీద ఆయన పుచ్చ పువ్వులాంటి తెల్లని దుస్తులతో ఎక్కడో గిరిజన ప్రాంతంలోని బాటమీద బురదలో భార్యతో పాటు నడిచి వెళ్తూ ఉంటారు. కానీ ఆవిడ మాత్రం ఎప్పుడూ ఏదో బాధ పడుతూ ఉన్నట్లుగానే కనిపిస్తారు. రీగన్ వైట్ హవుస్‌లో అయినా, ఒరిస్సా పట్నాయక్ నివాసంలో అయినా ఆమె ముఖంలో అలాంటి భావమే కనిపిస్తూ ఉంటుంది. ప్రధానమంత్రి ప్రసంగం కూడా చాలా సాదాగా, తూచినట్లుగా ఉంటుంది. ఆయన ఉచ్చారణ డూన్ స్కూల్‌కి జమ్‌షెడ్‌పూర్ రైల్వే క్లబ్‌కి మధ్య ఎక్కడో ఉంటుంది. కంప్యూటర్ మాట్లాడగలిగితే ఎలా ఉంటుందో ఆ విధంగా ఉంటుదాయన ఉచ్చారణ. ఆయన ప్రసంగాలు మనకి ఎంతో ధైర్యం కలిగించేలా ఉంటాయి. ఆయన మాట్లాడటం పూర్తి కాగానే టి.వి. సెట్‌లో నించి పాలూ, తేనె స్రవిస్తున్నాయేమో చూడాలన్న భ్రమ కలుగుతుంది నాకు కూడా. ప్రధానమంత్రి కేవలం మాటలు చెప్పటమే కాక వాటికి ఆయన కట్టుబడి ఉంటారన్న భావం కలిగించేలా ఉంటాయి ఆ ప్రసంగాలు.

వీటన్నిటి గురించీ నాకు ఎలాంటి పేచీ లేదు. ప్రభుత్వం ప్రచారాన్ని ప్రధానమంత్రితో నే ప్రారంభిస్తుందని నాకు తెలుసు. కానీ అదే ప్రభుత్వం ప్రయివేటు రంగంలో ఉన్న పత్రికల విషయంలో జోక్యం కలిగించుకోవటమే నాకు నచ్చనిది. టెలివిషన్ తెర మీద కనిపించేదంతా నిజం కాదని, ఈ దేశంలో పాలు, తేనె పొంగి పొర్లి పోవటం లేదని మనందరికీ తెలుసు. అభివృద్ధి కార్యక్రమాల పేర అందులో కనిపించే వాటిలో చాలా వరకూ ప్రజలని నమ్మించడానికి రూపొందించినటువంటివే. తప్పుడు సమాచారాన్ని ప్రజలకి అందజేసే హక్కు ప్రభుత్వానికి ఉండవచ్చు ఉండకపోవచ్చు. కానీ పత్రికలు, పత్రికా రచయితలు అది చెయ్యాలి, ఇది చెయ్యాలని చెప్పే హక్కు దానికి



చిందిన కన్నీరే చాలు!

తీయటి మనసుకు
వెచ్చని స్నేహం తోడైతే
ఆ మధుర క్షణం
మరపు రాదు జీవితంలో –

బతుకు విరహమైన
ఎడారి జీవితాన
చిలికిన పన్నీటి జల్లు
చిరునవ్వే చాలు–

ఆశనిరాశల ఊగిసలో
విసిగి వేసారిన ఎదను
ప్రేమహస్తం స్పృశిస్తే
పెన్నిధి వేరొకటుండదు–

జీవితపు చివరి పుటలో
ఎదరు తెన్నులు చూచేవేళ
అందని స్వరమేదో రవళిస్తే
చిందిన కన్నీరే చాలు–

–కస్తూరి


న్యూఢిల్లీ లేఖ

లేదు నేరస్తుల మాదిరిగా పత్రికా రచయితలని ప్రవర్తనా నియమావళిని రూపొందించుకోవాలనటం తగదు వాస్తవంగా చూస్తే కాని పనులు చేసేది ప్రభుత్వం, ఇంకా చెప్పాలంటే దానిని అదుపు చేసే రాజకీయ వాదులు, వారికి బాసటగా ఉండే అధికారవర్గం అసలు అన్నిటికన్నా ఆశ్చర్యకరమైన విషయం రాజకీయవాదులకి మాత్రం ఎలాంటి ప్రవర్తనా నియమావళి లేకపోవటం వాళ్ళు ఎన్ని అబద్ధాలైనా చెప్పి తమ పబ్బం గడుపుకోవచ్చు ఎన్ని వాగ్దానాలనైనా చెయ్యవచ్చు కానీ ఆది తప్పిన పాపం వాళ్ళకి అంటదు చెప్పేది ఒకటి, చేసేది అందుకు పూర్తిగా విరుద్ధమైనదిగా ఉండవచ్చు సిక్కులకి, ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానానికి వ్యతిరేకంగా ప్రధానమంత్రి దేశం అంతటా తిరిగి తీవ్రంగా విమర్శించారు అయితే కొన్ని నెలల తర్వాత దానికి పూర్తి వ్యతిరేకంగా మాట్లాడారు తమని మొండి ధైర్యంతో వ్యతిరేకించిన ప్రతిపక్షాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు ఇలాంటి వారే భారతీయ పత్రికలని, అది కూడా విదేశాలలో, విదేశీయులు ఏర్పాటు చేసిన వేదికల మీద దూషిస్తారు ప్రపంచంలో భారతీయ పత్రికలు చాలా చెడ్డవని చెప్తారు అదేదో వాళ్ళు తమాషాకి ఆ మాటలు అన్నట్లు మన పత్రికలు ఎంతో అణకువగా నవ్వుతూ స్వీకరిస్తాయి ఈ పత్రికా రచయితలే ప్రభుత్వానికి పాదాక్రాంతులైనట్లుగా జాతీయ ప్రచార విధానం, లేదా జాతీయ సమాచార విధానంలాంటి వాటిని ఎర్పాటు చేసి అధికారంలో ఉన్న ఒక రాజకీయ నాయకుడికి అధ్యక్ష స్థానాన్ని కట్టబెడతారు

అసలు జాతీయ సమాచార విధానం అన్నది ఎందుకో నాకు అర్థం కాదు ప్రభుత్వానికి దాని అవసరం ఉందంటే దానికి కొంత అర్థం ఉంది కేవలం ప్రభుత్వానికే సంబంధించిన దానిని 'జాతీయ' అనటం దేనికి? 'ప్రభుత్వ' అంటే సరిపోతుంది పన్ను కట్టేవారి డబ్బుతో ఎంత ఎక్కువ ప్రచారాన్ని, ఆదరణని పొందాలో నిర్ణయించుకోవాల్సింది ప్రభుత్వమే నాకూ, నేను రాసింది చదివే వారికీ మధ్య ఉండేది కేవలం వ్యక్తిగతమైనటువంటిది అందులో ప్రభుత్వం ప్రమేయం అవసరం ఏమిటి?ఎలా రాయాలి, ఏది రాయాలన్నది చట్టం పరిధిలో నేను నిర్ణయించుకోవాల్సినటువంటిది చట్టబద్ధంగా, న్యాయ సూత్రాలకి కట్టుబడి ఏ విషయాన్నైనా నేను నా పాఠకుడికి చెప్పటానికి ప్రత్యేకంగా వేరే న్యాయ సూత్రాలు ఎందుకు?ప్రభుత్వం పత్రికల గొంతు నులిమి చంపాలనుకుంటే తప్ప వాటి అవసరం లేదు. ప్రభుత్వం చెప్పు చేతలలో పత్రికలు ఉండాలనుకుంటే తప్ప వాటికి ప్రత్యేక ప్రవర్తనా నియమావళిని సూచించాల్సిన పని లేదు.

లార్డ్ బ్రావర్‌బ్రూక్‌ని మీరు పత్రికలు ఎందుకు నడుపుతున్నారని ఎవరో అడిగారట అందుకాయన ప్రచారం కోసం అని సమాధానం చెప్పారు మనకి ఏవో కొన్ని భావాలు, ఆదర్శాలు, ఊహలు ఉంటాయి అవి అధికారంలో ఉన్న వారికి నచ్చవచ్చు, నచ్చకపోవచ్చు మన దృక్పథం ఏమిటో మనం వివరిస్తాము చట్టం పరిధిలో నేను నా ఉద్దేశాలని రాసేటప్పుడు మళ్ళీ దానికి వేరే ప్రత్యేక చట్టం ఎందుకు? అందరికీ వర్తించే చట్టమేదో అదే నాకు కూడా వర్తిస్తుంది తప్పుడు సమాచారాన్ని సంచలనం సృష్టించడానికి రాస్తే చదివేవారికి నమ్మకం పోతుంది దానిని ఎవరూ చదవరు ఆ పత్రికని ఎవరూ కొనరు అలాంటి తప్పుడు వార్తలు రాసే పత్రికలెన్నో కాలగర్భంలో కలిసిపోయాయి నమ్మకమైన వార్తలు రాస్తే దానిని అంతా చదువుతారు ఆ పత్రికలు నిలబడతాయి, ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందింప చేసుకుంటాయి ఏది మంచో, ఏది చెడో పాఠకులే నిర్ణయిస్తారు కానీ ఢిల్లీలోని ఏదో భవనంలో ఉన్నత పీఠాన్ని అదిరోహించిన మంత్రి కాదు, మరెక్కడో ఎ సి గదులలో కూర్చునే ఉన్నతాధికారి కాదు స్వేచ్ఛ ఉన్న దేశంలో ప్రజలకి తామేది చదవాలో నిర్ణయించుకునే స్వాతంత్ర్యం ఉండాలి సభ్యత, సంస్కారం పరిధిలో ఉన్న వేటినైనా చూసే స్వేచ్ఛ వారికి ఉండాలి ప్రభుత్వం వాటికి సంబంధించిన న్యాయ సూత్రాలని మాత్రమే రూపొందించాలి పత్రికలు తమకి తాముగా నిబందనావళిని రూపొందించుకోవచ్చు కానీ వాటంతట అవి స్వేచ్ఛగా రూపొందించుకోవాలె తప్ప మంచి చేస్తున్నామనే ముసుగులో అధికారంలోని వారు బలవంతంగా వాటిపై ఆంక్షలు విధించకూడదు

స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఉన్న ఏ దేశంలో అయినా ప్రభుత్వానికి పత్రికలకి మధ్య సామరస్యపూర్వకమైన సదవగాహన ఉండాలి ప్రభుత్వం పత్రికల పట్ల ఓర్పుని ప్రదర్శించాలి అలాగే పత్రికలు కూడా ప్రభుత్వం చట్ట ప్రకారం తమ విధులని సక్రమంగా నిర్వర్తిస్తున్నప్పుడు దాని పట్ల ఉదాసీనంగా ఉండవచ్చు ఫాసిస్టు, కమ్యూనిస్టు దేశాలలోనే పత్రికలవారు ప్రభుత్వానికి బాగా సన్నిహితంగా ఉంటారు, ఎంత నీచమైన పనికైనా దిగజారుతారు అత్యవసర పరిస్థితిలో అదే జరిగింది మళ్ళీ అలాంటి చౌకబారు వ్యక్తులే ఇప్పుడు తిరిగి తల ఎత్తటం చాలా విచారకరమైన విషయం . □



వారఫలం

20-9-1985 శుక్రవారం మొదలు 26-9-1985 గురువారం వరకు

★ **మేషం** : మిరు వ్యాపారం చేసేలాగైతే, అది బారి వ్యాపారమయితే యింకా శ్రద్ధ అవసరం రచనా విదానాన కొందరకు అనుకూలమున్నది ఎంతో డబ్బు వసూలు కావలసి యున్నది జాగ్రత్తపడి వసూలునకు ఉపక్రమించండి స్త్రీలకు తమ కొరకొ, సంతానం కొరకొ చేసిన ఉద్యోగ యత్నాలు సపలమయ్యే వారం

★ **వృషభం** : చాలా కాలంగా వేచియుండి ఎదురుతెన్నులు చూచే ఒకానొక వ్యవహారం సానుకూలం కాగలదు. గ్రహించండి స్థితియందు పెంపు కనిపిస్తుంది స్త్రీలకు అత్యవసరంగా నగలో, భూమిగాని అమ్మవలసిన పరిస్థితులుంటాయి

★ **మిధునం** : అనవసరంగా యితరుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని యిబ్బందులపాలు కాగలరు వృదా శ్రమకు గురికాగలరు అంతో యింతో పరుల కొరకొ, బంధువుల కొరకొ ధనం వెచ్చించవలసి రావచ్చు. గ్రహించండి స్త్రీలకు కృషి కొలది ఆదాయం, నగలు చేయించుటయందు నిమగ్నులు కాగలరు

★ **కర్కాటకం** : ఆదాయమున్నది, అన్ని రంగాలలో సదవకాశాలు లబ్యం కాగలవు వస్తు సేకరణకు అనుకూల సమయం చాలామంది. ఆశించిన వాహనం, పట్టుదలతో సాదించుకొగలుగుతారు వ్యవహారరీత్యా ఉత్తమ కాలమని భావించి యత్నించుట ఎంతైనా న్యాయం స్త్రీలకు స్థిరాస్తి పెంపొందించే యత్నాలందు నిమగ్నులు కాగలరు

★ **సింహం** : దూర ప్రాంతాల నుండి బందువులో, కావలసినవారో, మిత్రులో యింటికి రాగలరు ఒకానొక వ్యవహారంలో వారిక తోడుపడవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది శ్రమకు కూడ గురికానున్నారు కొందరకు భూమిగాని, వస్తువులుగాని, సునాయాసంగా సేకరించుకొగలరు స్త్రీలకు నాలుగు రీతులా సదవకాశాలు లబ్యం కాగలవు శ్రమించి అందుకోండి

★ **కన్య** : విలాసాలకు డబ్బు వెచ్చించవచ్చు గాని, అధిక వ్యయం చేయటం న్యాయంగాదు దేశ కాల పరిస్థితులను బట్టి వ్యవహరించాలి భూ సంపాదన యత్నం ఈ వారం సాగిరాదని గ్రహించాలి వ్యర్ధ ప్రయత్నాలతో కాలక్షేపం చేయటం న్యాయంగాదు కాలం అమూల్యం గదా' స్త్రీలకు పట్టువస్త్రములకు విజ్ఞానశాస్త్ర ప్రావీణ్యులకు సదవకాశాలు లబ్యం కాగలవు గ్రహించండి

★ **తుల** : నూతన వ్యక్తులు దాపునకు రానున్నారు రాజకీయంగా మి స్థితియందు కొంత మెరుగు కనిపిస్తుంది ఎలాగైనా ప్రజా సమూహంలో పెరు తెచ్చుకోవాలని యత్నిస్తారు కృషి చేయండి. కొంత మేలే జరుగుతుంది స్త్రీలకు వృత్తియందు వికాసం, ధన రాబడికి అవకాశం

★ **వృశ్చికం** : నూతనాంశాలు గ్రహిస్తారు దూరభారాల నుండి మిత్రులో, బంధువులో యింటికి రానున్నారు సాటివారి పోటిని ఎదుర్కొనవలసిన పరిస్థితులుంటాయి మిత్ర సంఘమందు గౌరవప్రతిష్ఠలమరుతాయి స్త్రీలకు బంధువులతో తగాదాలు, చుట్టుపక్కల వారితో గొడవలు రాకుండా చూచుకోవాలి

★ **ధనుస్సు** : అనవసర జోక్యాలలో కాలం వృదా చేయవలసి వస్తుంది అదేమంత మంచి అలవాటు' మిరు గావించదగిన కార్యక్రమం చాల ఉంది గ్రహించి మసలుకోండి అప్రయత్నంగా దనం కొందరు ఆశించుటకు తగిన గ్రహానుకూలత గలదు స్త్రీలకు విదేశయానాన్ని గూర్చి, యిటివల బాగా కలలు కన్నారుగా' ఒకవేళ కొంతలో కొంత మేలు జరుగవచ్చు

★ **మకరం** : అధికారం అభివృద్ధి నందగలదు ఒకవేళ జాయింట్ వ్యాపారమయితే మి మాటకే విలువ ఏర్పడుతుంది మంచి లాబప్రదాయక వారమని గ్రహించండి నట గాయక శిల్ప కళా ప్రావీణ్యులకు సదవకాశాలు వారాంతాన లబ్యంకాగలవు స్త్రీలకు రాజకియంగా పరిభ్రమించే వారయితే అనుకూల వారమే

★ **కుంభం** : **అన్ని రంగాలలో సదవకాశాలు లభ్యంకాగలవు వ్యవహారం చేసిన మటుకు చాలు, 'కోర్టు'కు తిరిగిన మటుకు చాలు రాజీ మార్గం అవలంభించటం శ్రేయస్కరం సాటివారితో వ్యవహరించేటప్పుడు, లావాదేవీలలో జాగ్రత్తగా మెలగాలి స్త్రీలకు విద్యావిషయంగా పెంపు, ధనలబ్ధికి అవకాశం గల వారం**


★ **మీనం** : **ఎవరేమనుకొనినా మి కర్తవ్యం, వ్యవహార రంగాన, గృహ కార్యనిర్వహణమందు నెరవేర్పక తప్పదు. కర్తవ్య లోపం కనిపించరాదు అవసరానికి, ఉన్న ఖర్చుకు తగిన ఆదాయం సమకూడుతుంది వ్యాపారం చేసేలాగైతే బాగా సుగుణం కనిపించగల వారమే స్త్రీలకు నూతన వ్యక్తుల పరిచయం, ధనాఢ్యుల వలన, ఉన్నతోద్యోగుల వలన మేలు జరిగి తీరుతుంది. వేచి, చూచి గ్రహించి మేలుపొందండి**

-విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

వ్యక్తిగతం



రచయిత శ్రీ తక్కాళి శివ శంకరపిళ్ళైకి 1984 వ సంవత్సరానికి జ్ఞాన పీఠం అవార్డు లబించింది ఈ అవార్డు వల్ల లక్షా నలభైవేల రూపాయల నగదు బహుమతి లబిస్తుంది అలెప్పి సమిపంలోని తక్కాళిలో ఈయన 1914 లో జన్మించారు తక్కాళిగా ప్రసిద్ధి పొందిన ఈయన ఎన్నొ కదలు, నవలలు రాశారు మొట్టమొదటి కదల సంపుటి పుదు మలర్', నవల 'ప్రతిఫలం' ఇతర రచనలలో 'తోట్టియుడె మగన్' 'రన్టితాంగళి' 'చమ్మిన్'సాహిత్య అకాడెమి అవార్డులు అందుకున్నాయి 'చమ్మిన్'నవల చలన చిత్రంగా రూపొందింపబడి రాష్ట్రపతి బంగారు పతకాన్ని అందుకున్నది ☐



గంటర్ రొచెల్ట్‌ని (46) మ్యూనిచ్ ఇకారస్ అనవచ్చునేమో' గాలి లోన ఎగరడ మంటె ఈయనకు ప్రాణపదం'ఆ దాహసస్నానే ఈయన ఒరి కళ్ళల్లొ మెరుపు కనిపిస్తుంది ఇలాంటి మెరుపు రైట్ సొదరులకు కూడా కనిపించేదట' రొచెల్ట్ కుమారుడు ఎలియస్ హోల్గర్ (18) కూడా తండ్రి లాగే వాయు ప్రయాణాలంటే మక్కువ కనబరుస్తారు తక్కువ కర్చు, తక్కువ శ్రమతో గాలిలోకి వెళ్ళి క్షేమంగా దిగి రాగలగాలి అనేది రొచెల్ట్ అబిమతం' సౌర శక్తితో పని చేసె అతి చిన్న విమానంలో రొచెల్ట్ ప్రయాణం చేసి ప్రపంచరికార్డ్‌ని స్థాపించారు పోతే ఈయన కుమారుడు హోల్గర్ 28 కిలో గ్రాముల బరువు ఉన్న సూపర్ ఫ్లైట్ మెషన్‌లొ అత్యంత వేగంగా ప్రయాణించి మరొ రికార్డ్‌ని నెలకొల్పారు సైకిల్‌కి ఉండే పెడల్స్ లాంటివి అమర్చి హెలికాప్టర్‌ని కండరాల శక్తితో నడిపిన ఘనత కూడా రొచెల్ట్‌కె దక్కుతుంది ఈ ప్రయోగం కోసం ఈయనకు ఎకోర్స్‌కు కంపెనీ వారు 15,000 డాలర్‌ల నిదిని సమకూర్చిపెట్టారు

కర్బనపు తంతువులతొ నిర్మించబడే అతి తెలికైన యంత్రం ద్వారా గాలిలోకి వెళ్ళాలని ప్రస్తుతం రొచెల్ట్ ఆలోచిస్తున్నారు కర్బనపు తంతువులకు ఉక్కు కన్నా 20 రెట్లు ఎక్కువ నిరోధక శక్తి వాతావరణ పరంగా ఉంటుంది పయిగా ఈ తంతువుల బరువు ఉక్కుకన్నా 5 రెట్లు తక్కువ కూడా' రొచెల్ట్ మరి విచిత్రమైన విషయాన్ని చెబుతున్నారు అతి త్వరలోనే ఈయన భుజాలకు రెక్కలని తొడుగుకొని పచ్చిక మైదానాన్ని నిమిషాలమిద దాటుతారట ' ☐

సీరియల్

అంతరాలు-అంతర్యాలు

బోసుబాబు

(గత సంచిక తరువాయి)

'రండి, రండి, ఇదే మా ఇల్లు', అని సుబ్బారావుగారు అన్నమాటలు విని, ఎవరో వస్తున్నారనుకుని, తల్లీ కూతుళ్లు లేచి లోపలికి వెళ్ళిపోయారు

సుబ్బారావుగారి వెంట లోపలికి అడుగు పెట్టిన వ్యక్తి ఎవరో కాదు శ్యామసుందర రావే

'కూర్చోండి ' అంటూ అతిధికి కుర్చీ చూపించారు శ్యామం కూర్చున్నాడు ఆ గదిలో ఒక చాప పరచివుంది మరో ఈతచాప చుట్ట మూలగా నిలబెట్టబడివుంది చిన్న టేబిల్ రెండు పాత కుర్చీలు గోడలమీద మసిబారిన జాతీయ నాయకుల ఫోటోలు కనబడుతున్నాయి

'సింపుల్‌గా వుండటంలోనే సంస్కారం వుందంటాను అవునా ' శ్యామం అర్థాంతరంగా, అనుకోకుండా వ్యాఖ్యానించాడు

'అవునండి మరి మనోవాక్కాయ కర్మలలో కూడా చిత్తశుద్ధి వుండటం ఉత్తమ సంస్కారమంటాను గాంధిగారు ఏం చెప్పాడు భయం పనికిరాదన్నాడు సత్యమే పలకమన్నాడు 'సత్యమేవజయతే' అన్న సూక్తిని పాటించినప్పుడే మానవుడు చిత్తశుద్ధితో ప్రవర్తించగలుగుతాడు .. అన్నట్టు మాటల సందడిలో మరచిపోయాను. క్షమించండి మీకు, ఈ టైముకు కాఫీ తీసుకునే అలవాటుందా చెప్పండి ఇప్పుడే తయారు చేయిస్తాను మా ఇంట్లో కాఫీ, టీల అభ్యాసం లేదు లెండి....'

'అబ్బే లేదండి . నాక్కూడా అభ్యాసం లేదు కాఫీ తీసుకుంటాను గాని, మితంగానే ఇప్పుడు మాత్రం మంచినీళ్ళు ఇవ్వండి చాలు.

'అహ్హహ్హహ్హ ' అని సుబ్బారావుగారు నవ్వుతూ . 'మంచి తీర్థం చాలంటారు .. సరే .' అని లోపలికి చూస్తూ, 'అమ్మా! సరోజా, ఓ గ్లాసు మంచి తీర్థం తీసుకురా' అనిపెద్దగా చెప్పారు

'నేనేమి మొహమాట పడటం లేదు నాకు నిజంగానే ఎలాంటి అభ్యాసాలూ లేవు చివరికి సినిమాలకి వెళ్ళడం కూడా అంతంత మాత్రమే సమయమంతా మా ఆఫీసు పనితోనే సరిపోతుంది '

ఇంతలో సరోజ మంచినీళ్ల గ్లాసు తెచ్చి శ్యామానికి అందించింది అలా గ్లాసు అందిస్తున్నప్పుడు సరోజ, అందుకుంటున్నప్పుడు శ్యామం ఒకసారిగా మొహాలు చూసుకున్నారు శ్యామం చూపులు యధాలాపంగానే వున్నాయి. సరోజ చూపులు కూడా దాదాపు అంతే మంచినీళ్లు త్రాగి గ్లాసు అందిస్తున్నప్పుడు శ్యామం, సరోజను చూడనేలేదు కాని సరోజ మాత్రం గ్లాసు అందుకుంటూ శ్యామాన్ని మరోసారి చూసింది ఈ సారి కొద్దిక్షణాలు చూపులు నిలిచాయి ఆ చూపుల్లో కించిత్తు పరిశీలన తప్ప మరే భావం లేదు సరోజ లోపలికి వెళ్ళిపోయింది గదిలోకి వెళ్లి మంచంమీద కూర్చుని వీక్లీ తెరచింది అయినా పేజీల లోని అక్షరాల మీద దృష్టి సరిగా నిలబడటంలేదు ఇదివరకెన్నడూ చూడని కొత్త రూపం– అస్పష్టమైన రూపం– ఎక్కడో దూరాన లీలామాత్రంగా దృగ్గోచర మవుతున్న బావన తొలిసారిగా సరోజ హృదయంలో చోటు చేసుకుంది ఆ భావనకు కూడా ఓ రూపమనేది ఏర్పడలేదు

ముందు గదిలో నుంచి మాటలు వినబడుతున్నాయి

సుబ్బారావు గారి మాటలు

' . మీరు చెప్పింది కూడా నిజమేననిపిస్తోంది ఏది ఏమైనా, నాయకుల్లో చిత్తశుద్ధిలోపించితే, అన్నీ ఇలానే తగులడతాయి నాకొక్కటే విచారం . ఏమంటారా ఇంతగా కష్టించి సంపాదించుకున్న స్వాతంత్ర్యం లుప్తమై, మళ్ళీ ఏ పరాయి వాడికైనా దాస్యం చేయవలసి వస్తుందేమోనని . '

మరికొన్ని క్షణాలకు అతిథిగా వచ్చిన యువకుని కంఠ స్వరం వినబడింది శ్యామం అంటున్నాడు

'....నైతిక విలువలనేవి ఎప్పుడూ మారవు కాని పరిస్థితులను బట్టి, పురోగతి సాధనకు చేపట్టవలసిన మార్గాలు మాత్రం మారుతుంటాయి '

ఏ సందర్భంగా శ్యామం ఈ మాటలు అన్నాడో సరోజకు తెలియదు అయితే ఆ మాటలను, ఆ అమ్మాయి మనసు, తనకు తెలియకుండానే ఒకటికి రెండు సార్లు మననం చేసుకుంది

'ఇక వెళ్లొస్తాను' అంటూ శ్యామం లేచాడు సుబ్బారావుగారు కూడా లేచారు సరోజ చివాల్న లేచి, గదిలో నుంచి బయటకు వచ్చి, ముందుగదిలోకి తొంగిచూచింది వెంటనే తలదించుకుని వంటింటి వైపు వెళ్ళిపోయింది ఇదేమీ గమనించకుండానే శ్యామం, ఆయన వెంట సుబ్బారావుగారు బయటకు వెళ్ళిపోయారు.

శ్యామాన్ని సాగనంపిన తర్వాత సుబ్బారావుగారు ఇంట్లోకి తిరిగివచ్చారు. దుస్తులు మార్చుకుని లోపలికి వెడుతూ, . 'ఏమేవ్, ఈ వచ్చినాయ నెవరో తెలుసా. గొప్ప మేధావి చాకులాంటి బుర్ర. మాంచి చురుకైన వాడుకూడా పది మందికి ఒకే సారి సమాధానం చెప్పగలడనుకో . ' అంటూ శ్యామాన్ని గురించి కొంతంతగా పొగిడారు

జరిగిన కథ–3 : సుబ్బారావుగారు వ్యక్తిత్వంగల వారు, పరోపకారి ఆయన సతీమణి సుబ్బమ్మగారు ఎదిగిన కొడుకులు డబ్బు సహాయం చేయడం లేదే అని, చిన్నకూతురు సరోజ చిన్న చిన్న సరదాలు కూడా తీర్చలేక పోతున్నామే అని ఆమె బాధ పెద్దకూతురు శాంతను పురిటికి తీసుకు రావటానికి పైకం అవసరమై పరందామయ్య దగ్గర ఇంటికి సంబంధించిన ఖాతాలో రాయించి అప్పు తిసుకువచ్చి శాంతను తీసుకురావడానికి వెళ్తారు సుబ్బారావుగారు శాంతను, పిల్లలను విజయవాడ తీసుకు వస్తారు. ప్రయాణంలో ఆయనకు శ్యామసుందరరావు పరిచయం అవుతాడు

'ఎవరైతే నేమండీ, ఇక, లోకాభిరామాయణానికి అంతులేదేవిఁటి? ఈ చర్చలువిని, విని విసుగెత్తి పోయింది. ఇంటికి అమ్మాయొచ్చిందికదా, సంగతి సందర్భాలు తెలుసుకుని ఏమేం కావాలో తీసుకురావద్దూ . ' భార్య మెత్త మెత్తగా నాలుగు వడ్డించింది

'నువు నోరు ముయ్ వోయ్, అన్నీ తెలిసినట్టే మాట్లాడతావు . ఉఁ ఇక చెప్పు ఏమేం కావాలో లిస్టు రాసివ్వు త్వరగా క్షణంలో తెస్తాను'

'వినండి చెబుతా బియ్యం నిండుకున్నాయి వెచ్చాలు అడుగంటాయి పచ్చళ్ళు పట్టి, అమ్మాయి తిరిగి వెళ్ళేప్పుడు పంపడానికి గాను మిరపకాయలు, నూనె వగైరా దినుసులు తీసుకు రావడం ముఖ్యం '

'అదేవిఁటే, బియ్యం తెచ్చి ఎన్నాళ్ళయిందని '? భర్త ఆశ్చర్యంగా అడిగారు

'తెచ్చి పదిరోజులే అయిందనుకోండి కాని బదుళ్ళు తెచ్చిన చోట తిరిగి ఇవ్వద్దూ వెచ్చాలు మాత్రం నెలకు సరిపడా తెస్తున్న దేది ఈ పూటకు మాత్రం తిరగమోతలోకి ఎండుమిరపకాయ తొడిమ కూడా లేదు మీ ఇష్టం ' రాద్ధాంతంగా చెప్పింది సుబ్బమ్మగారు

'అమ్మా, నాకు పచ్చళ్ళేవీ వద్దు మీరే తిప్పలు పడుతోంటే, ఇవన్నీ ఎలా చేస్తారు 'పెద్దమ్మాయి తన అభిప్రాయం తెలిపింది.

'నువ్వూరుకోవే వెర్రిదానా నీకేఁ తర్వాత మీ ఆయన దెప్పడానికా పుట్టింటికెళ్ళావు, వట్టి చేతులతో తిరిగొచ్చావని '

'ఆయన అలాంటివారేమీ కాదు' భర్త మనసు విప్పి చెప్పింది శాంత

"ఏమిట్రా, ఇంటిని రచ్చబండ చేస్తారు కావాల్సినవేవో రాసివ్వమన్నానుగా"

'నాన్నా, చెల్లాయికి దాపుడు గుడ్డలు బొత్తిగా లేవు. నాకేవేనా కొనదలుచుకుంటే, మానేసి దానికి తెచ్చి పెట్టండి."

"అక్కా, నా కిప్పుడేమీ అక్కర లేదు. ముందు నీవు కొనుక్కో."

భార్య లిస్టు రాసిచ్చింది సుబ్బారావుగారు బజారుకు బయలు దేరారు


* * * * *

అదొక పెద్ద మేడ దాని చుట్టూ ప్రహరీ గోడ. గేటు త్రోసుకుని సరోజ లోపలికి ప్రవేశించింది. పోర్టికో మెట్లెక్కి సింహద్వారం వద్ద తలుపు ప్రక్కన వున్న కాలింగ్ బజర్ ప్రెస్ చేసింది. కొద్ది క్షణాల్లో తలుపులు తెరుచుకున్నాయి ఓ వృద్ధురాలు ప్రత్యక్షం 'ఎవరు కావాలమ్మా!" అని ఆ వృద్ధురాలు ప్రశ్నించింది.

శోభారాణి వున్నదా?"

"చిన్నమ్మాయిగారా . వుంది ఆ పక్క గదిలో కూర్చుని ఎవరితోనో మాట్లాడుతోంది. మీరు కూడా వెళ్ళొచ్చు"

సరోజ ప్రక్క గదిలోకి వెళ్ళింది. అది నిజానికి గదిగా లేదు చిన్న సైజు హాలంతవుంది సుబ్బారావుగారి ఇంటికి సుమారు ఫర్లాంగు దూరంలోనే వుంది ఈ మేడ. శోభ డిగ్రీ చదువుతున్న అమ్మాయి అయినా సరోజతో స్నేహం వుంది. శోభ సర్వజ్ఞురాలన్న అభిప్రాయం సరోజకు వుంది. కొత్త విషయాలేవైనా తెలుసుకోవాలను కున్నప్పుడు శోభను కలుస్తుంది. ఈసారి కూడా బహుశా



అంతరాలు–అంతర్యాలు

అందుకే వచ్చినదేమో!

ఆ గదిలో శోభ ఒక్కతే కాకుండా మరో ముగ్గురు అమ్మాయిలు వున్నారు వాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు సరోజను చూడగానే, శోభలేచి

హాయ్, సరూ, ఎప్పుడొచ్చావు రా, రా లోపలికి అంటూ ఆహ్వానించింది తన స్నేహితురాళ్ళు ముగ్గురికీ సరోజను పరిచయం చేసింది ఆ ముగ్గురు అమ్మాయిలూ సరోజను చూసి అదోలా ముఖం పెట్టారు సరోజ కూడా సోఫాలో కూర్చుంది

శోభ, సుందరి, శ్యామల, గ్రేస్‌మేరి– అంతా కాలు మీద కాలు వేసుకుని దర్జాగా రాణుల్లా కూర్చున్నారు సరోజ మాత్రం అణకువతో, పొందికగా కూర్చుంది

సుందరి నుదుటిపై పడిన రింగుల జుత్తును చూపుడు వేలుతో మరింత మెలివేస్తోంది శ్యామల తన వాలు జడను కుడిచేతిలోకి తీసుకుని చక్రంలా తిప్పుతోంది

ఇక గ్రేస్‌మేరిది మరో అవస్థ ఆమె పమిట కొంగు మూడు సార్లు జారిపడిపోతే సరిచేసుకుంది నాలుగోసారి కూడా జారిపోయేసరికి, సుందరి చూచి పోనీలేవే పడిపోనీ ఇక్కడ మగాళ్ళెవరూ లేరుగా అని సలహా యిచ్చింది

ఏం మగాళ్ళుంటే మాత్రం బయమా శ్యామల వ్యాఖ్య

బయం కాదే సిగ్గు సుందరి వాదం ప్రారంబించబోయింది

సిగ్గా సిగ్గంటే ఏమిటే అదేమైనా బొగ్గా నాకు మాత్రం నలుపంటే మహా రోత అయినా నాకు తెలీక అడుగుతాను, డ్రెస్ అనేది అందాన్ని పెంచడానికా, చంపడానికా చెప్పు

అందాన్ని పెంచడానికే అనుకో అంతమాత్రాన దాచుకోవలసిన అందాల్ని ఎక్స్‌పోజ్ చేయలేముగా

"అదే గిర్ళిగా ఫీలవడమంటే యూ ధర్టీ క్రీచర్ ఇటు విను అందం అనేది ఓ వరం అది అందరికీ లభించదు అందం వున్న వాళ్ళు దాన్ని ఇనుమడింప జేసుకోవాలి ప్రకృతిలోని సహజ సౌందర్యం ఎటువంటిదో, అమ్మాయిల సౌందర్యం కూడా అటువంటిదే అంతేకాదు ఒక చిత్రకారుడు సౌందర్యోపాసకుడై, ఓ అందాలరాశి చిత్రాన్ని అద్భుతంగా చిత్రించాడనుకో,– దాన్ని తాను చూచుకుని మురిసి పోవడానికా లేక, పది మందికి ఆనందాన్ని పంచి ఇవ్వడానికా చెప్పు

శభాష్, బాగా చెప్పింది శ్యామల అంటూ సంతోషంతో చప్పట్లు చరిచింది శోభ

"మనం స్లీవ్‌లెస్ బ్లౌజ్‌లు వేసుకుంటున్నది ఎందుకు? శరీరం ఎంత పుష్టిగా వుందో వెల్లడించుకోడానికి కాదా భుజాల మొదలుకుని, మునివ్రేళ్ల వరకు మెరుస్తున్న ఛాయను, సౌకుమార్యాన్ని నునుపులను ప్రదర్శించేది, ఎదటివాళ్లను ఆకర్షించి ఆకట్టుకోడానికి కాదా నాభి కనిపించేటట్టు, కుచ్చిళ్ళు గుదిగుచ్చి, నాభి క్రిందకే చేరేటట్టు చీర కట్టడం దేనికో మిస మిసలాడే యవ్వనానికి సిగ్గెందుకు అన్నట్టుగా బలంగా వున్న పిరుదులు, ఊరువులు బయటకు తన్నుకు వచ్చేట్టుగా బిగించి మరి చీర కట్టడం దేనికంటావ్ ముందు, వెనుకా కూడా ఇంద్ర ధనుస్సులా కత్తిరించబడని బ్లౌజ్‌ను వేసుకోడానికి మనసొప్పుతుందా చెప్పు ముందు భాగంలో నాభితో సహా మెరిసే నునుపైన ఉదరం, వెనుక భాగంలో నడుముతో సహా వీపులో మూడు ముప్పావు వంతు చూచేవారికి వెర్రెక్కించేటట్టు ప్రదర్శించడం– ఇదంతా దేనికనుకుంటున్నావో తెలుసా నా వెర్రి సుందరీ మన అందాలను వెదజల్లి ఆనందానుభూతిని కలిగించడానికే తెలిసిందా శ్యామల కించిత్తు ఉద్వేగంతోనే అన్నది

అబ్బబ్బబ్బ చాలించండోయ్ మీ చర్చ ఇంతకీ నా పమిట జారిపడిందనేగా మీరి వాదం పెంచింది అంటూ పకాలున నవ్వింది గ్రేస్‌మేరి

సుందరి విడిచిపెట్టలేదు

అయితే, మన భారతీయ సాంప్రదాయాల గురించి, శీల్యాన్ని గురించి చెబుతుంటారు గదా, దాని మాటేమిటి

లెక్చర్లు దంచడం తేలికనే . మొన్న నీ మధ్య ఓ మహిళల సమావేశానికి వెళ్లాను అక్కడ ఓ మహానాయకురాలు మన ప్రాచీన సంస్కృతి, సాంప్రదాయాలను గురించి మహోపన్యాసం చేసింది ఆవిడగారు, వయస్సు నలభయ్యోపడిలో పడినా, పదహారేళ్ల కుర్రాళ్ళు వెంటబడేట్టుగా డ్రస్ చేసుకుంది ఇక అలాంటి వారి మాటలకు ఎంత విలువ వుంటుందో నీవే చెప్పు అంటూ శ్యామల తన వాదం నెగ్గాలన్న ధోరణిలో చెప్పింది

సరోజ నలుగురి మధ్య కూర్చుని వున్నా ఎవరూ పట్టించుకోనే లేదు ఆ అమ్మాయి కూడా వాళ్ల చర్చలో తలదూర్చనూలేదు


శోభ ఓ సారి సరోజ వైపు దృష్టి నిలిపి–


హాయ్, సరోజా ఏమిటే మూగనోము నువు కూడా నలుగురితో పాటు కలసి పోవాలి మాట్లాడు మరి అంది

ఏమి అనుకోకండి నాకు ఇంటి పనులు, చదువు తప్ప మరేమి తెలియదు సరోజ తగ్గు స్వరంతో చెప్పింది

శోభ తప్ప, మిగతావారంతా పకపక నవ్వారు సరోజకు అక్కడి వాతావరణం నచ్చలేదు వెళ్ళిపోదామనుకుంది

ఇంతలో శోభ–





అంతరాలు-ఆంతర్యాలు

"ఏమిటబ్రా, పోనీ సినిమాలు గురించి కాస్సేపు మాట్లాడుకుందామా."

"వద్దే శోభా. దానిలో నుంచి అభిమాన తారల్లోకి చర్చ వెడుతుంది. దానితో వాగ్యుద్ధం. కరుణ, అనూరాధ ఎంతో ఇదిగా వుండేవాళ్ళు. నీకు తెలుసుగా. ఇప్పుడు బద్ధ శత్రువులై పోయారు. ఎందుకో తెలుసా... వాళ్ళ అభిమాన తారల గురించే వాదులాడుకుని విడిపోయారు. మనం ఇప్పుడు చర్చ ప్రారంభిస్తే మి ఫర్నిచర్కే కాదు, మనకు కూడా రిపేరు అవసరమవుతుంది... వద్దు తల్లీ... ఊరుకో...." సుందరి సలహా పూర్వకంగా అంది.

"పోనీ, ఓ రెండు రవుండ్లు వేసుకుందామా?" గ్రేస్‌మేరి కొత్త ప్రతిపాదన.

"ఏ రవుండ్లే తల్లీ..." శోభ ప్రశ్న.

"ముక్కలుంటే కలిపి కాసేపు కాలక్షేపం చేదామని..."

"అదా విషయం. రవుండ్లంటే ఛీర్స్ చెప్పుకుని, పెగ్‌లు పుచ్చుకోడం అనుకున్నాను...' శోభ అంది.

శ్యామల అందుకుంది....

"శోభా నీవేదో ఆశ్చర్యంగా చెబుతున్నావే. మనకింకా అలవాటు కాలేదు గాని, మనకంటే పెద్దవాళ్ళలో ఎప్పట్నించో వుంది... సొసైటి లేడీస్- అనగా- సభ్యత తెలిసిన మహిళలు- అని వాళ్ళనే అంటున్నారట."

"అయితే, మనం మాత్రం ఏమి తీసిపోయాం. ఆ సభ్యత కూడా అర్జంటుగా నేర్చేసుకుంటే సరి..." అంది శోభ.

శ్యామల మళ్ళీ అంది:

"యధారాజా తధా ప్రజా అన్నట్లుగా, పెద్ద వాళ్ళను చూచి పిల్లలు కూడా నేర్చుకుంటున్నారు. కాలేజి డే సెలిబ్రేషన్సు జరిగితే, క్లాసు రూముల్లోను, బయట కూడా డిగ్రి చదివే ఆడపిల్లలు సాఫ్ట్ డ్రింక్స్ చేతపట్టుకుని తప్ప తాగిన వాళ్ళలా తూలుతూ అభినయం చేస్తున్నారట. మరి అబ్బాయిలు వెంటబడి అల్లరి చేయక ఏంచేస్తారు..."

"అవునో యు శ్యామల, నీవన్న మాట నాకూ తెలుసు. మా ఫ్రెండ్ రేష్మా ఓసారి ఏమన్నదో తెలుసా. తనను ఫాలో అయ్యే అబ్బాయిలంటే చాలా ఇష్టమట. ఎందుకే... అని అడిగాను.... తానొక మాగ్నెట్ అని, తన వెంటబడే అబ్బాయిలు ఇనుప ముక్కల వంటి వాళ్ళని పోలిక కూడా తెచ్చింది..." సుందరి కూడా కల్పించుకుని చెప్పింది.

"ఇంకానయం.... కుక్కలన్నది కాదు..." పకాలున నవ్వుతూ వ్యాఖ్యానించింది శోభ.

"అంతేకాదే... బోయ్ ఫ్రెండ్స్ ఎంత ఎక్కువ మందివుంటే, మన స్టేటస్ కూడా అంత ఎక్కువగా పెరుగుతుందని రేష్మా అంటుంది. అది తన బోయ్ ఫ్రెండ్స్‌తో బార్‌లకు కూడా వెడుతుందిట..." అంది శ్యామల.

ఇంతలో గ్రేస్‌మేరి శ్యామలకు ఏదో సైగ చేసింది. శ్యామల కూడా లేవడానికి సిద్ధమైంది. "అప్పుడే ఎక్కడికే ప్రయాణం", అని శోభ అడిగింది.

"ఎంగేజ్‌మెంట్ వుంది కాబోలు...." సుందరి ప్రక్క తాళం.

"అవునే, మి ఎంగేజ్‌మెంట్లు మాకు చెబుతారా.... అలాగే మేము కూడా," శ్యామల మూతివిరుపు.

"సాయంత్రం, మా ఫ్రెండ్ ఇంట్లో వీడియో షోకి వెడదామను కుంటున్నాను. అది సంగతి..." గ్రేస్‌మేరి ముక్తాయింపు.

"అది స్పెషల్ షో కాబోలు... అవునా...." శోభ ప్రశ్న.

"వెళ్ళి చూచేవరకు మాకు మాత్రం తెలుసా?.... సీ అండ్ ఎంజాయ్ అన్నారు. అంతే. నాకు అర్థంకాక అడుగుతాను... అసలు "లవ్" అనే మాటకు నిర్వచనం ఏమిటి? నా ఉద్దేశంలో లవ్ అనేది లేదనే.... ఒకవేళ వున్నదనుకుందాము... లవ్‌కు క్లైమాక్స్ సెక్స్ కాదా.... సెక్స్‌లేని లవ్ వున్నదా.... ఎట్రాక్షన్‌ని లైకింగ్ అంటాను. ఎక్సైట్‌మెంట్‌ని లవ్ అంటాను. ఎంగేజ్‌మెంట్‌ని సెక్స్ అంటాను. జీవితం వున్నది ఇందుకు గాక మరెందుకే... జీవితం ఓ మెత్తని పరుపులా వుండాలని, దానిమీద మత్తు మత్తుగా సోలిపోవాలని నేను కోరుకుంటాను. ఐ వాంట్ టు బి ఎ ఫ్రీ బర్డ్.... ఐ లైక్ లవ్‌బర్డ్స్..." అంటూ గ్రేస్‌మేరి తూలిపోతూ ప్రక్కనే వున్న శ్యామల భుజాలు పట్టుకుని ఊపేస్తూ, ఆమె ఒడిలో వాలిపోయింది. శోభ, సుందరి పగలబడి నవ్వుతున్నారు. శ్యామల, గ్రేస్‌మేరి ఒకరి కొకరు ముద్దులు కూడా పెట్టేసుకున్నారు.

సరోజకు ఇదంతా చూస్తే కళ్ళు తిరిగినట్లయింది. ఒళ్ళు జలదరించింది. గుండె వేగంగా కొట్టుకోవడం ప్రారంభించింది. తాను ఎందు కోసం ఇక్కడకు వచ్చిందో, అంతా మరచిపోయింది. అక్కడి వాతావరణంలో ఏదో ఒక దుర్వాసన వున్నట్లుగా ఫీలయి, అప్రయత్నంగానే ముక్కు మూసుకోబోయింది. ఇక వుండబట్టలేక లేచి నిలబడింది.

'సరోజా నీకి వాతావరణం కొత్తగా వుంది కాబోలు.... మా ఫ్రెండ్స్ తీరు ఇంతే...' శోభ అంది యధాలాపంగా.

"'పదహారేళ్ళ వయసు' లో శ్రీదేవి లైవులా వుండే ఈ అమ్మాయిని చూస్తే.... శ్యామల గొప్ప తెలివిగా వాఖ్యానించింది.

'ఇక నే వెడతానండి.... మరోసారి వస్తానులెండి...' అంటూ కదలబోయింది సరోజ.


జుట్టుకు సిల్కువంటి మృదుత్వము నిచ్చుటకు నైసర్గిక ఉపాయము...



శుద్ధమైన షికాయిలోని సహజ లాభకర గుణములు స్వస్తిక్ షీకాకాయ్ సబ్బులో నింపబడినవి
వాడడానికి అనువైనది లిక్విడ్ షాంపూ కంటే ఎంతో పొదుపైనది



దీని పుష్కలమైన, మృదువైన నురగ మీ జుట్టును మెత్తగా, పూర్తిగా శుభ్రపరుస్తుంది
మీ జుట్టును ఆరోగ్యంగా, నిగనిగలాడేలా వుంచుతుంది తాజా సువాసన నింపి పట్టువంటి మృదుత్వాన్ని ఒసగుతుంది




స్వస్తిక్
షీకాకాయ్ సబ్బు

ఇందులో షీకాయి కలిసి వుంది. భారత స్త్రీల అందమైన జుట్టుకు పారంపర్యమైన రహస్యము.


సుభాషితాలు

విపది ధైర్య మధాభ్యుదయే క్షమా
సదసి వాక్పటుతా యుధి విక్రమః
యశసి చాభిరతిః వ్యసనం శ్రుతౌ
ప్రకృతిసిద్ధ మిదం హి మహాత్మనామ్



ఆపదల్లో ధైర్యం గలిగి యుండటం సంపదలొచ్చి-నప్పుడు దురహంకారం పెరగకుండా సహనశక్తి కలిగి యుండడం సభలో పిరికితనం లేక గొప్పగా మాట్లాడగలిగి యుండడం, యుద్ధ సమయంలో పరాక్రమం గలిగి యుండడం, కీర్తియందాసక్తి గలిగి యుండడం, శాస్త్రాధ్యయనంలో గొప్ప అబినివేశం కలిగి యుండడం ఈ గుణాలు మహాత్ములకు పుట్టుకతో నే పుట్టిన గుణాలు కదా!

వయమిహ పరితుష్టా వల్కలైస్త్వం దుకూలైః
సమ ఇహ పరితోషో నిర్విశేషో విశేషః
స తు భవతు దరిద్రో యస్య తృష్ణా విశాలా
మనసి చ పరితుష్టే కో2ర్ధవాన్ కో దరిద్రః



మేమిచ్చట నార చీరలతో నే సంతోషిస్తున్నాము నువు పట్టుబట్టలతో సంతోషిస్తున్నావు సంతోషించడమనునది మాత్రం ఇద్దరికీ సమానమే విశేషమేదియూ లేకుండటయే విశేషం, ఎవడికి పేరాశ విశాలంగా యుండో వాడు కావలిస్తే దరిద్రుడు గావచ్చు మనస్సంతోషం కలిగిన ఎడప ధనికుడెవరు? పేద ఎవరు?

(మనస్తుష్టికి సంపదతో పని లేదని బావం రాజును సంబోధించి ఈ సుబాషితం చెప్పబడింది)

-ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వరశర్మ

అంతరాలు-అంతర్యాలు

'ఇంతకీ వచ్చిన పనేమిటో చెప్పలేదు ' శోబ మళ్లీ అడిగింది

'మా నాన్నగారి మిత్రులు శ్యామసుందరరావు గారని, ఓ పత్రిక ఎడిటర్‌గా వున్నారు ఆయన గొప్ప మేధావి వారిని కలుసుకుందామని వెడుతూ, ఇక్కడ ఆగాను ' సరోజ అసలు విషయం చెప్పింది

'నేనూ విన్నాను ఆఫీసు చూచాను గాని లోపలికి పోలేదు ఆయన నిజంగా గొప్ప మేధావేనా ' శోభ ఆశ్చర్యంతో అడిగింది

'నాకూ తెలియదు మా నాన్నగారు చెప్పారు '

'ఆఁ వట్టి పుస్తకాల పురుగేమోనే ' శ్యామల తీసిపారేసినట్టు అంది

సరోజకు ఈసారి ఎందుకో బాధ అనిపించింది

'ఆయన పుస్తకాల పురుగైతే కావచ్చునేమో గాని, చెదపురుగు మాత్రం కాదనుకుంటాను

'శభాష్ ఏమిటో అనుకున్నాం మీ ఫ్రెండ్ కూడా నోరు విప్పిందే సుందరి వ్యాఖ్య

'అయితే సరోజా, అంత గొప్ప మేధావి అయితే, నేను కూడా కలుసుకోవాలని వుంది మనిద్దరం కలసి వెడదాం వుండు ' అంది శోబ

'అలాగయితే మీరు ఆ మహామేధావి దగ్గరకే వెళ్లండమ్మా మేము వెళ్లిపోతాం ' అంటూ శ్యామల, సుందరి లేచారు ఎక్సైట్ అయిపోయిన గ్రేస్ మేరి కూడా మెల్లగా లేచింది ముగ్గురూ టాటాలు చెప్పి బయటకు కదిలారు

★ ★ ★ ★ ★

శ్యామం ఆఫీసు గదిలో కూర్చుని ఏవో దినపత్రికలు తిరగేస్తున్నాడు అక్కడక్కడ ఎర్ర సిరాతో అండర్‌లైన్ చేస్తున్నాడు

ఇంటి చుట్టు ప్రహరీగోడ దానికి మధ్యలో గేటు గేటు దాటితే పొక చెట్లు వేప చెట్టు, జామ చెట్టు ఇంకా కొన్ని పూలమొక్కలు వున్నాయి సింహద్వారానికి ప్రక్కగా ఓ గది అదే శ్యామం ఆపీసు గది గదిలో నాలుగు బీరువాలు టేబిల్ టేబిల్ మీద ఫోను, దాని చుట్టు కుర్చీలు వేసి వున్నాయి మరో ప్రక్క ఐరెన్ రాక్‌లోని అయిదు అరలలోను పత్రికల దొంతరలు వున్నాయి వాటికి ఎదురుగా వున్న నాలుగు బీరువాల నిండా పుస్తకాలున్నాయి

శ్యామం తండ్రిగారు మరణించి పదేళ్లయింది తను తల్లి వుంటున్నారు తోబుట్టువు లెవ్వరూ లేరు స్వంత ఇల్లు నాలుగు ఎకరాల మాగాణి భూమి వుంది శ్యామం చదువు పూర్తి అయ్యాక కొన్నాళ్లు ఉద్యోగాన్వేషణ చేశాడు యువజనోద్యమాలతో సంబందాలు వున్నాయి సాహిత్యమంటే మక్కువ రాజకీయాలపై కూడా ఆసక్తి పెరిగిన తర్వాత అనేక గ్రందాలు చదివాడు వివిద రకాల సిద్ధాంత గ్రందాలు, ముఖ్యంగా తాత్విక గ్రందాలు చదివి ఎన్నో విషయాలు ఆకళింపు చేసుకున్నాడు గత చరిత్రతో వర్తమాన పరిస్థితులను పోల్చి, పరిశీలించి కొత్త పరిణామాలను జాగ్రత్తగా అధ్యయనం చేస్తూ ఒక పుస్తకంలో నోట్ చేస్తూ వుండటం అతనికి అలవాటు

శ్యామం తన గదిలో కూర్చుని పత్రికలు తిరగేస్తున్న సమయంలో కాలింగ్ బజర్ మ్రోగింది 'కమిన్ ప్లీజ్ అన్నాడు

ఇద్దరు యువతులు గదిలోకి ప్రవేశించారు శ్యామం తల యెత్తి చూచాడు

'నమస్కారమండి ' అంటూ సరోజ రెండూ చేతులు జోడించి నమస్కరించింది

'ప్లీజ్ టు సి యు అని శోబ ముందడుగు వేసి, మళ్లీ ఎందుకో 'తటపటాయించి నమస్కారమండీ ' అంది చిరునవ్వు చూపుతూ క్షణకాలం ఇద్దరినీ తదేకంగా చూచాడు శ్యామం శోబ శోబాయమానంగా వెలిగిపోతోంది ఆ వెలుగు కిరణాలతో పాటు సుగంద పరిమళ సౌరబాలు కూడా ఆ గదంతా ప్రసరించాయి అయితే ఆ వెలుగు కిరణాలు గాని సుగంద పరిమళాలు గాని శ్యామం పై ఎలాంటి ప్రబావాన్ని కలిగించలేకపోయాయి

(ఇంకా ఉంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

కె. వి. ఎల్. దర్శి

★ రామలక్ష్మిగారూ! పురుషునికి యిష్టమైన దేది?

● తన యీగోకి ధూపం వేసేవాళ్ళు

★ ఆకర్షణ అనేది ఎలా ఉదయిస్తుంది?

● ఇరువురి అభిప్రాయాల మధ్య భిన్నత్వంలో ఏకత్వం ఉందనిపించినప్పుడు— ఆకర్షణ కల్గుతుంది

★ కె రా గారూ స్నేహం గొప్పదా? ప్రేమ గొప్పదా?

● దేనికది గొప్పవే అయితే స్నేహించి, ప్రేమించి పెళ్ళాడాక కూడా స్నేహం నిలబెట్టుకో కల్గడం యింకా గొప్ప విషయం

ఎస్. ఎస్. ఆర్. రాయపూరు

★ కె రా గారూ మొన్నీ మధ్య మీ ఫోటో చూశాను భయంతో జ్వరం వచ్చినంత పనైంది అయినా సాధుజంతువు లాంటి అరుద్ర గార్కి భార్యఅయి అదేం పోజండీ!

● నాయినా— కంచె ఎందుకు చేనుకి? సాధు జంతువు కెందుకు కర్ర?! నేను అంతే! మెత్తనివారికే రక్షణ కావాలీ సమాజంలో తెలియదా?!

ఎస్. ఎస్. ఎమ్. జామి

★ అభిమానించిన వ్యక్తిని మరవాలన్నా మరువలేకుండా వున్నాను దీనికి మీ సలహా?

● ఇంకొకరిని అభిమానించడం ప్రారంభించ-లేరా?!

వి. ఎమ్. కోటాల

★ మీ అల్లుడుగారిని ఎంతక్కొన్నారు? కోప-గించుకోకుండ ఆలోచించి చెప్పండి

● కామెర్లు వాడి కళ్ళకి లోకమంతా పచ్చగానే కనబడుతుందంటారు మీలాంటి వాళ్ళని చూస్తుంటే దాన్లో నిజం అర్థం అవుతుంది తమ ప్రవర్తన కొలబద్ధగా ఎదుటివారిని కొలవడం— అవివేకం మధు బాబూ!

మేం అల్లుళ్ళని డబ్బిచ్చి కొనలేదు.

నమ్మినా నమ్మక పోయినా నిజం అది

కె. కె. మద్రాసు

★ ఇంటికి దీపం ఇల్లాలు మరి ఇల్లాలికి దీపం ఏమిటి?

● ముఖంమీది చిరునవ్వు

ఎస్. ఎమ్. జి. కోరుకొండ

★ కోర్టులో సాక్ష్యం చెప్పేటప్పుడు భగవద్గీత మీదే ఎందుకు ప్రమాణం చేస్తారు?

● అదేదో పుణ్య గ్రంథంఅనీ, అది ముట్టుకుని అబద్ధం చెప్పరని— పిచ్చి నమ్మకం! . మీ కిష్టం లేకపోతే— చెయ్యక్కర లేదు. మీరు నమ్మిన దానిపై ప్రమాణం చేయవచ్చు

జి. ఎస్. ఆర్. ధవిళేశ్వరం

★ ప్రేమ పేరుతో మోసగించే వ్యక్తులకి, తొందరపడే యువతులకు మీరిచ్చే సలహా ఏమిటి?

● మోసగించే వారికి సలహా ఎందుకు? అనవసరం ఇక తొందరపడే యువతులంటారా? మన సలహా అందేసరికి— టూ లేట్ అవుతుంది అయినా జీవితపు విలువలు తెలుసుకోలేని వారికి— సలహాలు పని చెయ్యవు

సి. వి. కె. ఎమ్మిగనూరు

★ వర్ణాంతర వివాహాలపై మీ అభిప్రాయం?

● ఇష్టమై చేసుకుంటే— వాళ్ళ యిష్టం

★ మీరిచ్చే జవాబులు ఘాటుగా వుంటాయి కారణం?

● కారం తినడం మటుకు కాదు! ప్రశ్నలోని నస!

★ ఆకాశాన్నంటే ధరలని అదుపు చేయడం ఎలా?

● వీలైనంత కొనడం తగ్గించడమే!

బి. కె. ఆర్ పేర్నమిట్ట

★ కేంద్ర రేడియోలో మంగమ్మ అనే ఆమె వార్తలు చదివారు ఆమె కంఠం చాలా బాగుండేది ఆమె ఇప్పుడెందుకు చదవడం లేదు?

● తెలియదయ్యా కాని మీరన్నది నిజం మంగమ్మ కుండే స్పష్టత— ఇప్పటిదాకా తెలుగు వార్తలు చదివే— ఎవరికీ లేదు

ఎమ్. సిహెచ్. ఎమ్మిగనూరు

★ నేడు కళాశాలల్లో హద్దుమీరుతున్న టీసింగుకు కారణం?

● నేటి చెత్త సినిమాలలో సంఘటనలు అవి చూసి, అమలులో పెట్టి చూడాలన్న కుర్రకారు తపన

సి. హెచ్. జి. టిట్లాఘర్

★ మీ ప్రశ్నావళి అంటే నాకు చాలా యిష్టం మీరిచ్చే జవాబులు చాలా చక్కగా వుంటాయి కేవలం దీనికోసమే నేను పత్రిక చూస్తానంటే నమ్ముతారా?

● నమ్మాలనే వుంటుంది— పొగడ్తలని!

పి. సి. ఎస్. పుంగనూరు


★ మీ ప్రశ్నావళి గురించి మంచి జరుగుతుందా, చెడు జరుగుతుందా అని ఆలోచించి జవాబు యివ్వవలెను ముఖ్యంగా ఆడవారిని పొగిడి నట్టుంటది

● ఏం? ఆడవారిని పొగిడినా, సపోర్టు చేసినా చెడు జరుగుతుందని ఎవరేనా చెప్పారా? స్త్రీ పురుషుల ఇద్దరి— మంచి చెడ్డలూ— ఇద్దరి మీదా ప్రభావం చూపిస్తాయి అంచేత— మగాడు తన మంచే చూసుకుని ఆడదాని మంచి చూడకపోతే, అది అతనికే నష్టమే!

బి. ఎస్. ఇచ్ఛాపురం

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను కాని ఇప్పుడామెకి, వుద్యోగం వచ్చింది గర్వంతో నన్ను పలకరించడం మానేసింది తిరిగి మా ప్రేమ వికసించడానికి సలహా?

● మీరేదో సంపాదించే ప్రయత్నం లాంటిది చేయడం ఒకదారి, కష్టమైనా మంచిదారి ☐





కనకారావుకి స్పృహతప్పింది

(క్రోవి రామమోహన శాస్త్రి)



అసలు కసకారావుకి నాకూ ఎప్పుడూ చుక్కెదురే. ఈ భూమ్మీద మహా నికృష్టంగా బతుకుతున్న నర కీటకాలను ఉద్ధరించేందుకు వాడేదో మహా లోకాన్నుంచి దిగొచ్చిన ... మధావిలా పోజు కొడుతుంటే నా ఒళ్ళంతా భగభగా మండిపోతూ వుంటుంది. అందులోనూ వాడో రచయిత. ఆదిలో నాటక రచనతో శ్రీకారం చుట్టేడు. క్రమంగా కధలూ గట్రా, తదనంతరం నవలికలూ, నవల్సూ పుంఖాను పుంఖాలుగా రాసి పారేస్తున్నాడు. ఆమధ్య 'ఠయనీయ స్థితిలో ఆధునిక నాటక రంగం' అనే గ్రంధమేదో రాసేట్ట.

నిజమేనండీ! ఇదంతా పచ్చి నిజం. కాదన్ను. అందులోనూ కనకారావు నాకు బాల్య మిత్రుడు. వాడు గొప్పవాడైతే పొంగిపోయే అర్భకుల్లో నేను మొదటివాణ్ణి. అయితే వచ్చిన చిక్కల్లా వాడి పోజులోనే! మాటకి ముందు సామాజిక స్పృహ అంటాడు. ఆఖరికి మొగుడూ పెళ్ళాలు కాపరం చెయ్యటంలో కూడా ఆ స్పృహే వుండాలని బల్లగుద్ది చెపుతూ వుంటాడు. సదరు సామాజిక స్పృహ గురించి మా కనకారావు మాట్లాడ్డం మొదలెడితే – నా సంగతి వదిలేస్తే - కాస్త బిక్క గుండెల వాళ్ళకి ఖాయంగా స్పృహ తప్పుతుంది. వాడి ఉపన్యాస ఝం ఝూమారుతంలో చిక్కుకుని నేనూ స్పృహ తప్పి పడిపోవటానికి సిద్ధమైన సంఘటనలు లేకపోలేదు. అప్పుడప్పుడు ఈ మహా కష్టంలోంచి ఎక్కడికేనా పారిపోవాలని తపించిపోయేవాణ్ణి. కాని నాతరం కాలేదు. కారణం మా అనుబంధం అటువంటిది. ముందే చెప్పాను, వాడు రచయిత అని. నా కర్మ కాలి నేనో పేరు పడ్డ నటుడ్ని. పది పదిహేను పెద్ద కప్పులూ, డజన్నర షైచిలుకు షీల్డులూ, రెండు పుంజీల సన్మానాలూ సంపాదించుకున్నవాణ్ణి. దాంతో పరిషత్తు పోటీల నిర్వాహకులు మమ్మల్నిద్దర్నీ జంటగా జడ్జీలుగా ఆహ్వానించేవాళ్ళు. ఈ రకంగా నేను మా కనకారావు పాలబడిపోతుండేవాణ్ణి.

ఆసలిదంతా తమకి మనవి చేసుకుంటున్న సందర్భం బెట్టి దనిన:-

ఆరోజు ఆదివారం. ఉదయం ఎనిమిది దాటింది. కాఫీ గట్రా ముగించి ముందు గదిలో కూచుని పేపరు తిరగేస్తున్నా. అంతలో వచ్చేడు మా కనకారావు.

"ఉన్నవ్రాట్రా రావు(డూ! ఉండవేమో అని కంగారు పడుతూ పరిగెట్టుకొచ్చేను" అన్నాడు కనకారావు నా ఎదురుగా పడక్కుర్చిలో తన భారి కాయాన్ని కూలేస్తూ ... లేస్తూ పరిగెత్తుకు

"అంత ...కపోతేనేం? అన్నాను పేపరు ముడిచేస్తూ.

"ఏడిశావులే!" అని నవ్వి, రాత్రి ఓ కధ రాసేను" అన్నాడు ఎటో చూస్తూ.

"ఆహా!" అన్నాను.

"నీకు వినిపిస్తేగాని తోచి చావదుగా నాకు!"

"అవునవును!"

ఓ సిగరెట్టు ముట్టించి గట్టిగా రెండు దమ్ములాగి గాలిలోకి వదిలేను.

"చదువు!" అన్నాను.

కనకారావు చేతిలో వున్న కాగితాల మడతలు విప్పుతూ, అల్లా ఆ వెధవ పోజొకటి నా మీదికి సంధించేడు.

"ఆవకాయ గురించి రాసేను" అన్నాడు.

"అల్లప్పచ్చడి గురించి రాయాల్సిందిరా! అదంటే నాకు చాలా యిష్టం!" అన్నాను.

కనకారావు చాలా సీరియస్‌గా చూసేడు. నే నాట్టే పట్టించుకోలేదు. ఆ పోజులు నాకు బాగా అలవాటైపోయెయి మరి. అందుకే నా ధోరణిలో నేను, "నాకు చాలా సంతోషంగా వుందిరా కనకా! అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా, కుక్కపిల్లా కాదేది కవిత కనర్హం-అన్నాడు శ్రీశ్రీ. అలాగే ఆవకాయా, మాగాయా, అల్లప్పచ్చడీ, విశాఖపట్నం హోటళ్ళలో పోసే చారులాంటి చట్నీ - ఇవన్నీ కధలకి అర్హమే! వీటన్నింటిమీదా కధ(వ్రాయొచ్చు. అచ్చేసే పత్రికలూ వుండొచ్చు. రాసిన నీలాంటి వాళ్ళకి పేరూ ప్రతిష్ఠ రావొచ్చు. కాదన్ను. అసలింతకీ నువ్వు ఆవకాయమీద కధ రాసి నాలాంటి అల్ప ప్రాణులకి ఏం చెప్పదల్చుకున్నావ్?" అనడిగేను.

కనకారావు నన్నో అత్యల్పుణ్ణి చూసినట్టు చూసి, "ఆధునిక ఆర్థిక సూత్రాలు వంటబట్టక త్రిశంకు సంతతిగా పేరుపడ్డ మధ్య తరగతి ప్రజానీకం ఆవకాయ, మాగాయల్లాంటి ఊరగాయలు పెట్టుకోడంకోసం, ఆవెధవ ఆడంబరం కోసం అప్పులు చేసి నాశనమై పోతున్నారు. మనశ్శాంతి పోగొట్టుకుంటున్నారు. అలాంటి వాళ్ళకి కనువిప్పు కలిగించటం కొసమే కంకణం కట్టుకుని ఈ కధ రాసేను" అన్నాడు గంభీరంగా.

చటుక్కున వాడి రెండు చేతులూ పట్టుకుని, "ఓహో! ఆవకాయపెట్టుకోడానికి, ఆర్థిక సూత్రాలకి ముడి పెట్టగలిగేంత సామాజిక స్పృహ నీలో వున్నందుకు చాలా గర్వంగా వుందిరా!" అన్నాను

అంతకంటే గంభీరంగా.

కనకారావు నా కాంప్లిమెంటుకు పొంగిపోయిన సూచనగా పకపక నవ్వేడు.

"ఇహ విన్రా కథ!" అని చదవడం మొదలెట్టేడు.

టూకీగా ఆ కథ సారాంశం యిది.

–ఓ మధ్య తరగతి వాడుంటాడు. వాడి జీతం వాడికెప్పుడూ చాల్దు. ఎందుకంటే ముగ్గురు పిల్లలూ, ముసలి తల్లిదండ్రులూ, రోగిష్టి పెళ్ళాం, అద్దె యిల్లూ అడపాదడపా అక్కడా యిక్కడా చేసిన చిల్లర మల్లర అప్పులన్నీ కలిసి మోపైన బండెడు వడ్డీల బరువూ– వీటన్నింటితో మనిషి కుంగిపోయేడు. అయినాసరే వాడికి ఈ షణ్మాత్రం తెలివి రాలేదు. పరువూ, ప్రతిష్ఠా పీఠినబడిపోతున్నా సరే పాత పద్ధతులు మార్చుకుందామన్న బుద్ధి లేకుండా సీజనొచ్చేసరికి ఆవకాయలూ, మాగాయలూ పెట్టుకుందుకు వందలకి వందలు అప్పులు చేసేడు. అవన్నీ తీర్చలేక నానా అవస్థలూ పడసాగేడు. చివరికి అప్పులాళ్ళందరూ కోర్టుకెక్కేరు. కోర్టువారు వాడి జీతంలోంచి ఇన్‌స్టాల్‌మెంటుల్లో బాకీలు తీరే ఏర్పాటు కల్పిస్తూ తీర్పు చెప్పేరు ఓ రోజు. పూర్తిగా ఓడిపోయి దీనె మొహంతో యింటికి తిరిగొచ్చే భర్త మొహం చూడ్డం యిష్టంలేక వాడి పెళ్ళాం ఉరేసుకు చచ్చింది. ఈ నష్ట జాతకుడు ఆవిడగారి శవంమీదపడి, ఊరగాయల అప్పుల కోసం నిన్ను బలి పెట్టిన ఈ నీచుణ్ని క్షమించొద్దు తాయారూ!" అని బావురుమని ఏడ్చేడు–ఇదీ కనకారావు రాసిన కథ.

"ఎలా వుందిరా రావ్‌(ఘూ?" అనడిగేడు మా కనకారావు కాగితాలు మడతలు పెడుతూ.

"వెయ్యి తిరిగిన నువ్వు రాసిన కథని కాదనటానికి-గ్గాని, అవుననడానిగ్గాని నాకున్న నెపాంటి ఏవింట్రా? ఏదో అభిమానం కొద్దీ అడుగుతున్నావు గాని!" అన్నాను. ఆ మాటలు వాడి ఇగోని ఎంతగా సంతృప్తి పెట్టేయో వాడి మొహం చూడగానే బోధపడింది నాకు. వాడు ఆ తృప్తితోనే మా ఆవిడిచ్చిన కాఫీ తాగేసి తన కాయాన్ని దొర్లించుకుపోయేడు.

కనకారావు అలా గుమ్మం దాటీ దాటగానే "ఏవిటండి ఆ కథ? నా బొందలా వుంది. ఆవకాయ కోసం కోర్టుల కెళ్ళేంత ఘోరమైన అప్పులు చెయ్యడం, ఆ అభాగ్యుడి పెళ్ళాం ఉరిపోసుకు చావడం. ఇదా కథ? ఆ అప్పులకి, ఆ పెళ్ళాం చావుకి ఆవకాయ కోసం చేసిన అప్పే దొరికిందా? రాసేవాడికి బుద్ధి లేకపోతే వినేవాడికన్నా బుద్ధుండాలి. పైగా ఏవిటలా భట్రాజులా పొగిడేస్తున్నారు?" అంటూ ఎడా పెడా వాయించొదిలేసింది మా ఆవిడ నన్ను.

"నీకూ నాకూ అంతరార్థాలు బోధపడనంత-మాత్రాన వాడి కొచ్చిన నష్టమేమిటే పిచ్చి మొహమా! కనకం గొప్ప రచయిత. వాడేది రాసినా అందులో గొప్ప స్పృహ వుంటుందిట! కనకనే కొన్ని మహా నగరాలనించి వెలువడే పెద్ద పత్రికలు వాడి కథో, కాకరకాయో లేకండా ఫైటపడ్డం లేదు. వాడి స్పృహని గుర్తించే చాలా నాటక కళా పరిషత్తులు వరసగా వాణ్ని న్యాయ నిర్ణేతగా పిల్చి గౌరవించి తరిస్తున్నారు." అన్నాను సీరియస్‌గా. మా ఆవిడ ఆముదం తాగినట్టు మొహం పెట్టి, కాళీ కప్పు లందుకుని లోపలికి వెళ్ళిపోయింది.


రైలు నడవడం లేదన్న అనుమానం వచ్చి చదువుతున్న పుస్తకం మూసేను. ఎదురుగా కూచున్న కనకారావు మొహంలోకి చూసేను.

"పావు గంట్లై యిక్కడే పడుందిరా. రావ్‌(ఘూ రైలు! చూస్తే ఇది ఎక్స్‌ప్రెస్ ఆగాల్సిన స్టేషను కాదు!" అన్నాడు కనకారావు.

"క్రాసింగేమో!" అంటూ వాచీ చూసుకున్నాను. రాత్రి తొమ్మిది దాటింది. పుస్తకం పక్కన పడేసి కంపార్ట్‌మెంటు గుమ్మం దగ్గరికి నడిచేను. కొద్ది దూరాన ప్లాట్‌ఫారంమీద, గొడుకల మధ్యన శ్రీకృష్ణుడిలా స్టేషన్ మాస్టరు ప్రయాణికుల గుంపులో చిక్కుకుపోయున్నాడు. కిందికి దిగి గుంపుని సమీపించేను. సన్నగా వాన చినుకులు పడుతున్నాయి. విషయం వినగానే నా గుండె ఆగినంత పనైంది. మా రైలాగివున్న స్టేషన్‌కి, పై స్టేషన్‌కి మధ్య లైను ఏటి నీటిలో మునిగిపోయిందట. పట్టాలమీద అడుగెత్తు నీరు పారుతోందట. ఏరు తగ్గేదాకా రైలు కదిలే అవకాశం లేదట. ఇది ఆ కృష్ణమూర్తిగారు చెప్పిన భోగట్టా. అది విన్న తక్షణం నాకు మా కనకంగాడిమీద విపరీతమైన కోపం వచ్చింది. ఈ ప్రయాణం వద్దురా కనకా అని శత పోరు పెట్టేను. విని ఛావలేదు వెధవ. ప్రతిసారీ ఆ పరిషత్తు వాళ్ళు వరసగా' మనల్నే న్యాయ నిర్ణేతలుగా పిలుస్తున్నారు. వెళ్ళకపోతే బావుండదని పట్టుబట్టేడు. పైగా వాళ్ళ భోజనం ఏర్పాట్లెప్పుడూ చాలా గొప్పగా వుంటాయని లొట్టలేసేడు. వద్దు మొర్రో అంటున్నా వినకండా బయలుదేరదీసేడు.

ఇప్పుడీ చీకట్లో, వర్షంలో, ఏమీ దొరకని ఈ కుగ్రామంలో ఈ రాత్రి రైల్వే కంపార్ట్‌మెంటులో గడపడం ఎలా? ఇది నాలో సమాధానం లేని ప్రశ్న.

వర్షం పెద్దదైంది. గబ-గబ కంపార్ట్‌మెంటులో వచ్చి పడ్డాను. పరధ్యానంగా చూస్తున్న కనకంగాడి



చెవినేశాను విషయం.

వాడి మొహం మసి బొగ్గులా తయారైంది.

"ఇంకో రెండు గంటల్లో గమ్యం చేరేవాళ్ళం. మధ్యలో ఈ అఘ్టంకేవిట్రా? పాపం వాళ్ళక్కడ ఎ. సి. రూం బుక్ చేసి, భోజనాల ఏర్పాట్లు చేసుంటారు. బంగారంలాంటి సుఖం కాస్తా ఈ రైలు పెట్టిలో కరిగి పోవలసిందేనా?" అని వాపోయేడు కనకారావు. .

"తప్పదురా తండ్రి! నీ కక్కుర్తికి ఇలాంటి శాస్తి ఎప్పుడో అప్పుడు జరగాల్సిందేలే! అప్పుడుగాని నీకు బుద్ధి రాదు!" అన్నాను కసిగా.

"బుద్ధి సంగతేమో గాని, చచ్చేటంత ఆకలేస్తోందిరా! తినటానికి ఇక్కడేవన్నా దొరుకుతుందో లేదో!" అన్నాడు.

"దొరుకుతాయట!' అన్నాను.

"ఏవిఁటి?" అడిగేడు కనకారావు.

"కావలసినన్ని ఆకులూ, అలములూ! ఫ్రీగా మనిష్టం వచ్చినట్లు తినొచ్చు!" అన్నాను ఎటో చూస్తూ.

కనకారావుకి కంగారు పుట్టింది. పెట్టిలోంచి దిగి ప్లాట్‌ఫాం మీదికి వెళ్ళేడు. పది నిముషాల తరవాత తిరిగొచ్చి "తెల్లారేదాకా రైలు కదిలే ఆశ లేదురా రావుఁడూ! ఉన్న ఆశల్లా ఒకటే! ఇక్కడికి మూడు మైళ్ళలో మన మిత్రుడు సుబ్బరామయ్యగాడుంటే వూరుంది. అక్కడేగదా వాడు మాష్టరుగిరి వెలగబెట్టేది! ఓపిక చేసుకుని ఓ గంట నడిస్తే అక్కడికి చేరగలం! రాకరాక వచ్చిన వాళ్ళంగదాని దయ తల్చి వాడు నాలుగు మెతుకులు పడేస్తే ఆత్మారాముడు చల్లబడతాడు లేకపోతే ఈ వయసులో ఆకలిబాధ తట్టుకోవడం కష్టం సుమీ!" అన్నాడు.

"ఈ చీకట్లో దారెం తెలుస్తుందిరా మనకి? పైగా వర్షంలో, బురదలో నడువగలమా అని! మనం పల్లెటూరి వెధవలమే అయినా పట్నం చేరి పాతికేళ్ళయింది. కాలు తీసి కాలు పెట్టగలమా అని!" అన్నాను.

"ఆ వూరి రైతు లిద్దరు కనిపించి, ఇష్టమైతే వెంట

కనకారావుకి స్పృహ తప్పింది

తీసుకుపోతామంటున్నారు. మన సుబ్బరాయుడికి **బాగా తెలిసినవాళ్ళే!**" అన్నాడు కనకారావు.

"తెల్లారేసరికి రైలుకి అందుకోగలమంటావా?" సందేహం బైట పెట్టాను.

"రైలు కాకపోతే బస్సు! ఖర్చులు వాళ్ళవేగదట్రా! మన ఖర్చులైతే బాధ పడాలిగాని!" అన్నాడు కనకారావు.

ఆలోచించేను. ఇంతకంటే మరో దారి లేదు. మరో అయిదు నిముషాల్లో ఎయిరు బ్యాగులు బుజానేసుకుని దేవుళ్ళల్లే కనిపించిన రైతుల వెనకాల సీతంపాలెం రోడ్డుమీద బురదలో పాదయాత్ర ప్రారంభించేం.

చచ్చి చెడి రాత్రి పదిన్నరకి సీతంపాలెం చేరి సుబ్బిగాడి యింటి తలుపులు తట్టేం. తలుపులు తెరిచి, రెండు క్షణాలు మా యిద్దర్నీ తేరిపార చూసిన అనంతరం సుబ్బరామయ్య మొహంలో వెయ్యి మతాబాలు వెలిగేయి. వాడి కళ్ళు రెండూ కల్హార సరస్సులే అయ్యేయి.

నా ముట్టుకు నాకు సుబ్బిగాడి విశాల నేత్రాలంటే మహా యిష్టం. వాడి కిష్టం లేదని వదిలేశాను గాని అసలు వాడి అంద చందాలకి వాడి నో మహా నటుణ్ణి చెయ్యాలని వెంపర్లాడిపోయేవాణ్ణి. కాని నాకూ, వాడికి ఆ యోగం లేకపోయింది.

"ఎంత అదృష్టవంతుణ్ణిరా నేస్తాలూ! మీ యిద్దరూ రెండు రంగాల్లో ఉద్దండులు. లబ్ధ ప్రతిష్ఠులు. మీ రాకతో ఈ దీనుడి యిల్లు పావనమై పోయిందిరా! రండి! రండి!" గద్గద స్వరంతో అంటూ మమ్మల్ని కావలించుకున్నాడు. సాదరంగా లోపలికి తీసుకుపోయి కూర్చోబెట్టేడు.

మే మక్కడికి చేరటానికి వెనకున్న కధ విని "ఆ పొంగిన ఏరుకి, ఆగిపోయిన మీ రైలుకి జీవితాంతం ఋణపడి వుంటాన్రా నేను. ఆ రకంగానైనా నేను గుర్తొచ్చేను మీకు" అన్నాడు.

వాడి భార్య సుందరమ్మ చాలా కలుపుగోలు మనిషి. కుశల ప్రశ్నల అనంతరం వంట ప్రయత్నం చేస్తానంటూ లోపలికి వెళ్ళింది. సుబ్బరామయ్య కూడా "ఇప్పుడే వస్తాన్రా" అంటూ భార్య వెనకే వెళ్ళేడు. లోపల్నుంచి వాళ్ళ సంభాషణ మా చెవుల్లో పడింది.

"ఏం దారండీ! ఒక్క కూరన్నా లేదు. పచ్చడి మెతుకుల్తో ఎలా వడ్డించమంటారు?" అన్నది సుందరమ్మ. "నా బాధ అదేనే! చేతిలో చిల్లి గవ్వ లేదు. పైగా రాత్రి పదకొండవుతోంది. పోనీ సెట్టిగార్ని లేపుదామా అంటే అప్పటికే ఆయనకి బోలెడు బాకీ పడున్నాం!" అన్నాడు సుబ్బరామయ్య.

"రాక రాక వచ్చేరాయె. అందునా పెద్దలు!ఏవఁనుకుంటారో ఏవిఁటో!" అని బాధ పడుతోంది సుందరమ్మ.


నాకు చాలా బాధ కలిగింది. వెంటనే వాణ్ణి పిల్చి, "చూడొరే సుబ్బులూ! వేళగాని వేళ! కూరలూ నారలూ అంటూ హైరానా పడకు. నాలుగు పచ్చడి మెతుకులు కడుపులో పడితే చాలు! మేమేదో ఆకాశంనుంచి ఊడిపడ్డట్లు చూడకండి!" అన్నాను భుజం తడుతూ! వాడి మొహం వెలిగి పోయింది.

ఎలా అయితేనేం, భోజనాలు ముగించేం.

"అబ్బ! ఎన్నాళ్ళయిందిరా, కల్తీ లేని నెయ్యితో, ఇంత రుచిగా వున్న ఆవకాయతో అన్నం తిని! అచ్చమైన తెలుగింటి ఆదరాన్ని, భోజనాన్ని, నూరు పైసల తెలుగుదనాన్ని ఎన్నేళ్ళకో రుచి చూసేన్రా సుబ్బులూ!" అన్నాడు కనకారావు.

"ధన్యుణ్ణిరా కనకా! మీ రెక్కడ బాధ పడతారో అని బెంగపడిపోయేను. డబ్బు సర్దుబాటు కాక ఈ ఏడాది ఊరగాయలు పెట్టొద్దనుకున్నాను. కాని నాలాంటి మధ్య తరగతివాడి బతుకు గురించి మీకు తెలీని దేవుఁంది? నెలలో ఎక్కువ రోజులు జేబులు ఖాళీయేగా! కూరా నారా తెచ్చుకుని విందు భోజనాలు చేసే అవకాశాలు తక్కువరా! అటువంటి రోజుల్లో నాలుగు ముద్దలు రుచిగా నోటికి వెళ్ళేలా చేసేదీ ఈ ఊరగాయే! అందుకే ఆలోచించి, అప్పు చేసి మరి పెట్టించేన్రా! అలా చేసుండకపోతే ఈ రోజు మీ యిద్దరూ ఇలా హఠాత్తుగా వచ్చినందుకు – అదీ వేళగాని వేళలో – నా పరువు నట్టేట్లో కలిసిపోయేది. వెండి చెంచా నోట్లో పెట్టుకు పుట్టిన రచయితెవరో, ఆవకాయ ఆంధ్రుల ఆడంబరానికి – అందునా త్రిశంకు సంతతిగా పేరు పడ్డ మధ్య తరగతి వారి ఆడంబరానికి చిహ్నం అంటూ రాసిన కధని ఆమధ్య ఎప్పుడో చదివి నవ్వుకున్నాను. ఆ కధ ఏ రకమైన సామాజిక స్పృహని ప్రతిబింబిస్తోందో ఇప్పటికీ నా కర్ధం గాక, ఆ రచయిత ఒంటిమీద స్పృహ లేని స్థితిలో రాసేడేమో అనుకున్నాను" అన్నాడు సుబ్బరామయ్య.

నేను తల తిప్పి కనకారావుని చూసేను. వాడు గుడ్లప్పగించి శూన్యంలోకి చూస్తున్నాడు. నాకు అర్ధమైంది. కలం పేరుతో కధ పంపిన మా కనకారావుకి స్పృహ తప్పింది. □



ప్రవహిస్తున్నది. దానికి మేం చేసే ఆదరణ ఎంత గొప్పదైనా సరే నిజానికి చిన్నదె. తక్కువదే." అన్నాడు.

"అంటే ఈ ఆదరణ నా అభినయానికే కాని నాకు కాదా?" ఆనందవల్లి గోముగా ప్రశ్నించింది కుమారరాజా వారి కళ్ళల్లోకి మత్తుగా చూస్తూ.

శబ్దాన్ని వదిలి అర్థం ఎలా వుండలేదో అలాగే నిన్ను వదిలి అభినయం కూడా వుండలేదు. నీవూ, అభినయమూ, అవిభాజ్యమైన అంశాలు. నీ అభినయాన్ని సన్మానించటమంటే నిన్ను సన్మానించటమే" అంటూ ఆమెను లాలించటం మొదలుపెట్టాడు.

ఆనందవల్లి కుమారరాజా వారి ఆతిధ్యానికి పొంగిపోయి ఆయనకు తనను తాను సమర్పించుకుంది.

కుమారరాజా వారు ఆనందవల్లిని తన పక్కకు చేరదీశారు. సున్నితంగా ఆమె పైటను జార్చారు. ఆమె ధరించిన జాకెట్ గుండీలను విప్పారు. మృదువుగా తన చేతి వ్రేళ్ళ చివరి భాగాలతో ఆమె మెడను స్పృశించాడు. ఆనందవల్లి పరవశించిపోయి శ్రీకృష్ణుని చూచిన రాధిక వలె గట్టిగా కుమారరాజా వారిని కంఠాలింగనం చేసుకున్నది - ఆ తర్వాత ...."

ఇలా ఊహాజగత్తులో ఆనందవల్లి శృంగారాన్ని వర్ణచిత్రాలుగా కల్పించుకుని ఒకడు తనలో తానే పరవశింపసాగాడు.

"ఇదేమి కాదర్రా! ఆనందవల్లి మహాపతివ్రత. మహా కళాకారిణి. కళ కోసమే పుట్టింది. కుమారరాజా వంటి ధనవంతుల దౌర్జన్యాలకు ఆమె తన కళను బలిచేస్తుందా? ఆయన ఆమెను బలాత్కరించబోయాడు. దానితో ఆనందవల్లి తాడిత భుజంగివలె పైకి లేచింది. కుమారరాజా వారిని నిందించింది -

"కళాకోవిదుడవని నీ ముందు అభినయానికి వస్తే ఇదా నీవు చూపే ఆదరణ? నేనేం వేశ్యననుకున్నావా? మీ జమిందారి బుద్ధిని పోనిచ్చావుగాదు. హాయిగా మా పూర్వీకులవలె పరమేశ్వరుని కైంకర్యంలో దేవాలయ నృత్యాలు చేసుకుని జీవితాన్ని ధన్యం చేసుకోకుండా మీవంటి రాజుల కొలువుల్లో బిరుదులనూ, ప్రశంసలనూ, సన్మానాలనూ, చప్పట్లనూ ఆశించి ప్రదర్శనలివ్వడం నాదే బుద్ధితక్కువ" అంటూ ఆమె గది తలుపు తీసుకుని చివాలున బయటకు రాబోయింది. నరకాసురుణ్ణి చూచిన సత్యభామ ఎలా వున్నదో ఆ విధంగా ఆనందవల్లి నిలబడి వుంది. ఆమె చూచుకముల మీద ముత్యాలహారం అమరివుంది. తొలగిన పయ్యెద కొంగు కుమారరాజా వారిని పిచ్చెక్కిస్తున్నది. యుద్ధోన్ముఖయైన సత్యభామ శరాసనానికి ఉపక్రమించినట్లు ఆనందవల్లి కుమారరాజా వారికి కనపడింది. దానితో అతని గుండె చెరువయింది. చూస్తుండగానే ఆనందవల్లి తలుపులు తీసుకుని కొయ్య మెట్లు దిగి కిందికి వచ్చింది. ఇలా మరొకడు తనలో ఆనందవల్లికి కుమారరాజా వారికి మధ్య వున్న ఏకత్రయమైన అనురాగాన్ని అంటే విరాటపర్వంలోని కీచక సైరంధ్రుల మధ్య వున్న అనురాగాన్ని - రసాభాసాన్ని - ఊహించుకుని మరో రకంగా సంతోషపడ్డాడు.

కాని ఎవరూ తమ మనసులోని మాటను పైకి వ్యక్తం చేయలేదు. ఎవరికి వారే లోలోపల ఆనందవల్లి ఆనంద చిత్రాలను చూసుకుని మురిసిపోతున్నారు."

కథ చెపుతున్న పారిజాతమ్మ ఒకక్షణం ఆగింది. ఆమెకు పొడి దగ్గు వచ్చింది.

"బుల్లెమ్మాయ్ ఒక గ్లాసు మంచినీళ్ళు తెచ్చిపెట్టు!- ఏం నాయనా చాదస్తంగా నేనేమయినా విసుగు పుట్టిస్తున్నానా?"

"లేదండీ అక్కయ్యగారూ! మీ కథా కథనం పరమ మనోహరంగా వుంది. దీనిని బట్టి మీరు ఎంతటి గొప్ప నర్తకీమణులో నేను ఊహించుకోగలుగుతున్నాను."

బుల్లెమ్మాయ్ మంచినీళ్ళు తెచ్చింది. పారిజాతమ్మ మంచినీళ్ళు తాగి -

"అయిందా - ఇక ఆనందవల్లి - ఆ ట్రూపులో నటించబోవటం లేదని ప్రకటించింది. దానితో వారందరి గుండెల్లో రాయి పడ్డట్లయింది. ట్రూపులో ఇంకా మంచి కళాకారిణులు లేరనికాదు. అయినా అందరూ ఆనందవల్లిని ఆశ్రయించుకునే జీవితం గడుపుతున్నారు -

"మమ్మల్నిలా అకస్మాత్తుగా నట్టేట్లో ముంచితే మేం ఏంకావాలి?" అంతా ప్రశ్నించారు.



"నేను మిమ్మల్నేమయినా మోసం చేశానా! కాని పని చేశానా? - ప్రోగ్రాములు ఒప్పుకుని ఎగ్గొట్టానా? ప్రస్తుతానికి నేని నటజీవితాన్ని విరమించుకుంటున్నాను."

"విరమించుకొని ...?"

"కుమారరాజా వారిన్ని వివాహం చేసుకోబోతున్నాను." ఆనందవల్లి ఖండితంగా చెప్పింది.

ఇది విని వారంతా దిగ్భ్రాంతులైనారు.

అప్పుడు వారిలో ఒకరు ఆమెతో ఇలా అన్నారు.

"అన్ని నిర్ణయాలు మీ యిష్టమేనా? ఇష్టం వచ్చినప్పుడు కళా జీవితం మొదలుపెట్టడం, ఇష్టం లేనప్పుడు మానివేయడం అంతా నీ యిష్టమనుకున్నావా? ఇదొక మహా తపస్సు. నీవు గజ్జె కట్టిననాడే నీకూ రంగస్థలానికి పెళ్ళి అయిపోయింది. నటరాజస్వామిని వదిలిపెట్టి ఏ మానవ



మాండలిన్ శ్రీనివాస్‌కి రాజా-లక్ష్మి అవార్డు

ప్రఖ్యాత మాండలిన్ వాద్య కళాకారుడు మాస్టర్ యు శ్రీనివాస్ (14)కు ఈ ఏడాది రాజా-లక్ష్మి అవార్డు లభించింది

అంతర్జాతీయ యువజన సంవత్సరంలో ఈ ప్రతిష్ఠాకరమైన అవార్డు పొందిన ఈ బాల కళాకారునికి అవార్డు క్రింద వచ్చే 15 వేల రూపాయలు నగదు బహుమతి, ప్రశంసా పత్రం నవంబరు 19న యిస్తారు

మాస్టరు శ్రీనివాస్ స్వస్థలం పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు. ఆరవ ఏటనే మాండలిన్‌పై లలిత సంగీత సాధన మొదలుపెట్టాడు. శ్రీ రుద్రరాజు సుబ్బరాజు ఈ బాలునికి కర్నాటక సంగీతం నేర్పారు. అచిరకాలంలోనే శ్రీనివాస్ కర్నాటక సంగీతాన్ని విదేశీ వాద్యమైన మాండలిన్‌పై అద్భుతంగా పలికించాడు తన 11వ ఏట (1981) తొలిసారి కచేరి చేశాడు. 1981లోనే మద్రాసుకి మకాం మార్చాడు. దేశ విదేశాలలో అనేక కచేరిలు చేసి శ్రోతలను రంజింప చేశాడు 1984లో ఆస్థాన కళాకారునిగా తమిళనాడు ప్రభుత్వం సత్కరించింది

అమెరికా, ఫ్రాన్సులలో జరుగుతున్న భారత ఉత్సవాలలో పాల్గొనడానికి కూడా మాస్టరు శ్రీనివాస్ ఎన్నికయ్యాడు. న్యూయార్క్‌లోని డాక్టర్లు కె. వి. రావు, శ్రీమతి జ్యోతిరావు అమెరికా తెలుగు సాంస్కృతిక సంస్థ సహకారంతో మాస్టరు శ్రీనివాస్ అమెరికా పర్యటనకు ఏర్పాటు చేస్తున్నారు.

రాజా-లక్ష్మి అవార్డును 1979లో ఏర్పాటు చేశారు. సంస్థ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పి. వి రమణయ్య రాజా ఈ అవార్డును ప్రకటిస్తున్నారు □

ప్రతిభ

మాత్రుడినో పెళ్ళి చేసుకుంటానని చెప్పడానికి నీకు సిగ్గులేదా? మేమి మాటలు మా స్వార్థంతో మాట్లాడుతున్నామని అనుకోవచ్చు. కాని తెలుగు రంగస్థలపు వైభవాన్ని కోరి మేమిలా అంటున్నాము. కళాకారులు సర్వ తంత్ర స్వతంత్రులనుకోవడం పొరపాటు. వారు ప్రేక్షకులకు ఋణపడి వున్నారు. వారి అదుపాజ్ఞలలోనే కళాకారులు జీవించాలి.

వారు చెప్పేదంతా ఆనందవల్లి సావధానంగా విన్నది. ఒక్క క్షణం మౌనం వహించింది. ఆ తర్వాత ఇలా అన్నది.

"ఓస్! ఇదేనా మీ శంక? నేను శాశ్వతంగా దూరంగా వెళ్ళిపోతున్నానని మీరెందు కనుకుంటారు? కాకపోతే నేనూ ఒక మనిషినే. నాకూ కొన్ని కోరికలనేవి వుంటాయని మానవులుగా మీరు గ్రహించటం చాలా అవసరం. ఈ సృష్టిలో అందరూ నేను నర్తిస్తే చూడ్దామనుకునేవారే కాని నేను వివాహమాడి సుఖపడితే నా సంతోషాన్ని చూడాలనుకొనే వారు అరుదు నటరాజస్వామి పాదాలకు నేను అంకితమైనానన్న విషయం గజ్జెకట్టినపుడే నాకు తెలుసు నా కర్తవ్యాన్ని నేను మరచిపోలేదు దయచేసి నాతో వ నన్ను చూసుకోనివ్వండి

దానితో వారు నిరుత్తరులైపోయారు బలవంతం చేస్తే వ్యవహారం మరింత బెడిసికొట్టేటట్టుంది అందుకని వారు అప్పటికి మిన్నకుండిపోయారు. ఆ తరువాత ఆనందవల్లి కుమారరాజా వారి ఆస్థానానికి చెందింది యువరాజా వారి ఆదరం సంపాదించిన అభిమాన కళాకారిణి అని దేవిడిలోని పరిజనం అంతా అనుకొన్నారు. ఆనందవల్లి మాత్రం తాను కుమారరాజా వారి ధర్మపత్నినని, ఆయన తన ప్రాణవల్లభుడని చెప్పుకున్నది ఆ తరువాత ఆమె మెడలో మాంగల్యం, నల్లపూసలు, మట్టెలు కనిపించాయి కుమారరాజా ఆమెను ఎప్పుడు వివాహం చేసుకున్నాడో ఎవరికీ తెలియదు అది గాంధర్వమో శాస్త్రోక్తమో చూచినవారు లేరు ఆమె అంటే గిట్టనివారు మాత్రం ఆమె కుమారరాజా వారికి కేవలం ఉంపుడుకత్తె మాత్రమేనని అనడం, అనుకోవడం మొదలుపెట్టారు

ఇదిలా వుండగా నాకొకసారి ఆనందవల్లిని స్వయంగా కలుసుకునే అవకాశం లభించింది

'అంటే వివాహమైన తర్వాత ఆనందవల్లి ఎక్కడా ప్రదర్శనలివ్వనే లేదా?'

ఊహుఁ లేనే లేదు ఆమె అంతఃపురంలోనే వుండిపోయింది. ధనవంతుల సుఖభోగాలనుభవిస్తూ ఆమె కేళీ విలాసాలతో కూడిన ఒక నూతన జీవితానికి అలవడిపోయింది

ఎందరో కళాకారులురావడం రాజావారి దర్బారులో తమ కళను ప్రదర్శించడమూ, ప్రభువులవారి సన్మానాలందడమూ పరిపాటి ఆ తరువాతి కాలంలో యువరాజా వారు ఎవరైనా కళాకారులకు బహుమానం చేయవలసి వస్తే ఆనందవల్లి చేతి మీదుగా జరిపించేవారు. ఇలా వుండగా ఒకనాడు రాజా వారి సంస్థానంలో నేను నాట్యం ప్రదర్శించవలసి వచ్చింది. ఇప్పుడంటే ఇలా ఉన్నాను కాని ఆ రోజుల్లో ఎలా ఉండేవాన్ననుకుంటున్నావు? మొఖానికి రంగు వేసుకుంటే చాలు మోహినీదేవి చుట్టూ చేతులుజాపి నుంచున్న దేవదానవులులాగా పండిత పామరులంతా నన్ను ముసురుకునేవారు ఏమంటావు నాయనా? పారిజాతమ్మ ఒక్క క్షణం ఆగింది ఆమె తన వద్దకు ఇంటర్వ్యూ నిమిత్తం ఎవరైనా వస్తే ఇలా తన్ను తాను పొగుడుకోవటం ఆమెకిష్టం. అలాంటప్పుడు వినే శ్రోతలు "అప్పుడేమిటి? ఇప్పుడు మాత్రం కేం తక్కువ' అని ఆమెను కొంచెం పొగుడుతూ వుండేవారు బహుశః అలాంటిప్రశంసనే ఆమె ఇప్పుడుకూడా ఆశించి వుండవచ్చు. కాని భవభూతి మాత్రం ఆమెనలా పొగడలేదు పారిజాతమ్మ భవభూతి కళ్ళల్లోకి చూచింది

సంధ్యా తాండవం చేసే నటరాజస్వామి వారి పాదాల వద్ద కూచున్న నందీశ్వరునిలా భవభూతి భక్తితో ఆమె కళ్ళల్లోకి చూస్తున్నాడు.

"తరువాత ఏమైందని అడగవేం?'

భవభూతి మెల్లగా తరువాత ఏమైంది?" అన్నాడు.

"రాజావారి ఆస్థానంలో నేను నాట్య విద్యను ప్రదర్శించాను. ఒకనాడు నేను భరతనాట్య శాస్త్రంలోనైన ఆధారపడ్డ నట్టువమేళాన్ని చూపించాను. దీనికి కంగుదారులుగా పురుషులు వుంటారు. కొన్ని చోట్ల పూర్తిగా స్త్రీలే పాల్గొనడం కూడా కద్దు ఈ మేళ విన్యాస పద్ధతిని నేను రామప్పదేవాలయాన్ని చూచి, శిల్ప ఆలయ ప్రాకారాన్ని చూచి కల్పన చేసుకున్నాను దానిమీద ఈ నట్టువ మేళం యొక్క ప్రదర్శనారీతులు శిల్పాలుగా గంతరాప బడి వున్నాయి. ఇందులోని విశేషమేమంటే వెనక నేపథ్య సంగీతం వుండకూడదు. ఆడే నర్తకే పాడాలి ఆ పాట అర్థాన్ని హస్తాల ద్వారా ప్రదర్శించాలి. అందలి రసభావాలను నేత్రాల ద్వారా ముఖభావం ద్వారా ప్రదర్శించాలి. తాళ, లయలను పాద విన్యాసంలో

చూపించాలి. ఇలా చేయాలని జాయపసేనాని తన నృత్య రత్నాకరంలో కూడా స్పష్టీకరించాడు. మా తరంలో ఎవరికీ ప్లేబ్యాక్ పద్ధతి లేదు. మేమే పాడటం, మేమే ఆడటం. మా తరం కళాకారుల కంఠాలన్నీ కోకిల కంఠాలు! గానాలన్నీ గాంధర్వ గానాలు! విన్నావా నాయనా? నా ప్రదర్శనను చూచి కుమారరాజా వారు చలించిపోయారు. ప్రదర్శన జరిగేటప్పుడు ఎదురుగా ఆనందవల్లి కూడా కూచుని వుంది. ప్రదర్శన కాగానే ఆమె చివాలున లేచి వెళ్ళిపోయింది. ఆనందవల్లికి నాకు పూర్వ పరిచయం వుంది కాని ప్రదర్శన సమయంలో ఆమె నన్ను సాటి కళాకారిణిగా చూడలేదు పరిచితురాలుగా పరిగణించలేదు. కేవలం మహారాణీ సాహిబాలాగా కూర్చున్నది.

ప్రదర్శనం అయిపోయింది రాజావారిచ్చిన విడిదిలో భోజనం చేసి విశ్రాంతి తీసుకుంటూ వుండగా ఉన్నట్టుండి అకస్మాత్తుగా నాకు అంతఃపురం నుండి పిలుపు వచ్చింది.

"మహారాణి ఆనందవల్లిగారు మిమ్మల్నొకసారి రమ్మంటున్నారు." వచ్చిన వాళ్ళు చెప్పారు.

నేను మహదానందంతో పొంగిపోయాను ఉన్న ఫళాన బయలుదేరి పరుగు పరుగున అంతఃపురానికి వెళ్ళాను

నన్ను ఎలా ఆదరిస్తుందో ఏమో అనుకున్నాను. ఎందుకంటే నేనూ, ఆమె కలుసుకుని చాలా రోజులయిపోయింది మా ఇరువురి అంతస్తులూ కూడా మారిపోయాయి. నేనిప్పుడు ఆమె ముందు కళాప్రదర్శన చేసి సంభావన కోసం నిలబడ్డ ఒక యాచకురాలిని. ఆమె మహారాణీ సాహిబా! కాని లోనికి పోగానే నా అంచనాలన్నీ తారుమారయినాయి. నన్ను ఒక్కసారిగా ఆమె కౌగలించుకుని బిగ్గరగా ఏడిచింది. ఆ కంఠస్వరంలో ఆనందమూ, ఆవేశమూ, ఉత్సాహమూ, ఉద్వేగమూ, సంతోషమూ, కరుణ - అన్నీ ఒక్కసారి ప్రతిబింబించాయి.

నేను ఆమె చేతులు చెక్కిళ్ళు పట్టుకుని "ఏమే ఇలా చిక్కిపోయావు?" అన్నాను.

ఆమె పేలవంగా నవ్వింది. నన్ను సోఫాలో తనకు దగ్గరగా కూర్చోపెట్టుకుంది. నా కష్టసుఖాలన్నీ అడిగి తెలుసుకుంది. నేను ఇటీవల చేసిన ప్రదర్శనలన్నీ ఆమెకు చెప్పాను.

"ఇంత ప్రయాసపడి ఇన్ని వూళ్ళు తిరుగుతున్నా నీ ముఖంలో ఎక్కడా అలసట కనపడలేదు" అన్నది ఆనందవల్లి.

"అదే మన కళలోని విశేషం. మన పూర్వీకులు ఈ నట్టువమేళాన్ని సమాజంలో సాంస్కృతిక విశేషానికి ఒక సాధనంగా, ఒక ఈశ్వరారాధనగా తీర్చిదిద్దారు. అందుకే దీన్ని ప్రదర్శిస్తుంటే ఎన్నడైనా మనం అలసిపోయి ఎరుగుదుమా? అలిసిపోవడం మాట అటుంచి ఏదో కొత్త శక్తి నర నరాల్లోనూ పాకతుండడం మనకు అనుభవమే కదా?'

"అవునే! నీవు చెప్పింది నిజమే. నేను అంతఃపురానికి వచ్చింది మొదలు నా హోదా పెరిగిపోయింది. నేను మిలాగా గజ్జె కట్టి నర్తించలేను. అదేం చిత్రమో తెలియదు కాని - నేను గజ్జె విప్పి విశ్రాంతి తీసుకోవడం మొదలుపెట్టినప్పటి నుండి నాలోని జవసత్వాలు క్రమంగా తగ్గడం మొదలుపెట్టాయి. అంతకుముందు నేను నటరాజస్వామి సంధ్యా తాండవ సమయంలో ఆయన ఆస్థానంలో విహరించి ఒక దేవనర్తకిననే భావనలో వుండేదాన్ని. కాని ప్రదర్శనలు ఆపివేసి నప్పటినుంచి నేనూ అందరిలాంటి మామూలు మనిషినేనని చీమూ నెత్తురులతో కూడుకున్న తొలుతిత్తిని అని అనుకోవడం మొదలుపెట్టాను. నా ముందు ఎందరో కళాకారులు ప్రదర్శనలిచ్చి సన్మానాలందుకుని పోతూనే వున్నారు కాని నాలో ఏదో తెలియని - అశాంతి -నిరాశ -నిస్పృహ ... ఇంకేం చెప్పను పారిజాతం నేనిప్పుడు జీవచ్ఛవంలా వున్నాననుకో అంది ఆనందవల్లి

నేను ఒక్క క్షణం ఆశ్చర్యపోయాను.

ఆమె అష్టైశ్వర్యాలు అనుభవిస్తూ, పట్టు పాన్పులపై పవళిస్తూ, చీనీ చీనాంబరాలతో అంగరంగ వైభోగంగా వున్నదనే అనుకున్నాను గాని - ఇలా కృంగిపోతున్నదని అనుకోలేదు - చూడు నాయనా - నీ పేరేమిటన్నావ్?"

ప్రతిభ

"భవభూతి".

"చూడు భవభూతి? సృష్టిలో ఒక రహస్యం వుంది. చేప నీటిలోనే జీవించగలుగుతుంది. చిలక చెట్టుమీదనే రాణించగలుగుతుంది. దాన్ని బయటపడేస్తే ప్రాణం పోతుంది. దీన్ని పంజరంలో పెడితే అది స్వేచ్ఛను కోల్పోతుంది గజ్జె కట్టిన మేము కూడా అంతే! పూర్వకాలంలో మా వాళ్ళు వివాహాలు మానేసి జీవితాలను కళకు కళాధరుడైన నటరాజుకు అంకితం చేశారు సంసారం వారికి ఒక బాదరబందీ. వాళ్ళు జన్మించింది - అందరిలా పిల్లలు కనడానికి, వంట చేయడానికి కాదు. మాదొక ప్రత్యేకమైన వర్గం స్వేచ్ఛగా ఆకాశంలో ఎగిరే పక్షిలా ఆడుతూ పాడుతూ కళతో జగత్తును అలరించడమే మా లక్ష్యం. ఇలా ఎన్నో యుగాలు తరాలు గడిచాయి కాని ఇవ్వాళ ఆనందవల్లి లాంటి వాళ్ళు వివాహం చేసుకున్నారు. కొంతకాలానికి నేనూ చేసుకున్నాననుకో! దేశ కాలపరిస్థితులకు మేము తలవొగ్గక తప్పలేదు. కళకన్నా శరీర సుఖం ఎక్కువనే భావన కుటుంబ రూపంలో సాంఘిక భద్రతను సంపాదించుకోవాలనే తహ తహ మమ్మల్నిలా తొందరపెట్టాయి ఇదొక పరిణామం. దీనికి ఎవరేమి చేయగలరు?

ఆనందవల్లి తన బాధను నాతో చెప్పుకుని ఏడ్చింది. ఆమె ఒకటి రెండుసార్లు తన నాట్యప్రదర్శనాభిలాషను కుమారరారాజా వారికి ప్రకటించింది. మొదట్లో నవ్వి వూరుకున్నాడు. తరువాత ముభావంగా వున్నాడు. ఆ తర్వాత చిరునవ్వుతో కసురుకుంటూ "నీవింకా గుళ్ళలోనూ, బళ్ళల్లోనూ, నడివీధిలో శ్రీరామనవమి పందిళ్ళలోనూ డాన్సు చేసే ఆట పాపవనుకున్నావా? నీవిప్పుడు కుమారరాజా వారి అర్ధాంగివి. ఈ సంస్థానానికి మహారాణివి. నీ స్థాయి ఏమిటి? మా గౌరవమేమిటి? వంశప్రశస్తి లేమిటి?" అన్నాడట ఎండాకాలంలోని సెలయేరులాగా ఆమెలోని నర్తనా ఆకాంక్ష క్రమంగా ఎండిపోయి ఇంకిపోవడం మొదలుపెట్టింది. అయినా ఒకక్కప్పుడు అది పెల్లుబికి పైకి వచ్చినప్పుడు ఆమె ఒంటరిగా తన గదిలోనే తాను డాన్సు చేసుకుని ఆనందిస్తూ వుండేది అప్పుడామెకు గదిలోని సోఫాలు, కుర్చీలు, పందిరి పట్టిమంచం, ఎదురుగా వున్న నిలువుటద్దం ఇవే ప్రేక్షకులు. ఇలా వుండగా కుమారరారాజా వారి జన్మదినోత్సవం వచ్చింది. ఇలా వుండగా కుమారరాజా వారి కొలువులో ఎన్నో ప్రదర్శనలు, విందులు వినోదాలు జరిగాయి. అన్ని ముగిసిన తరువాత ఆయన ఆనందవల్లి అంతఃపురానికి వచ్చాడట కుమారరాజా. ఆనాడామె కుమారరాజా వారికి అపురూపమైన కానుక ఒకటి ఇవ్వదలచుకుంది. సర్వాలంకారభూషితయై ఆమె ఒయ్యారంతో, హొయలుతో, ఠీవితో, దర్పంతో రాగాన్ని, అనురాగాన్ని కలబోసి ఒలకబోసి రంగరించి సింగారించుకుని ప్రాణవిభుని కట్టెదుట భామ వేషంలో నిలబడ్డది. ముఖానికి అర్ధశంకోట, జడ, జడ మీద బిళ్ళలు, జడకుచ్చులు, సూర్యుడు, చంద్రుడు, అడ్డబాస, ఆ విలక్షణమైన చీరకట్టుతో ఆమె భామా కలాపాన్ని ప్రదర్శించింది.

కమారరాజావారు వింతపడి చూస్తున్నారు.

"అందమున ఆనందమున గోవిందునకు నెఱవిందునై
నందనందను నెందు గానక డెందమందున కుందు చుంద
భామనే... సత్యభామనే - వయ్యారి ముద్దుల భామనే..."

అంటూ అభినయం మొదలుపెట్టింది. కుమారరాజా వారు సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయారు.

"నీవెందైనను వానిని చూచితివటే మాధవీ?" సత్యభామ ప్రశ్న.

"నీ నాథుని గుర్తులు తెలుపుమమ్మా."

"నా నాథుడు చక్రమును ధరించినవాడే."

"ఓహో ! కుమ్మరియా?"

"కాదే. అతడు శంఖమును దాల్చినవాడే."

"ఓహో ! జంగమదేవరయా?"

మకర కుండల ధారియే "

"ఓహో ! బ్రాహ్మణ యువకుడా?"

"నెమలి పింఛము దాల్చినవాడే"

"ఓహో ! కోయ పిల్లవాడా?"

"కాదే. మాధవీ. అతడు దివ్య మంగళ విగ్రహుడు.

లలిత రేఖాత్రయ కవిత కంఠమువాడు.

ధవళ విశాల నేత్రములవాడు.

ఆజానుబాహు యుగంబువాడు

కమనీయ నీలాల కనులవాడు" అంటూ ఆనందవల్లి కుమారరాజా వారి ముందు భామాకలాపాన్ని సాంగోపాంగంగా ప్రదర్శించింది. ఆయన అది చూసి మురిసి, మూర్ఛపోయాడు. ముద్దు పెట్టుకున్నాడు. ఆయన తన మెడలోని హారాన్ని తీసి స్వయంగా తన చేతులతో అలంకరించాడు. ఆ రాత్రి ఆమెతో సుఖించి వెళ్ళిపోతూ ఒక మాట చెప్పాడు.

"చూడు! ఆనందా! నీవిప్పుడు నట్వాంగం నిర్వహించే నాట్యశాలలో లేవు. ముఖానికి అర్ధళం వేసుకుని నటించే నర్తకివి గాదు. నేడిలా చేస్తే చేశావుగానీ మరింకెప్పుడూ ఇలా చేయవద్దు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఆమె ఒక్క క్షణం తెల్లబోయింది.

ఆకాశంలో చుక్కలన్నీ వెలతెలబోతున్నాయి. తూర్పు దిక్కు తెల్లబోతున్నది ఆకుల చివరనుండి మంచు రాత్రంతా కురిసి బొట్లు బొట్లుగా కిందికి జారుతున్నది.

తెల్లవారింది.

ఆనందవల్లి కళా జీవితం కూడా తెల్లవారి పోయింది. ఇక ఆమె మానసికంగా తన కళాప్రదర్శన వాంఛను శాశ్వతంగా చంపుకున్నది. తన కళా జీవితాన్ని తానే స్వయంగా సమాధి చేసుకున్నది. ఈ కథంతా రహస్యంగా ఆ రాత్రి నాతో చెప్పుకుని ఏడ్చింది. నాయనా! వింటున్నావా?"

భవభూతి మౌనంగా వింటున్నాడు.

"తర్వాత ఏమైంది పారిజాతమ్మగారూ?"

"ఇంకేముంది నాయనా - ఆ తర్వాత నేను నా ప్రదర్శనను ముగించుకుని ఆ సంస్థానం నుండి మరో చోటికి వెళ్ళిపోయాను. అయినా ఆనందవల్లి ఆ రాత్రి చెప్పిన మాటలే నా చెవుల్లో మళ్ళీ మళ్ళీ గింగురుమంటున్నాయి. ఉత్తమ జాతి కళాకారులకు ఉద్వేగం ఒక సహజ ప్రకృతి అది తరతమ భేదాల్లో ఇంచుమించు అందరి కళాకారుల్లోనూ ఉంటతరుతుంది. అందువల్లనే ఒకనాడొక జరగకూడని సంఘటన జరిగిపోయింది. రాజావారి ఆస్థానంలో కొందరు కళాకారిణులు తమ విద్యను ప్రదర్శిస్తున్నారు.

"ధీర సమీరే యమునా తీరే వసతివనే వనమాలీ." దూతిక రాధకు తెలుపుతున్న వాక్యమిది. జయదేవుని ఈ అష్టపదిని ఆంగికం దాని వెంటనే సాత్వికం ప్రదర్శించే తెలుగువారి సంప్రదాయంలో దానిని ప్రదర్శిస్తున్నారు. ముందుగా నర్తకి తానే దూతికయై ఈ వాక్యంలోని ప్రతి మాటకు ఆంగికాభినయం చూపుతుంది ఆంగికంగా ఎన్నెన్ని ముద్రలు పట్టడానికి అవకాశం వుందో అన్ని రకాల విన్యాసాలనూ ప్రదర్శిస్తుంది. ఆ తరువాత ఆమెయే రాధగా మారి రాధ మనస్సు పొందిన వివిధ అనుభూతులను అభినయిస్తుంది.

"గోపీ పీన పయోధర మర్దన చంచరకర యుగశాలీ" రాధయొక్క ఆనందానుభూతి సాత్వికం ద్వారా ప్రదర్శించి నర్తకి సభికులను ఆనందపరవశులను చేస్తున్నది.

ఈర్ష్య, అసూయ, కామం - అన్ని సంచారి భావాలనూ అభినయిస్తున్నది.

అప్పుడొక తమాషా జరిగింది -

ఆనందవల్లిలో ఇంతకాలంగా దాగివుండి బలవంతంగా అణచివేయబడిన సుషుప్తమైన కళాహృదయం ఉవ్వెత్తున ఒక్కసారి విజృంభించింది. ఆమె బాహ్యమైన ప్రపంచ స్మృతిని కోల్పోయి కళాత్మతో తాదాత్మ్యం చెంది ఉద్విగ్న నర్తకియై తాను కూచున్న సోఫాపై నుండి పరుగు పరుగున రంగస్థలం మీదికి వెళ్ళిపోయింది.

ఇప్పుడామె ఆనందవల్లి కాదు.

వికసించిన ఒక కళాత్మ!

ఆమె రాధ!

తనకు దూరమైన కళయే శ్రీకృష్ణుడు!

"సావిరహే తవదీనా రాధా"

రసాత్మకంగా ఆమె అష్టపది అభినయం పట్టింది. నిజానికి ఆనందవల్లికి అభిమానమైన పాత్ర సత్యభామ. సత్యభామ స్వీయ, స్వాధీనపతిక, ప్రౌఢ, ప్రగల్భ. కాబట్టే ఆనాడు కుమారరాజా వారి ముందు ఆ దృశ్యాన్ని అభినయించింది.

కాని ఈనాడు ఆమె కళా కృష్ణునికి దూరమైన ఒక దీన. ముగ్ధ, భక్తురాలు. అమాయిక. ఆర్తురాలు.

ఈ విధంగా ఆమె ప్రదర్శన జరిపేసరికి సభ మొత్తం ఒకసారి ఆశ్చర్యచకిత అయింది.

ఎవ్వరూ గట్టిగా ఊపిరి కూడా పీల్చటంలేదు.

గట్టిగా ఏమి మాట్లాడితే ఎవరు ఏమనుకుంటారోనన్న భయం అందరినీ ఆవహించింది.

"రాణీ సాహెబా వారు రంగప్రవేశం చేశారు!"

ఒడలు మరచి తైతక్కలాడుతున్నారు!


సభలో కుమారరాజా వారే కాదు. జమిందారుగారు వారి సతీమణీ, రాజోద్యోగులు, పరిచారికులు, ఆశ్రితులు అందరూ వున్నారు. జమిందారుగారు, ఆయన భార్యా అవమానంతో సభా మధ్యం నుండే వెళ్ళిపోయారు.


ఆనాటి ప్రదర్శన అర్ధాంతరంగా ఆపివేయబడింది.


ఎవరికి వారు ఏదో తప్పుచేసినట్లు తలలు వంచుకుని నిశ్శబ్దంగా సభలోంచి జారుకున్నారు.

కాకి కోకిలవుతుందా?

కొంగ కలహంసవుతుందా?







ఏ. యు. కె.- గన్నవరం

నా వయసు 18 సంవత్సరములు నేను కొంచెం బొద్దుగా వుంటాను అందుకని 3 నెలలు పూర్తిగా అన్నం మానేశాను విపరీతంగా సన్నబడ్డాను కానీ యిప్పుడు నాకు ఒంటి నిండా నీరు పట్టి వుబ్బిపోతున్నాను మెన్సెస్ కూడా రావటంలేదు.

★ దీనిని హైపో ప్రోటినిమియా అని అంటారు. వాపులంతటికి అదే కారణం మీరు వెంటనే గ్రుడ్లు, పాలు తీసుకోవటం అవసరం ప్రోటినెక్స్, మొదలయినవి కూడా చాలా అవసరం. ఆహారం తగ్గించినా ప్రొటిన్లు శరీరానికి అవసరం అయ్యే మోతాదులో తీసుకోవటం ముఖ్యం.

యన్. ఎస్. బి.- చిట్టివలస

నా అంగముపై తోలు పూర్తిగా కప్పబడి యున్నది. మూత్రము విసర్జించేటప్పుడు పొంగుతున్నది ఆ విధంగా వున్నప్పుడు సంభోగము చేస్తే ఏమైనా ప్రమాదం కలుగుతుందా? నాకు 22 సంవత్సరములు. యింతవరకు ఏ స్త్రీతో కలవలేదు

★ దీనిని ఫైమోసిస్ అని అంటారు ఈ తోలును చిన్న శస్త్రచికిత్స ద్వారా తీసివేయటం మంచిది తర్వాత సంభోగానికి ఇబ్బంది ఉండదు.

యమ్. సి. ఆర్.- నక్కలపల్లి

ఎండాకాలములో ఎంత వేడిమికి పైకావు వచ్చును ఈ పైకావుకు ఏ మందులు వాడితే తగ్గును?

★ విటమిన్ ఎ-మాత్రలు కొంతవరకు పనికవస్తాయి. మీరు వ్రాసిన 'పైకావు' సెగగడ్డలు (కురుపులు) అయితే యాంటి బయాటిక్ మందులను వైద్యుల సలహాపై వాడవలసి ఉంటుంది

వి. ఆర్.- హైదరాబాదు

మా అమ్మాయి చాలా లావుగా వుంటుంది. బరువు 48 కేజీలు రోజు షటిల్ ఆడుతుంది స్వీట్లు తినటంలేదు కాని లావు తగ్గటంలేదు. లావు తగ్గటానికి ఏదన్నా మందు చెప్పండి

★ స్వీట్లు తిననంత మాత్రాన లావు అవరని ఎక్కడా లేదు తీసుకొనే ఆహార ప్రమాణం తగ్గించవలసి ఉంటుంది శరీర వ్యాయామం విధిగా చెయ్యవలసి ఉంటుంది

వై. హెచ్. కె.- హైదరాబాదు

నా వయస్సు 20 సంవత్సరములు. నాకు 'మయోపియా' కంటి జబ్బు ఉన్నది. దృష్టి రోజు రోజుకూ మందగిస్తున్నది మూడు సంవత్సరముల క్రితం - 3.5 పవరు లెన్స్ వాడితే యిప్పుడు - 6కు పెరిగింది. యిలా ప్రతి సంవత్సరం పవరు పెరుగుతూనే వుంది నాకు ఎలాగయినా ఈ కళ్ళద్దాలను వదిలించుకోవాలని వుంది నాకుపగలు కంటె రాత్రి పూట వస్తువులు చాలా మసకగా కనిపిస్తాయి

★ మీరు వెంటనే నిపుణులైన నేత్ర వైద్యులకి చూపించవలసి ఉంటుంది. కెరటో కొనస్ అనే నేత్ర రోగం ఉన్నప్పుడు ఇలా వెంట వెంటనే పవర్ పెరిగే అవకాశం ఉంటుంది

మయోపియా ఉన్నవారికి రాత్రిపూట వస్తువులు మసకగా కనిపిస్తాయి.

ప్రతిభ

వీధిలో తైతక్కలాడే నర్తకిని రాజావారు అందలమెక్కిస్తే మాత్రం ఆమెకు ఆభిజాత్యం వస్తుందా?

ఆమె మహారాణీ సాహెబా కాగలుగుతుందా?

ఈ భావాలు కొందరికి కళ్ళల్లోనూ, కొందరికి నొసళ్ళ మీదనూ, ఇంకొందరికి చెక్కిళ్ళ మీదనూ, మరికొందరికి పెదవుల మీదనూ, దోబూచులాడాయి

ఈ భావాలన్నీ వాయుమండలంలో గుసగుసలాడుతున్నాయి. బహిరంగంగా సంచరిస్తున్నాయి. కానీ ఎవరూ ఒక్క మాట మాట్లాడ్డంలేదు.

ఇవన్నీ నిశ్శబ్దమైన సవ్వడులు.

వినపడని రహస్య సంభాషణలు."

పారిజాతం పొడి దగ్గు దగ్గింది.

"వింటున్నావా నాయనా!"

"వింటున్నాను అక్కగారూ!"

"ఆ తరువాత కథ సంగ్రహంగా చెప్తాను -

ఆనందవల్లి బ్రతుకు అంతటితో బజారుపాలయింది. ఆమె రాజానుగ్రహాన్ని కోల్పోయింది. ఆస్థానం నుండి తరిమివేయబడింది. ఆమె ఇప్పుడు గర్భవతి. వెనుకటిలా ఆమెను ఆదరించే కళాకారుల బృందం వెంటలేదు. రాజుల ఆదరణ, నిరాదరణ కూడా కర్కశంగానే వుంటాయి ఏది వచ్చినా భరించడం కష్టం. కట్టుపుట్టములతో ఆనందవల్లి తిరిగి ద్రాక్షారామం తోవ పట్టింది - అయితే ఇపుడామె కళాకారిణిగా జీవించలేదు. కొంతకాలంగా ఆమె సుఖ భోగాలకు అలవాటుపడింది. వెనుకటి వలె ఊరూరా తిరిగి నృత్యప్రదర్శనలను ఇవ్వలేదు. దాంపత్య జీవితానికి ఆశపడి కళారంగానికి దూరమయింది. కళా హృదయాన్ని చంపుకోలేక దాంపత్య జీవితాన్ని కోల్పోయింది. పూలు అమ్మిన వీధిలోనే కట్టెలమ్మడం ఇష్టంలేక ఆమె ఆంధ్రదేశాన్ని వదలిపెట్టి కన్నడ ప్రాంతానికి వెళ్ళిందని అంటారు. అక్కడే ఆమె కుమార్తెను కన్నదట ఆమెను అనాధాశ్రమంలో వుంచి పెంచిందట! ఆ తర్వాత ఏమైందో ఏమో మనకు తెలియదు. ఆమె తన గత స్మృతులు కుమార్తె జీవితంపై పడకూడదనే కోరికతో తిరిగి ద్రాక్షారామం వచ్చిందని అంటారు. చివరి దశలో ఆస్తమాతో తీసుకుని తీసుకుని చనిపోయింది."

"పూలు అమ్మిన చోట కట్టెలమ్మడం ఇష్టం లేక వెళ్ళిపోయిందని అన్నారు గదా?"

"అవును. కాని ఆమెకు ద్రాక్షారామ భీమేశ్వరునితో వున్న అనుబంధం అలాంటిది. "జననీ జన్మ భూమిశ్చ' అన్నారు గదా! చివరి దశలో ఆ స్వామివారి సన్నిధానంలో కన్నులు మూయాలని ఆమె తలంపు. నా మటుకు నేనీ అన్నవరం కొండ కింద ఎందుకుంటున్నాననుకున్నావు. స్వామి వారి పీఠంవద్దనే చివరి శ్వాస పీల్చాలనే నాయనా! మా తరంవారి కళానుబంధాలు ఆలయాలతో అలా వుంటాయి." పారిజాతమ్మ నిట్టూర్చింది.

కొంచెంసేపు మౌనం.

"ఆనందవల్లి కూతురు ఎవరో కన్నడ దేశంలోని ధనవంతుల సహాయంతో పెరిగిందని నాట్య గురువు నాశ్రయించిందని చెప్తారు. ఆనందవల్లి తన కూతురు చేత తన చివరి దశలో ఒక ప్రమాణం చేయించుకున్నదట."

"ఏమిటది?"

"తల్లీ! పెళ్ళి మీది వ్యామోహంతో నా కళాజీవితం ఇలా మోడువారి పోయింది. నీవు మాత్రం జీవితంలో ఎన్నడూ పెళ్ళి చేసుకోవద్దు. మనకూ సంసార జీవితానికి సూర్యునికి చీకటికి వున్నంత దూరం వుంది. ఈ రెండింటికీ పొత్తు కుదరదు. నీవు విశ్వవిఖ్యాత నర్తకి కావాలనుకుంటే ఎన్నడూ కామ వాంఛకు చోటివ్వకు ఇదే నీవు తల్లిగా నాకు తీర్చవలసిన ఋణం"

"అంతటి కళాకారిణి అలా మనశ్శాంతి లేకుండా చివరకు కన్నుమూయవలసి రావడం చాలా విచిత్రం కళాకారులకు ఇదేదో శాపమనుకుంటాను"

(ఇంకా ఉంది)



చెత్త నుంచి విద్యుత్
ఆకుంది సాయిరాం /..
చెత్తనుంచి విద్యుత్
చెత్తనుంచి విద్యుత్తు తీయొచ్చన్నేప్పి- రోడ్డుమీది చెత్తంతా ఇంట్లో పోస్తారా?! -
వాణ్ణి ముట్టుకోగానే ఒక్కసారిగా షాక్ కొట్టిందేం!?-
ఔను! - వాడి బుర్రలో వున్నదంతా చెత్త గదా! -
చెత్త నుంచి తయారు చేసిన విద్యుత్తుతో హీటరు వెలిగించొద్దంటే విన్నారు కాదు! - ఇప్పుడు చూడండి! - వంటకాలు ఎలా కంపుగొడుతున్నాయో! -
చెత్తా చెదారంతో నిండుగా ఇక్కడో డస్ట్‌బిన్ ఉండాలి! - ఏమయింది?...
PARK
ఆc! - చెత్త లోంచి విద్యుత్ తయారు చెయ్యడానికి ఎవరో పట్టుకు పోయుంటారు! -
-చెత్తా చెదారం దొంగలించి అమ్ముతూంటే పట్టుకున్నాం సార్! -
పోలీస్ స్టేషన్
వాణ్ణి చూడు! - మొన్నటి వరకూ మనలాగే ఉండేవాడు! - ఇప్పుడు చెత్తా చెదారాల అమ్మకం మొదలెట్టి ధనవంతుడైపోయాడు!
AKUNDI SAIRAM

జీవితమే ఒక అనంతరాగం

ఉప్పలూరి సత్యనారాయణ

ఆ వేళ ఆదివారం శలవు కావటంచేత శ్రీనివాసమూర్తి ఇంట్లోనే వుండిపోయారు. ప్రక్కమీదినుంచి లేచేసరికి ఉదయం ఎనిమిది గంటలైంది. పని పిల్ల వచ్చి వంట పాత్రలు శుభ్రంచేసి వెళ్ళిపోయింది. పాలవాడు ఇంకా రాలేదు. శ్రీనివాసమూర్తి స్నానాదికాలు ముగించుకుని పాలవాడికోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు.

తనది వొంటరి జీవితం భార్యపోయి దాదాపు పది సంవత్సరాలు గడిచింది. భార్య చనిపోయినాటికి తన ఇద్దరు పిల్లలు చిన్నవాళ్ళు. తిరిగి పెళ్ళి చేసుకుంటే, కొత్తగా వచ్చే భార్యతో అనేక కొత్త సమస్యలు పుట్టుకొస్తాయి. తన సౌఖ్యం కోసం పిల్లల భవిష్యత్తును పణంగా పెట్టటం ఇష్టంలేక పునర్వివాహం ప్రసక్తి తేలేదు.

ఇప్పుడు తన పిల్లలిద్దరూ పెద్దవాళ్ళయ్యారు. ప్రయోజకులయ్యారు. తన కొడుకు కృష్ణ నాగార్జున సాగర్‌లో ఇంజనీరుగా పని చేస్తున్నాడు. కూతరు లక్ష్మికి క్రిందటి సంవత్సరమే పెళ్ళిచేసి పంపించేసాడు. అల్లుడు కూతురు ఇద్దరూ డాక్టర్లే. వాళ్ళు హైదరాబాద్‌లో వుంటున్నారు. కృష్ణకు ఇద్దరు మగపిల్లలు. కృష్ణ తనను ఉద్యోగానికి రాజీనామాచేసి వచ్చి తనతోపాటు వుండమంటున్నాడు.కానీ తను కొడుకు మీద ఆధారపడి కోడలకు భారంకాకూడదని వాళ్ల కోరికను అంగికరించలేదు.

లక్ష్మి పెళ్ళయి వెళ్ళిపోయినప్పటినుంచి తను వొంటరి వాడయ్యాడు. తనకు వొంటరి జీవితం సుఖంగా లేదు. అందుకనే క్రిందటిసారి వచ్చినప్పుడు తన కొడుకు కూతురు కూడ పట్టుపట్టారు. "నాన్నా నీకేమంత వయసు. నిండా నలభై ఎనిమిది కూడా లేవుకదా! ఎంతకాలమని వొంటరిగా వుంటావు. మా గురించి ఇన్నాళ్ళు నీ సంసార సుఖాన్ని యవ్వనాన్ని త్యాగం చేసేవు ఇప్పుడు నీ భాధ్యతలన్నీ తీరిపోయాయి కదా మళ్ళీ పెళ్ళి చేసుకుంటే బాగుంటుంది. నీ గురించి మాకు బెంగగా వుండదు" అని పట్టుపట్టారు. కానీ తనే వాళ్ల మాటలను త్రోసిపుచ్చాడు" ఈ వయసులో నాకు పెళ్ళేమిటి? మనుమళ్ళను ఎత్తాను ఎవరైనావింటే నవ్విపోతారు. ఈ ప్రస్తావన ఇకపై తేవద్దు" అని మృదువుగా తనే వాళ్లను మందలించాడు.

తొమ్మిది గంటలైంది పాలవాడి జాడలేదు. ఇక ఈ వేళకు పాలు రానట్లేనని నిర్ణయించుకుని ఇంటికి తాళం పెట్టి మెట్లు దిగబోయాడు. అంతలో నలభై వయసులో వున్న స్త్రీతన ఇంటి ముందు రిక్షా దిగి హేండ్‌బ్యాగ్‌లోంచి ఎడ్రసు తీసి ఇంటి నెంబరు సరి చూసుకుని రిక్షాకు డబ్బు లిచ్చి గేటు త్రోసుకుని లోపలకు వచ్చింది.

ఆమె నలభై అయిదేళ్ల వయసుదే నయినా అంత వయసున్నట్టు కనిపించలేదు. సన్నని వంకిల జుట్టు తీరుగా దువ్వుకుని వొంటిజడ వేసుకున్నది. గూలాబీ రంగు చీర, అదే రంగు జాకెట్టు వేసుకున్నది. నుదుటన చిన్న కుంకుమ బొట్టు ఆమెకు వివాహ మైనట్టుగా గుర్తైన మంగళసూత్రం నల్లపూసులు మెళ్ళోలేవు. సన్నవొంటిపేట గొలుసు పమిటచాటునుంచి మెరుస్తున్నది. అంత అందగత్తె కాకపోయినా ముఖం మాత్రం ఆకర్షణీయంగా వున్నది. శరిర కాంతి ఏ మాత్రం తగ్గలేదు.

శ్రీనివాసమూర్తి మెట్ల దిగి క్రిందికి వచ్చాడు. "ఎవరు కావాలండీ?" అని అడిగాడు.

"శ్రీనివాసమూర్తిగారు మీరేనా?" అని అంది. "అవును నేనే ఏం కావాలి మీకు?" అన్నాడు.

"నమస్తే. నా పేరు జానకి. గవర్నమెంటు కాలేజీలో లెక్చరర్‌గా ఈ ఊరు ట్రాన్సఫర్ అయి వచ్చాను. మీ ఇంట్లో ఒక పోర్షను ఖాళీగా వుందని తెలిసి వచ్చాను" అంది.

"మా ఇంట్లో ఒక పోర్షను ఖాళీగానే వుంది. కానీ అద్దెకు ఇచ్చే అలవాటు లేదే. అసలు మీకు ఎవరు చెప్పారు. మేము అద్దెకిస్తామని " అన్నాడు శ్రీనివాసమూర్తి.

ఆమె ఒక క్షణం తటపటాయించింది.

ట్రయిన్‌లో ఒకమ్మాయి పరిచయమైంది ఈ ఊరు వస్తున్నప్పుడు. ఈ ఊరు నాకు కొత్త కావటంవల్ల నా సమస్యలన్నీ ఆ అమ్మాయికి వివరించి చెప్పాను. ఆ అమ్మాయి నాకు ధైర్యం చెప్పి మీ ఎడ్రసు ఇచ్చి అద్దెకిచ్చే అలవాటు ఆయనకులేదు. అయినా మీరు వెళ్ళి అడిగిచూడండి తప్పక ఇస్తారు. అని అంది" జానకి ముగించింది.

"ఎవరో ముక్కు ముఖం తెలీని అమ్మాయి చెప్పటం మీరు వచ్చి అడగటం బాగుందండీ?" అన్నాడు శ్రీనివాసమూర్తి.

జానకి ముఖం కాస్త చిన్నబోయింది. "ఇస్తారేమోనని ఆశతో వచ్చాను. వొంటరిదాన్ని ఈ ఊరు నాకు కొత్త. ఈ ఊర్లో వర్కింగ్ వుమన్ హాస్టలు కూడ లేదు. ఇల్లు దొరకలేదు. ఎక్కడ వుండాలో ఏమిటో అర్థం కావటంలేదు" ఆమె కళ్లల్లో నీళ్ళు తిరిగాయి.

శ్రీనివాసమూర్తి ఆమె కళ్లల్లో నీళ్ళు చూడగానే మనసు కరిగింది." సరే అలవాటు లేకపోయినా ఒక పోర్షన్ ఇస్తాను. ఎక్కడైనా ఇల్లు దొరికేవరకూ వుండండి మీరు ఒక్కరేనా మీతో పాటు ఇంకెవరైనా వుంటారా?" అని అడిగాడు.

"చెప్పాను కదండీ నేను వొంటరిదాన్నని" అంది. వొంటరి తనంలోనే వున్న బాధ ఆమె ముఖంలో స్పష్టంగా కనుపించింది.

"సరే ఇల్లు చూపిస్తాను రండి" అంటూ తాళం తీసి బెడ్‌రూమ్ వంటగది, బాత్‌రూమ్ ఒక్కొక్కటే చూపించాడు. ఇల్లు చాల రోజులనుంచి ఖాళీగా వుండటంవల్ల దూళితోను, బూజుపట్టివుంది.

"మీరు సామాన్లు తీసుకురండి మీరు వచ్చేలోగా పనిపిల్లచేత ఇల్లు శుభ్రం చేయిస్తాను" అన్నాడు శ్రీనివాసమూర్తి.

"అద్దె విషయం చెప్పలేదు" అంది జానకి.

"మీకు తోచినంత ఇవ్వండి. మీకు తాత్కాలికంగానే కదా ఇచ్చేది" అన్నాడు.

ఆ రోజు మధ్యాహ్నమే జానకి ఆ పోర్షన్లో రిక్షాలో సామాన్లు తెచ్చుకుని చేరింది

* * *

"తను ఎం. ఎస్. పాసయ్యేసరికి తన తండ్రి రిటరయ్యాడు. తల్లితండ్రులకు తను ఎకైక సంతానం కావటంవల్ల చాలాకాలం తరువాత కలిగినందువల్ల తనకు చాల గారాబంగా పెంచారు. అదృష్టం కొద్ది తన తండ్రి రిటయిరైన రెండు నెలలకే తనకు లెక్చరర్ ఉద్యోగం దొరికింది. అప్పటినుంచీ తనే కుటుంబానికి ఆధారమైంది. తన పెళ్ళి గురించి తనతండ్రి చాలకాలం పట్టించుకోలేదు. ఆయన ప్రయత్నాలు ప్రారంభించేసరికే తనకు మూడు పదులు దాటిపోయినయి. ఆ తరువాత ఒకటి రెండు సంబంధాలు వచ్చినా తనతో బాటు తన బాధ్యతల్ని పంచుకోవటానికి, తన జీవితాన్ని తల్లిదండ్రులకు పంచి ఇవ్వటానికి ఎవరూ అంగికరించలేదు. ఒకవేళ మొదట్లో అంగికరించేనా తరువాత అనేక సమస్యలకు దారితీస్తాయని తనే నిరాకరించింది. తన తల్లి తండ్రులు ఈ లోకంనుంచి శలవు తీసుకుని తను వొంటరిగా మిగిలే సమయానికి తనకు వివాహం వయసుదాటి నాలుగో పదిలోకి అడుగుపెట్టింది. ఇప్పుడు ఆ కోరికా, ఆ వయసు రెండూ లేవు. కానీ ఇప్పుడు తనను పట్టి పీడిస్తున్న సమస్య వొంటరితనం బ్రతుకులో సూన్యం అపరి పూర్ణత. అసంతృప్తి.

జానకి తన ఆలోచనలనుంచి తేరుకునేసరికి సంధ్య చీకట్లు అలుముకున్నాయి. గదిలో లైటువేసి ఆ పూటకు వంట చేయటానికి వుపక్రమించింది.

జానకి ఆ వాటాలో చేరి వారంరోజులు గడిచినా శ్రీనివాసమూర్తి తను ఒక్కమాట కూడ మాట్లాడుకోలేదు. ఎప్పుడైనా మెట్ల దగ్గర ఎదురైతె ఒక చిన్న చిరునవ్వు నవ్వి తన దారిన తాను వెళ్ళిపోవటం తప్ప.

మరో వారం రోజులు మౌనంగా నిశ్శబ్దంగా గడిచిపోయాయి. ఆరోజు ఉదయం పనిపిల్ల వచ్చి జానికికి చెప్పింది. ఇంటిగల బాబుకు 'వొంట్లో బాగోలేదు. మూసిన కన్ను తెరవటంలేదు.

నిన్నటినుంచి అలాగే వున్నారు" అని.

జానకి చదువుతున్న పుస్తకం చేతిలోంచి జారిపడింది. అవును తను గమనించలేదు రెండు రోజుల నుంచి పక్క వాటాలో అలికిడిగాని, ఆయన బయటకు వెళ్లటంగాని తను చూడలేదు.

"వద్దు చిన్నపిల్లలు కంగారు పడతారు. ఇప్పుడు తగ్గింది కదా. రేపటినుంచి మీరుకూడ కాలేజీకి వెళ్లిపొండి. మీ సహాయానికి చాలథాంక్స్" అన్నాడు.

"రెండు రోజుల వరకు ఇద్దరికి కలిసి నేనే వంటచేస్తాను. అసలే నీరసంగా వుంది. మీరు చేతులు కాల్చుకోకండి" అంది.

"ఇప్పటికే మీకు చాల ఋణపడి వున్నాను ఇక ట్రబుల్ ఇవ్వదలుచుకోలేదు" అన్నాడు.

మీరు అలా మాట్లాడం నాకు చాలా బాధగా వుంది. నేనుఒంటరిదాన్ని మీకు సేవచెయ్యటంలో నాకెందువల్లో చాల సంతృప్తికరంగా వుంది" అంది.

శ్రీనివాసమూర్తి ఇకమాట్లాడలేదు. ఆ తరువాత వారంరోజులు జానకి ఇంట్లోనే ఆయన భోజనం.

* * * * *

ఆ సంఘటన తరువాత ఇద్దరిలోనూ మార్పు వచ్చింది. శ్రీనివాసమూర్తి ఆఫీసుకు వెళ్లేటైము, జానకి కాలేజీకి వెళ్లేటైము ఒకటే కావటంచేత బస్సుస్టాప్ వరకు ఇద్దరూ కలిసివెళ్లటం సాయంత్రం బస్సుస్టాపులో ఒకరికోసం ఒకరు ఎదురుచూడటం పరిపాటి అయింది. ఒక



తలుపులు త్రోసుకుని లోనికి వెళ్లింది. డబుల్‌కాట్ ఫోమ్‌బెడ్ మీద ఒక మూలగా పడుకుని వున్నాడు.

"మూర్తిగారూ ఎలా వుంది?" అంది అతని నుదిటిమీద చేయివేస్తూ, అతను మాట్లాడలేదు. నుదిటిమీది ఆమె చేయిని మాత్రం కదలకుండా పట్టుకున్నాడు

ఆ చేయి స్పర్శ అతనికి హాయిగా వున్నట్లుంది. నదిలో మునిగిపోతున్న వాడికి ఆధారం దొరికినట్లుగా వుంది. అయిదు నిమిషాలు తరువాత నెమ్మది అతనిచేయి విడిపించుకుని,'ఉండండి డాక్టరుకు ఫోను చేస్తాను' అంటూ లేచిపక్క ఇంట్లోంచి డాక్టర్‌కు ఫోనుచేసింది. అయిదు నిమిషాల్లో డాక్టరు వచ్చాడు. మూర్తిని పరీక్షించి ఇంజక్షనుచేసి ఏవో మందులు వ్రాసిఇచ్చాడు. జానకి తనే స్వయంగా వెళ్లిమందులు తెచ్చింది.

రెండు రోజులుగా కాలేజీకి శెలవుపెట్టి మూర్తిదగ్గరే వుండిపోయింది. అతను కొంచెం తేరుకున్న తరువాత "మీ అబ్బాయికి ఉత్తరం వ్రాయమంటారా?" అని అడిగింది.



ఆదర్శవంతమైన స్నేహితుల్లా అభిమానించుకో సాగారు.

ఇద్దరిలోనూ వొంటరితనంవల్ల కలిగిన నిశ్శబ్దం సూన్యం, అసంతృప్తి క్రమక్రమంగా దూరం కాసాగింది. వాళ్ల జీవితాల్లో ఆనందం ఒక విధమైన ఆరాటం ప్రారంభమైంది. అది ఎంతవరకూ వెళ్లిందంటే ఒకరి నొకరు చూడకుండా ఒకరోజుకూడ గడపలేని స్థితికి చేరుకున్నారు.

ఒక రోజు సాయంకాలం శ్రినివాసమూర్తి జానకి మేడమిద బాల్కనీలో ఎదురు ఎదురుగా కర్చిల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. జానకి సూడెంట్ గబగబా మెట్లెక్కుతూ మేడమిది కొచ్చింది. వస్తూనే "నమస్తే మేడమ్ మి ఎడ్రస్ కనుక్కోవటం చాల కష్టమైంది రేపు పుట్టినరోజు మీరు మిశ్రీవారు తప్పక అటెండ్‌కావాలి" అంది శ్రినివాసమూర్తికేసిచూస్తూ. ఆ అమ్మాయి ఇన్విటేషన్‌కార్డుఇచ్చి ఎంత వేగంగా వచ్చిందో అంత వేగంగా వెళ్లిపోయింది.

ఆ అమ్మాయి మాటలు ఇద్దరి మనస్సుల్లోను అలజడిరేపింది. ఆలోచనలు రేపాయి. క్షణకాలం ఇద్దరు మౌనంగా వుండిపోయారు.

"సారి! ఆ అమ్మాయి అలా అన్నందుకు నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను." అంది జానకి నొచ్చుకుంటూ. శ్రినివాసమూర్తి జానకి మాటలకు ఏ సమాధానం చెప్పలేదు. అప్పటికే చుట్టూ చిరుచీకట్లు అలుముకుంటున్నాయి. ఎదురుగావున్న సముద్రంలో నుంచి చందమామ క్రమంగా పైకిలేస్తున్నాడు. శ్రినివాసమూర్తి ఏదో నిశ్చయాని కొచ్చినట్టు లేచినిలుచున్నాడు. అతనితోపాటు జానకి కూడ లేచినిలుచుంది. శ్రినివాసమూర్తి ఆమె రెండు భుజాలు పట్టుకుని ఆమెకళ్లల్లోకి చూస్తూ "ఆ అమ్మాయి మాటనే మనం ఎందుకు నిజం చేయకూడదు" అన్నాడు. జానకి అతని చేష్టలకు మాటలకు తత్తరపాటు

జీవితమే

ఒక అనంతరాగం

చెందింది. అతని చేతుల్ని మృదువుగా వొదిలించుకొని దూరంగా జరిగింది.

"మూర్తిగారూ! మిరు తొందరపడుతున్నారేమో ఆలోచించండి. ఈ వయసులో పెళ్లంటె మనల్నిద్దర్ని లోకం హర్షిస్తుందా?" అంది

"లోకం గురించి మనం పెళ్లి చెసుకోవటంలేదు. ఇద్దరం జీవితాలు సూన్యంలోను, అసంతృప్తిలోను నిండిపోయి వున్నాయి. ఈ సమయంలో వొంటరితనం భరిచటం చాల కష్టం అది ఎంత భాదకరమైనదో మికూ తెలుసు. అసలు ఈ వయసులోనే స్త్రీ పురుషుల సహచర్యం ఒకరి కొకరికి అనివార్యం. ఇంతకాలం నేను ఏం పోగొట్టుకున్నానో నాకు మి సహచర్యం లభించిన తరువాత బాగా అర్ధమైంది. మి కిష్టమైతే చెప్పండి సింహాచలంవెళ్లి నిరాడంబరంగా పెళ్లిచేసుకుని దంపతులమై ఒకరి నొకరు తోడుగా సహజీవనం జీవితాంత శాశ్వతంగా నిలుపుకుందాం. నేను ఇది కాముక దృష్టితోగాని తొందరపాటుతోగాని చెప్పటంలేదు" అన్నాడు.

జానకి క్షణకాలం మౌనంగా వుండిపోయింది. "మిరు చెప్పిన దాని గురించి ఆలోచించి నా నిర్ణయాన్ని తెలియజేస్తాను.నాకు రేపటివరకు టైమివ్వండి" అంది.

* * *

వారంరోజుల తరువాత శ్రినివాసమూర్తికి జానకికి సంహాచలంలో వివాహం జరిగింది. ఇద్దరు కూడ పెళ్లికి బంధువుల నెవ్వరిని అహ్వానించలేదు. నలుగురైదుగురు ముఖ్యమైన స్నేహితలను మాత్రమే ఆహ్వానించారు. శ్రినివాసమూర్తి ఈ విషయాన్ని తెలియజేస్తూ తన కొడుక్కు కూతురుకు ఉత్తరాలు వ్రాశాడు. కానీ ఆఖరి క్షణంలో ఆ ప్రయత్నాన్ని విరమించుకుని ఉత్తరాలను పోస్టు చేయకుండా నిలిపివేసాడు.


పెళ్లయిన తరువాత ఇద్దరూ టాక్సిలోంచి దిగారు. దిగిదిగగానే ఇద్దరు ఇంటికేసి చూసి ఆశ్చర్యపోయారు. ఇల్లంతా పచ్చని తోరణాలతోను, రంగు రంగుల విద్యుద్దీపాలతోను అలంకరించి వుంది. ఇంటి ముందు "అమ్మా నాన్నలకు స్వాగతం" అని ఏడు రంగుల ఇంద్ర ధనుస్సులా బోర్డు వ్రేలాడుతోంది. ఇల్లంతా కొడుకు కోడలతోను కూతురు అల్లుడుతోను కళకళలాడుతోంది. హారతి పట్టుకుని కోడలు కూతురు ఎదురొచ్చారు. వారి వెనుక అల్లుడు కొడుకు చిరునవ్వుతూ నిలబడ్డారు. శ్రినివాసమూర్తి "మికు ఈ కబురు ఎలా తెలిసింది?" అన్నాడు ఆశ్చర్యంగా.


"మిరు వ్రాయకపోయినా అమ్మ మాకు అహ్వానాలు పంపింది. మిరు వ్రాసి పోస్టు చేయకుండా నిలిపి వేసిన ఉత్తరాలను కూడ పోస్టు చేసింది" అంది లక్ష్మి.

జానకి చిరునవ్వుతూ శ్రినివాసమూర్తి కళ్ళల్లోకి చూసింది. శ్రినివాసమూర్తి ఇక మాట్లాడలేదు. సిగ్గుపడుతున్నట్టు. చిన్నపిల్లల ముందు తనేదో తప్పు చేసినట్లు ఫీల్ కాసాగాడు.

లక్ష్మి తండ్రి అవస్తను గ్రహించింది. "నాన్న ఒక విధంగా మి పెళ్లికి ప్రేరణ కలిగించింది. పునాది వేసింది నేనే అని చెప్పాలి" అంది.

ఆ మాటలలోని అంతరార్ధం జానకికి భోదపడింది. కాని శ్రినివాసమూర్తికి భోదపడలేదు. తిరిగి లక్ష్మి అంది"నేను ఒక రోజున గుంటూరులో వున్న స్నేహితురాలి పెళ్లికి వొంటరిగా వెలుతుంటే అదే





ధ్యాన పద్ధతి



పరమాత్మ స్వరూపుడైన భగవంతుడు సర్వాంతర్యామి. అతనికి నామ రూపాలు గాని, రాగద్వేషాలు గాని, గుణదోషాలు గాని లేవు. నిర్గుణ పరబ్రహ్మ స్వరూపుడూ, నిరాకారుడూ అయిన ఆయనను మనస్సులో నిలిపి ధ్యానించడం శ్రమతో కూడినదే' ఒక లక్ష్యాన్ని గురిచేసి ధ్యానించడం కొంత సులభం. అందువల్లనే ఆయనను రూపకల్పన చేసి, ఆకర్షణీయమైన విగ్రహాలుగా మలిచి, అద్భుతంగా చిత్రించి లక్ష్యంగా ఉంచుకొని కూడా ధ్యానం చెయ్యడం జరుగుతున్నది.

ధ్యానానికి ప్రశాంతమైన వాతావరణం అవసరం. ఇంటిలో ఏకాంత ప్రదేశంలోని గదిలో నిశ్చల చిత్తంతో ఉండాలి. ఎట్టి శబ్దమూ వినబడకుండా ఉండేటట్లు తలుపు మూసికొనవలసి ఉంటుంది ఆసనం పయి వంగి కూర్చోక నిటారుగా కూర్చోవాలి నిర్గుణమైన బ్రహ్మను ధ్యానించేటప్పుడు ఎదుట ఏ విగ్రహంగాని, ఏ పటంగాని ఉండనక్కరలేదు. సర్వాంతర్యామి అగు ఆ పరమాత్మనే అంతర్ దృష్టితో చూస్తూ ఉండాలి. కన్నులు మూతపడి ఉండాలి. సగుణ స్వరూపాన్ని ధ్యానించేటప్పుడు -అనగా విగ్రహం ఎదుటగాని, చిత్రపటం ఎదుటగాని ఆసీనుడై ఉండేటప్పుడు దృష్టిని విగ్రహం యొక్క శిల్ప సౌందర్యంపై గాని, చిత్ర రచనా నైపుణ్యం పైనిగాని కేంద్రీకరించకూడదు. అలా చేస్తే మనస్సు చలించి, విగ్రహం చెక్కిన శిల్పిపైకి, చిత్రకారుని పైకి ప్రసరించే అవకాశం ఉంది. అంతేకాక దృష్టి ఆ సౌందర్యం పైనే నిలిచిపోతుంది. ఆభరణాల పయి మోజు గలవారికి ఆ విగ్రహానికి అలంకరించిన ఆభరణాల పైనే దృష్టి లగ్నమై ఉంటుంది. కాని, వాని హృదయాంతరంలో ఉన్న ఆత్మపయి ప్రసరించదు. అందువల్ల దృష్టిని విగ్రహ, చిత్రాల బాహ్య రూపంపై లగ్నం చేయకూడదు. ఇది మొదట్లో శ్రమసాధ్యంగా ఉంటుంది. కాని అభ్యాసం వల్ల క్రమ క్రమంగా సాధ్యమవుతుంది.

కొందరు ప్రార్థనతోనే తృప్తి పడతారు. మనస్సులోని సంకుచిత భావాలను కడిగివేసి, నిర్మలత్వం కలిగించి, ఉదార భావాలను అంకురింపజేయడానికి ప్రార్థన బాగా తోడ్పడుతుంది. ప్రార్థనానంతరం మనస్సు చలించవచ్చును. మనశ్చాంచల్యాన్ని అరికట్టుటకు ప్రార్థన కంటే ధ్యానమే ఉత్తమమైనది. ప్రార్థన ఉత్తమ గతి సాధనకు క్రింది మెట్టు. ధ్యానం పయి మెట్టు

ఇదివరకు చెప్పిన మార్గాలను అనుసరించి, అభ్యాసం చేసేవారికి ధ్యాననిష్ఠ కుదరగలదని చెప్పవచ్చును.

-బులుసు వేంకట రమణయ్య

కూఫీలో జానకిగారు అంటి ఇప్పటి అమ్మ పరిచయమైంది. ఆమె సంగతులు అన్నీ ఆవిడ ద్వారానే తెలుసుకున్నాను. ఆవిడ ఆత్మ సౌందర్యం, ఆదర్శ జీవితం నన్ను కిదిలించివేసాయి. మా గురించి మీరు తండ్రిగా చేసిన త్యాగం తలితండ్రులకోసం ఆమె చేసిన త్యాగం ఏమి తక్కువగాదు. ఈలాంటి అమ్మ నాకు వుంటే ఎంత బాగుండును అనుకుంటాను. తల్లి ముఖం కూడ తెలియని నాకు ఆమెలో తల్లి కనిపించింది. అందుకే ఎలాగయినా నాకు తల్లి కావాలని కోరుకున్నాను. మీరు మేం ఎంత చెప్పినా వినరు. ప్రేమ ఆకర్షణ అనేవి స్త్రీ పురుషుల మధ్య వాటికవే మొలకెత్తవు దానికి తగిన

జీవితమే ఒక అనంతరాగం

పరిసరాలు, పరిస్థితులు, సాన్నిహిత్యంవల్లనే ఏర్పడతాయి. అందుకోసమే నేను ఎవరైంది చెప్పకుండా మన ఇంటి ఎడ్రసు ఇచ్చి మీ దగ్గరకు పంపించాను. నా ఆశ నా ఆలోచన రెండూ నెరవేరాయి. నాకు ఒక అమ్మ దొరికింది. అందునా కోరుకున్న అమ్మ దొరికింది...." అంటూ క్షణకాలం ఆగి తిరిగి జానకికేసి తిరిగి అంది. "రైలులో ఎడ్రసు ఇచ్చి నిన్ను ఈ ఇంటికి పంపిన అమ్మాయిని గుర్తుపట్టావా? నన్ను నీ కూతురుగా స్వీకరిస్తావా?" అంది లక్ష్మి.

ఆ అమ్మాయి మాటలకు ఆత్మీయతకు జానకి కరిగిపోయింది లక్ష్మిని తన కౌగిలిలోకి తీసుకుని చిన్నపిల్లను ముద్దు పెట్టుకున్నట్టు ముద్దులాడింది.

తన అదృష్టానికి తనే మురిసిపోయింది. లేటుగా వచ్చి అదృష్టం తన తలుపులు తట్టినా అభిమానించే కూతురు కొడుకు కోడుళ్ళు మనమళ్ళు తనకు లభించారు. అంతా తనవారే ఎంతమందికి ఈ అదృష్టం లభిస్తుంది.

జానకి మురిసిపోయింది □

బోను

-కుమారి ఎ.వి.శేషారత్నం

కోర్టు ఆవరణలో చెట్టుక్రింద నిలబడి ఎదురు చూస్తున్నాడు సత్యం. కర్చీఫ్‌తో ముఖానికి పట్టిన చెమట తుడిచి, తిరుపతి రాజా వచ్చి రావడంతో నే చేతులు నలుపుకుంటూ – 'నా డబ్బులిప్పిస్తే.....' ఆగాడు.



'కాస్త ఆగవయ్యా ఇంటికొచ్చి తీసుకో – ఎక్కడబడితే అక్కడ చెయ్యిచాపకు – ప్రమాదం – ఇన్నాళ్ళబట్టి ఈ పని చేస్తున్నావు. ఇంకా ఎప్పుడు తెలిసొస్తుందయ్యా నీకు?'

'అవసరం తీరాక అలాగే మాట్లాడతాగు లెండి బాబూ! ఎంత అవసరంలో ఉంది అడిగానో అనుకోరుగా–నాలుక తెగేలా చెప్పాను కట్టు కథలు–'

'మహ కష్టపడ్డావులే– అబద్ధం చెప్పడం కూడ కష్టమే నంటావ్– సరే ఈ సారి మరో పార్టీని చూసుకుంటానులే.'

'అమ్మమ్మ అంతమాటంటే నేను, నా కుటుంబం ఏమయి పోవాలి బాబూ! ఏదో నోరు తిమ్మిరెక్కి వాగాను. సాయంత్రం కలుస్తాను తమరింటి దగ్గర–'

'పొద్దు పోయాక రా– లాయర్‌గారు స్కూటరెక్కేసారు–

ఆరోజు రాత్రి తిరుపతిరాజా ఇచ్చిన ఏభై రూంటిన దోపుకుంటూ– 'మొదట దెబ్బై అయిదుకు బేరం ఆడారు. ఏభై చేతిలో పెట్టారు. న్యాయం చచ్చిపోయింది. అబద్ధం సాక్ష్యం చెప్పున్నానని తెలిస్తే నా పీక ఎగిరిపోతుంది ఏక్షణానైనా'– గొణుక్కున్నాడు సత్యం.

'ఏమిటోయ్'–

'ఏం లేదు బాబూ మళ్ళీ ఎప్పుడు కనబడమంటారు?' 'ఇప్పుడప్పుడే వద్దులే– అవసరమైతే కబురంపుతాను. ఏ ఊరన్నా వెళ్ళాలంటే మాత్రం చెప్పి మరీ వెళ్ళు సత్యం?' అన్నాడు లాయరుగారు హుషారుగా–

'చిత్తం'–

అవతల పార్కు దగ్గర నాలుగు వేలన్నా కిట్టివుంటుంది. గురుడికి. జోరెక్కువగా ఉంది. ఏంటో? ఎంతో గొంతు చించుకుని ఎన్నో రకాలుగా నటిస్తూవస్తే ఇంతా చేసి ముష్టి ఏభై రూపాయిలు. పోనీ చచ్చినాడి పెళ్ళికి వచ్చిందే కట్నం–'

మందు పుచ్చుకున్నాక పూర్తిగా గుమ్మెక్కేసాడు సత్యం– 'కోర్టులో న్యాయదేవతకి కళ్ళు ఎందుకు కట్టేసారో అనుకునేవాడిని కొత్తలో– ఇప్పుడు తెలిసింది– ఆవిడకి చూపు అగపడదని. ఇంకానయం – చెవిటిది కూడ అయితే నాబోటి గాళ్ళ జీవితాలు వెళ్లేదెట్లా? లలలా.....ల'–ఈల వేసుకుంటూ సైకిలుమీద– జోరుగా వస్తున్నాడు రాత్రి బాగా పొద్దు పోయాక–

సగందూరం వచ్చేసరికి సైకిల్ ట్యూబ్ కాస్తా ఫట్‌మంది కీచుగా అరుస్తూ–

విసుగ్గా సైకిల్‌ను పేవ్‌మెంటు మీదికి లాక్కొచ్చాడు– మసక చీకట్లో ఆ పేవ్‌మెంటు మీద మూలుగు వినిపిస్తోంది. ఒక యువతి 'రక్తం మడుగులో కొట్టుకుంటోంది.

కళ్ళు నులుముకుని మరీ చూసాడు సత్యం–

ఆ యువతి సత్యాన్ని చూసి 'దాహం' అన్నట్టుగా సైగ చేసింది.

డాక్టరు దగ్గరకి తీసుకెళ్ళామన్నా వ్యవధిలేదు. దూరంగా ట్యూబ్‌లైటు వెలుతురు– పరిగెత్తుకుంటూ వెళ్ళేసరికి ఒకే ఒక్క కిళ్ళీకొట్టు తెరిచి వుంది.

షాక్‌తో నోటమాట రావడంలేదు సత్యానికి – కొట్లోని ఐస్ బాక్స్ తెరిచి తనే ఒ సోడా తీసుకుని పరుగెత్తాడు వేగంగా– అనుకోని చర్యకి కిళ్ళీకొట్టువాడు అయోమయంగా చూసి 'దొంగ దొంగ' అంటూ అరిచాడు. సత్యం వెంటబడ్డాడు. అతనికేకలకి మరో ఇద్దరు పరిగెత్తారు.

సత్యం శ్రమ ఫలించలేదు. సోడా కొట్టి ఆమెను లేవనెత్తి తాగిస్తూండగానే కళ్ళు మూసిందా యువతి

'యు ఆర్ అండర్ అరెస్ట్'– సినిమాలోలా పోలీసులు ప్రత్యక్ష మయారు.

సత్యం గొంతు పొడారిపోయింది. 'నేను..... నేను.....' మతి చెలించిన వాడిలా పరిగెత్తబోయాడు. కిళ్ళీకొట్టువాడు, మరో యిద్దరు ఎదురుగా వచ్చి పట్టుకున్నారు.

'రాస్కెల్ హత్య చేసి తప్పించుకు పోదామనుకుంటున్నావా? అతనెవరో వెంటనే చూసి ఫోన్ చెయ్యబట్టి రెడ్ హేండెడ్‌గా దొరికావు. పద–' జులుం చెలాయించింది టోపీ–

సత్యం గింజుకున్నాడు–

లబోదిబో మన్నాడు–

కాళ్ళు పట్టుకున్నాడు–

కానీ కటకటాలు తప్పలేదు. బెయిల్ కూడ దొరకలేదు.

* * *

'యువరానర్! ముద్దాయి హత్య చేస్తుండగా చూసిన ఆఖరిసాక్షి కిళ్ళీకొట్టు ఓనర్ రాములును ప్రవేశ పెట్టవలసిందిగా కోరుతున్నాను' లాయర్ తిరుపతిరాజు కంఠం గంభీరంగా ఉంది

రాములు వణుకుతున్నాడు.

'ఏం భయంలేదు. ముద్దాయి నిన్నేమీ చెయ్యలేడు'– లాయర్ ఓదార్చాడు రాముల్ని.

'దేవుని మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను అబద్ధం చెప్పను.' – బోనులో ఉన్నాడు రాములు.

రాములు మాటలు వింటూంటే భోరుమని ఏడ్చాడు సత్యం.

ఇవే మాటలు గత సంవత్సరం నుంచే తను ఆరుసార్లేనా చెప్పి ఉంటాడు. ఆ బోనెక్కితే మనిషి మారిపోతున్నాడు. ఆత్మ చచ్చిపోతుంది.

'ముద్దాయి నీకెలా పరిచయం ?'

'చచ్చిపోయింది చూసారా ఆ పిల్లను తీసుకుని నాలుగైదు సార్లు నా కొట్టు దగ్గరే సోడా తాగేవాడండి.'

'అబద్ధం'– గింజుకున్నాడు సత్యం–

'ఆర్డర్'– మందలించారు జడ్జిగారు.

'ఆడపిల్ల, ఇతను పకపకలాడుకునేవారండి. ఈమధ్య వారం రోజుల నుంచీ మాత్రం జంటగా అగపళ్ళేదండి. ఆ అమ్మాయి, ఇతను ఆ రోజు సోడాలు తాగాక చాలసేపు దెబ్బలాడుకున్నారండి. 'నీ అంతు చూస్తాను'– అన్నాడండి– వేళాకోళం అనుకున్నానండి. కానీ ఆళ్ళిద్దరూ కసింత దూరమైనా వెళ్లకముందే కెవ్వున కేక ఇనబడింది. పరిగెత్తుకు చూద్దునుకదా ఆ అమ్మాయి రక్తంలో కొట్టుకుంటోందండి. నన్నూ, ఆళ్ళిద్దరు మనుషుల్ని చూసి ఇతను పరిగెత్తబోయాడండి

'ఇంక నువ్వెళ్ళవచ్చు' – రాములు బోను దిగిపోయాడు.

'పచ్చి అబద్ధం' నాకతను తెలియనే తెలియదు. ఆ పిల్లని నేనెప్పుడూ చూళ్ళేదు.'

న్యాయదేవతకి మొరబెట్టుకున్నాడు సత్యం–

కిలకిల నవ్వినట్టు వినిపించింది సత్యానికి.

'నాకు నువ్వు కనిపించడం లేదు సత్యం – నీ మాటలు కూడ వినిపించడం లేదు.' అంటున్నట్టు భ్రమ–

'ఎంతమంది ఉసురో పోసుకున్నాను అబద్ధం సాక్ష్యాలు చెప్పి, నాకీ జన్మలోనే తగిలింది.' – బావురుమన్నాడు సత్యం– న్యాయస్థానం అతనికి యావజ్జీవ ఖైదు శిక్ష విధించాక పోలీసులు సత్యాన్ని వేన్ ఎక్కిస్తూంటే అప్రయత్నంగా అతను చెట్టు – తను ఎప్పుడూ నించునే చెట్టు వైపు చూసాడు.

లాయర్ తిరుపతిరాజు – రాములుతో చేతులు తిప్పుతూ ఏదో మాట్లాడుతున్నాడు. సత్యం మనసు చచ్చిపోయింది.

'ఒక యువతితో అక్రమ సంబంధం ఏర్పరచుకుని అవసరం తీరాక– ఆమెను పెళ్ళాడవలసి వస్తోందని నిర్దాక్షిణ్యంగా రోడ్డు మీద ఆవేశంతో కత్తితో హత్య చేసిన ముద్దాయి నేరం సాక్ష్యాధారాలతో ఋజువైనందున....' జడ్జిగారి తీర్పు పదే పదే వినిపిస్తోంది అతని చెవిలో –

'యావజ్జీవ ఖైదు –'హహ్హహ'– ఎన్నో గొంతులు కసిగా నవ్వుకున్నాయి.

'ఒరేయ్ సత్యం! నీ సాక్ష్యం మూలంగా నన్నురితీసారా?' – ఆ యువకుడు మీది మీది కొస్తున్నాడు.

'చెయ్యని దొంగతనాన్ని నాకంటగట్టి నా పరువు గంగలో కలిపావురా – ఆ అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నానురా' – సుబ్బరామయ్య కసిగా పళ్ళు కొరికాడు.

'నీ సాక్ష్యం వల్ల నా పిల్లల ఆస్తిని దాయాదులు కాకుల్లా ఎగరేసుకుపోయారురా'– రమణమ్మ ఏడుస్తోంది.

ఇంకా ఇంకా ఎందరో అభాగ్యులు పెద్ద సైన్యంలా వచ్చి పడుతున్నారు. గొంతు పట్టుకున్నారు.

సత్యానికి ఊపిరందడం లేదు.

'అయ్యయ్యో ఏమిటండి ఆ చెమటలు. ఏమయింది పీడకలేమన్నా వచ్చిందా?' – కుదిపి లేపింది కనకం.

నీరసంగా మూలిగాడు సత్యం–

'కాస్త మంచినీళ్ళు–' గొంతంతా ఎవరో నులిమినట్టు మంట పుడుతోంది. బహుశా నిద్దట్లో తనే....అమ్మో ఇదంతా కలా? ఇది నిజమైతే?ఎందుకవుతుంది? ఎందుకు కాకూడదు? ఆ లాయరు కర్కోటకుడు. ఇవాళ తనని ఉపయోగించుకుని డబ్బు చేసుకున్నట్టే అవసరమైతే తన పీకల మీదికి వచ్చినపుడూ చేస్తాడు.

ఆ బోనెక్కితే డబ్బు తప్ప మానవత్వం మర్చిపోతున్నాడుతను–

మర్నాడు ఎర్రబడ్డ కళ్ళతో, వాడిపోయిన మొహంతో నీరసంగా వచ్చిన సత్యాన్ని చూసి విస్తుపోయాడు లాయర్ తిరుపతిరాజు.

'నేను మాత్రం ఇకమీదట సాక్ష్యాలు చెప్పదలుచుకోలేదు బాబూ! రాళ్ళు కొట్టి అయినా బతుకుతాను గానీ ఆ రక్తపు కూడు నాకొద్దు. రంగబాబుగారి హత్య కేసులో సాక్ష్యం చెప్పమని మీరిచ్చిన రెండు వందలూ ఇవిగో–'

డబ్బు టేబుల్ మీద పెట్టి పిలుస్తున్నా వినిపించుకోకుండా నడచిపోతున్న వెనుతిరగని సత్యాన్ని చూసి నోరు తెరిచారు తిరుపతిరాజుగారు.

'పిరికివాడు'– సొరుగులో రెండు వందలూ భద్రం చేసి విసుక్కున్నాడాయన. □


LINTAS LR 62 2741 TL


కొత్త లిరిల్
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
లిరిల్ కొత్తదిగా మారింది!
నిలిచి గుబాళించే కొత్త సువాసనతో...
ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో!
NEW
Liril
THE FRESHNESS SOAP
Liril
కొత్త
లిరిల్
తాజాదనపు సబ్బు
మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

సీరియల్

శుశ్రుత నర్సింగ్ హోమ్

డాక్టర్ కె. రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

గది తలుపు తీసి రఘు వంక చూసి ఇక వెళ్ళిపో అన్నట్లు సైగ చేసింది రమణి.

ఒక్కవుదటున ఆమెను లోపలకు తోసి దడాలున తలుపు వేసాడతను. మూసిన గది తలుపుల మధ్య నుండి పెద్ద పెద్ద శబ్దాలు, మూలుగులు వినవస్తుంటే వీధి వాకిట్లో అలాగే నిలబడిపోయాడు రఘు అటూ ఇటూ చూచాడు. వీధిలో ఎవరూ లేరు వరండాలోకి వెళ్ళి బలంగా తలుపు తట్టాడు రఘు.

తలుపులు తెరవకపోగా లోపల నుండి బంద బూతులు తిట్టసాగాడతను! పక్క యింటిలో నుండి ఎవరో వొకతను వచ్చి–

ఎందుకయ్యా అలా తలుపు కొడతావు? మొగుడు పెళ్ళాలయినాక కంచపడతారు మీద పడతారు! నువ్వెందుకిక్కడ?' అని కసురుకున్నాడు.

రఘుకు మతిపోయింది. అక్కను అలా బాదుతున్న వ్యక్తి ఆమె భర్త! అక్క నిష్కారణంగా అన్ని తన్నులు తింటూ పల్లెత్తి మాట్లాడకుండా వున్నదెందుకు? అతను అక్కను అలా హింసిస్తూ వుంటె ఇంటికి వెళ్ళ బుద్ధి కాలేదు! కాని ఇరుగుపొరుగు ఇళ్ళలోని వాళ్ళు వచ్చి–

"నువ్విక్కడ వున్న కొద్దీ ఆమెకు తన్నులు ఎక్కువవుతాయి! పుండు మీద కారం జల్లుతూ ఇక్కడెందుకు నువ్వు." అని కోప్పడితే ఇంటికి వెళ్ళిపోయాడు.

కాని ఆ రాత్రి అతనికి నిద్రపట్టలేదు! తెల్లవారుతుండగా లేచి రమణి రూమ్‌కు వెళ్ళాడు రఘు. గది తలుపులు బార్లగా తెరిచి వున్నాయి! గదిలో వొక మూల పడి వున్నది రమణి ఆమె నోటి నుండి వస్తున్న మూలుగు విని చలించిపోయాడు రఘు. నరకయాతన అనుభవించిన జీవి ఆక్రందనలా వున్నదా మూలుగు!

అక్కా! అంటూ మెల్లగా ఎలిచాడు రఘు.

కళ్ళు తెరచి చూచింది రమణి అంత బాధలోను గుర్తించినట్లు ఆమె కళ్ళలో ఏదో వెలుగు!

ఆమె వంటి మీద బట్టలన్నీ చినిగి పీలికలయి వున్నాయి. చేతుల మీద, ముఖం మీద వాతలు, బొప్పికట్టి వున్నాయి. తల చిట్లి రక్తం కారి జుట్టంతా అట్టకట్టి వుంది. ఆమెను హాస్పటల్‌కు తీసుకుని వెళ్ళాడు రఘు! ఆమె పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుందని డాక్టర్లంతా విపరీతంగా శ్రమ పడ్డారు. సబ్‌డ్యూరల్ హెమరేజ్‌కి తోడు పొట్టలో విపరీతంగా రక్తస్రావం జరుగు-తున్నదని ఆపరేషన్ చేస్తే తట్టుకోలేదని, చేస్తే తప్పకుండా బల్ల మీదే మరణిస్తుందనీ ఎటూ తేల్చుకోలేక కొట్టుమిట్టాడుతుంటె ఆ సాయంత్రానికి రమణి మరణించింది.

పోస్ట్‌మార్టమ్‌లో సబ్‌డ్యూరల్ హెమరేజ్ లివర్, స్ప్లీన్ పగిలి పొట్టలో రక్తస్రావం జరిగి రమణి మరణించిందని తేలింది! అప్పుడు అందరకూ ఆమె గత చరిత్ర కూడా తెలిసి వచ్చింది.

రమణి భర్త వెంకటయ్య ఆమె మేనమామ! చదువూ సంస్కారం లేనివాడు చిన్నప్పుడే అతనికిచ్చి వివాహం చేసారు వివాహం అయాక వ్యాపారం చేసి డబ్బు సంపాదించుకొస్తానని బర్మాన్ వెళ్ళాడు. అతను ఆ దేశంలో పదిహేనేళ్ళు వున్నాడు ఈ లోపల రమణి వొకో క్లాసూ చదువుతూ యం. బి. బి యస్ పాసయి కాలేజీలో ట్యూటర్‌గా చేరింది

వ్యాపారం చేసాడో డబ్బు సంపాదించాడో తెలియదు గాని వెంకటయ్య బర్మాన్ నుండి తిరిగి వచ్చేప్పటికి సప్తవ్యసనాలూ అలవడ్డాయి! ఎలుగ్గొడ్డు రూపం, తోడేలు బుద్ధి, నక్క జిత్తులూ, పెద్దపులిలా రమణిని నంజుకు తినేవాడతను. జీతం వచ్చిన రోజున ఇంటికి వచ్చి రమణిని గొడ్డును బాదినట్లు బాది వున్న డబ్బు కాస్తా పట్టుకెళ్ళేవాడు. మళ్ళీ ఆ డబ్బయిపోగానే తిరిగి వచ్చి ఆమెను చిత్రహింసలు పాలుచేసి అమ్మటానికో కుదవపెట్టటానికో ఏది దొరికితే అది పట్టుకొని వెళ్ళిపోయేవాడు!

రమణి గుంటూరు మెడికల్ కాలేజీకి బదిలీ అయాక కూడా అలాగే వొకటి రెండు మారులు వచ్చి అందినంత మటుకు డబ్బు చేజిక్కించుకుని వెళ్లాడు.

ఎగ్జిబిషన్ పనుల్లో పడి రమణి అర్ధరాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో గంగ వెర్రులెత్తిపోయాడతను. రమణి వెంబడి వచ్చిన రఘును చూచి కోపం పెల్లుబికిందతనికి. ఆ కోపంలో ఆ రాత్రి అతను తన్నిన తన్నులకు రమణి మరణించింది!

పరమ బాధామయమైన తన వ్యక్తిగత జీవితాన్ని మర్చిపోవటానికి రమణి కాలేజీలో అలా నవ్వుతూ నవ్విస్తూ జోక్స్ వేస్తూ గడిపివేసేది. విషాన్ని లోపల వుంచుకున్న సుగర్ కోటెడ్‌పిల్‌లా బాధల్ని లోపలుంచుకుని పైకి నవ్వుతూ వుండేది. ఆమె నవ్వు ముఖం వెనుక అంత భయంకర విషాదగాథ వుందని తెలిసికొని అంతా నిర్ఘాంత పోయారు!

అందర్నీకి షాక్ తిన్నవాడు రఘు. అతడామెను సొంత సోదరికన్నా ఎక్కువగా ప్రేమించాడు! ఆమె తన కళ్ళ ఎదురుగా చిత్రహింసల పాలయి దుర్మరణం చెందటం అతన్ని బాగా కదిలించి వేసింది! తర్వాత ఎన్నో రోజులకు గాని అతను మామూలు మనిషి కాలేకపోయాడు!

రమణి సంగతి గుర్తుకొచ్చిన రఘు కనులు అర్ద్రములయాయి!

జరిగినకథ -13: ఇందువదన ఆప్తమిత్రుడు చంద్రహాస్ గుంటూరులోని రవిగారి శ్రుశుత నర్సింగ్ హోమ్‌లో చేరాడని తెలిసి అతనిని చూడడానికి గుంటూరు వస్తుంది ఇందువదన. చంద్ర, రాకేష్ ఇందువదన పేరు కలవరించడం విన్న రవి మనసు కల్లోలం చెందుతుంది అమెరికా నుండి వచ్చిన తన క్లాసుమేటు మంజు ఇందుకి పెద్దమ్మ కూతురని తెలుసుకుంటాడు రవి. ఇందుపై అభిమానం పెరిగింది మంజు, రవి సన్నిహితంగా ఉండటం చూచిన ఇందు మనసు వ్యాకులం చెందుతుంది. ...వి జ్వర తీవ్రత చూస్తే మంజుకి భయంవేసింది మెడిసిన్ ప్రొఫెసర్ ...రావు వచ్చి రవిని చూసినా అతని పరిస్థితి మెరుగవలేదు. సావిత్రమ్మ ...కుంది. ఆమె మంజు, రవిల వివాహం జరిపిస్తామని చెపుతుంది. ఇందు ...వవాత వెళుతున్నానని చెప్పినప్పుడు ఆమె మనసు తీవ్రంగా ...పడిందని తెల్సుకుంటాడు చంద్ర

అతని కుడి చేతిని తన చేతిలోకి తీసుకొని మృదువుగా నొక్కుతూ "బి బ్రేవ్ రఘూ! నువ్వు వెనకటి రఘువి కావాలి! అప్పటి వరకు నేను అమెరికా తిరిగి వెళ్ళను" అంది మంజు.

మంజు మాటలకు అప్రయత్నంగా నవ్వాడు రఘు. అతను ఏదో చెప్పబోయాడు గాని డ్రకియాట మీ వలన మాట తొస్సుబోయింది! డ్రకియాట మీ గొట్టం మీద వేలుంచి మాట్లాడబోయాడు గాని మంజు వద్దని వారించింది.

చంద్రవని చాలా బాగావున్నది. రెండుపూటలా భోంచేయమని చెప్పింది మంజు. రాకేష్ తలకున్న బాండేజి పూడదీయించి అక్కడక్కడా వున్న కుట్లు తీసి వేయించింది.

"మేడమ్! మీరు పర్మిషన్ ఇస్తే వెళ్తాను" అన్నాడు రాకేష్.

"యుకెన్ గో మిస్టర్ రాకేష్!"

"థాంక్యూ మేడమ్" అని అతనంటుంటే వచ్చేసింది మంజు కన్సల్టింగ్ రూమ్‌కు.

పోపి చూసుకుని ఇంటికి వెళ్ళే సరికి పది అయింది. గబగబా భోంచేసి రవి గదిలోకి వచ్చి కూర్చుంది మంజు. రవి పరిస్థితి బాగున్నది. ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. జ్వరం లేదు! మల్లికను వెళ్ళి పడుకోమని మంచంపక్కన సోఫాలో కూర్చున్నది మంజు.

గంట గడిచే సరికి నిద్రమత్తుతో తూగసాగింది మంజు!

రవి గొంతు నుండి వెలువడుతున్న ధ్వనులకు మెలకువ వచ్చింది.

"ఇందూ! నిన్ను రమ్మన్నానే గాని నర్సింగ్ హోమ్ గొడవలో పడి నీతో మాట్లాడ లేక పోయాను." ఉలికి పడింది మంజు.

రవి ఇందును కలువరిస్తున్నాడు!

"ఇందూ! అమ్మమ్మ మాటలు పట్టించుకోవద్దు! ప్లీజ్!"

రవి మాటలు మంజు గుండెలో సమ్మెట పోట్లలా తగిలాయి.

"ఇందూ! హైదరాబాద్‌లో నీతో పరిచయం అయిందగ్గర్నుంచి నా మనసు నా స్వాధీనంలో లేదు! నా మనసులో సుడులు తిరిగే భావ ప్రకంపనలకు తట్టుకో లేక పోతున్నాను! ఇన్నాళ్ళూ ఏ అమ్మాయిని చూచినా ప్రతిస్పందించని నా హృదయం నీ కోసమై ఆక్రందిస్తున్నది! నీ ప్రేమ పిచ్చిలో పడిన నా మనసును సరయిన మార్గంలో పెట్టే బాధ్యత నీదే!"

మంజుకు ముచ్చెమటలు పోసాయి! రవి మనసు నిండా వున్నది ఇందు- తన చెల్లెలు ఇందు-తనంటే ప్రాణాలు విడిచే ఇందు తన ప్రాణమైన రవి మనసును దోచుకున్నది!

పొద్దున సావిత్రమ్మగారి మాటలు విన్న ఇందు మనసు విరిగి పోయి వుంటుంది! అక్క దారికి అడ్డు రావడం యిష్టం లేక భగ్నహృదయైన ఇందూ అర్థాంతరంగా విజయవాడ వెళ్ళిపోయింది!


రవికి జబ్బు నయమై స్పృహవస్తే అతను తప్పక ఇందును వివాహమాడతాడు! మరి ఇందు ఎందుకు ఇలా వెళ్ళిపోయింది?

నర్సింగ్ హోమ్ లోనూ ఇంట్లోను తను ఎంత సమర్థ వంతంగా పనులు చేయించింది చూసింది ఇందు! తనకన్న అక్క మంజు అయితే రవికి మంచి జోడీ అవుతుందనుకున్నదా? లేక రవి తనను అంతగా ప్రేమిస్తున్నాడని తెలిసికో లేక వెళ్ళిపోయిందా?

రవి తనను ప్రేమిస్తున్నాడని ఇందుకు తెలుసు! అక్క దారికి అడ్డుతొలగటానికే వెళ్ళిపోయింది ఇందు!

ఇప్పుడేది దారి? తానిక్కడే వుంటే ఇందు రవిని తప్పుకుని తిరుగుతుంది! చిగురించ వలసిన వారి ప్రేమలత ఎండి మాడిపోతుంది!

సావిత్రమ్మ గారు రవి మెడలు వంచి అతను తనను వివాహ మాడేట్లు చేయవచ్చు! ఇందుకు దూరమై తపించే రవి కృతజ్ఞతా భావంతో తనను వివాహ మాడినా ఆడవచ్చు! కాని తను రవి నుండి కోరుకునేది ప్రేమగాని కృతజ్ఞతా భావం కాదు! ఏరకంగా ఆలోచించినా తానిక్కడ వుండటం భావ్యం గాదు!





kiron/apco/85 gl

శుశ్రుత నర్సింగ్‌హోమ్

వీలున్నంత త్వరలో ఇక్కడ నుండి తప్పుకోవాలి! కాని ఇంట్లో రవి, నర్సింగ్ హోమ్‌లో రఘు తీవ్ర అస్వస్థత నుండి కోలుకుంటున్నారు. వాళ్ళిద్దరూ పరిపూర్ణ ఆరోగ్య వంతులయే వరకు వుండి తన దారిన తను అమెరికా వెళ్ళిపోవడం మంచిది.

తన కర్తవ్యం ఏమిటో నిర్ణయించు కున్నాక అప్రయత్నంగా మంజు కనుల వెంట జలజల నీరు ధారగా కారింది! ఎంతో సేపు అలా కన్నీరు కార్చాక ఆమె మనసు తేలిక పడినట్లు అనిపించింది.

తెల్లవారు జామున డెలివరి కేసు వస్తే నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళింది మంజు. డెలివరి అయే సరికి తెల్లవారి పోయింది.

ఆమె యింటికని బయల్దేరే సరికి రఘు లేచి వాకిట్లోకి వచ్చి నిలబడ్డాడు. ట్రకియాస్టమి ట్యూబ్‌కు చూపుడు వేలు అడ్డం పెట్టుకుని "గుడ్‌మార్నింగ్ మంజూ!" అన్నాడు.

"గుడ్‌మార్నింగ్ రఘూ! ఎలా వుంది? నీరసంగా లేదూ?"

"నీరసంగా వుంది గాని ఇక పరవాలేదను కుంటాను! నీకు మాత్రం ఇక ట్రబుల్ ఇవ్వను"

"ఇవాళ ఫోంచేయరాదా?"

"అలాగే మంజూ!"

"మంజూ ! నువ్వా!" అన్నాడతను!

సమాధానంగా తలూపింది మంజు.

"ఇన్నాళ్ళుగా నువ్వు ఇక్కడే వున్నావా!"

"వున్నాను రవీ!"

"అలాగా! అమ్మమ్మకెలా వుంది?"

"బగా నయమయింది! లేచి నెమ్మదిగా తిరుగుతున్నది!"

"హాస్పటల్‌లో రఘు వుండాలి! వాడెలాగ వున్నాడో ?"


"బాగున్నాడు! నిన్ను చూడటానికి వస్తానంటే నేనే వద్దన్నాను! కొంచెం నీరసంగా వున్నాడంతే!"


"నర్సింగ్‌హోమ్ చూస్తూ బాగా శ్రమపడి వుంటావు మంజూ ! ఐకెన్ నొన్లీ సే థాంక్యూ!"

"పరవాలేదు రవీ! ఎక్కడ వున్నా చేసే పని వొకటే గదా! అమెరికాలో చేసే పని ఇండియాలో చేసానంతే!"

"మరి!......" అతను ఎవరి గురించి అరా అడగాలనుకుంటున్నాడో మంజుకు తెలుసు. కాని అతనితో ఇందు విషయం ఏమని చెప్పాలో తోచలేదామెకు."

మల్లిక పాలు, బ్రెడ్ తెచ్చి అతని ముందుంచితే నెమ్మదిగా రొట్టి కొరుక్కు తింటూ మల్లిక వంక చూశాడు రవి.





"ఇవాళ చూసి రేపు ట్రకియాటమి ట్యూబ్ లాగివేస్తాను"

" ప్లీజ్ డుసో!"

మంజు రవి వాళ్ళింటి వైపుగా వెళుతుంటే మళ్ళి కేకవేసాడు రఘు,

"మంజూ! నేను నీకూడా వచ్చి రవిని చూస్తాను?"

"వద్దు రఘూ! నువ్వు చాలా నీరసంగా వున్నావు! అదిగాక రవి బాగా రికవరయాడు! ఇక అతని గూర్చి దిగులు పడవలసినదేమి లేదు"

"అలాగా!" అంటూ తన రూమ్‌కు వెళ్ళిపోయాడు రఘు.

ఇంటికి వెళ్ళిన మంజును సావిత్రమ్మ "ఏమ్మా! రాత్రిం బవళ్ళు నర్సింగ్ హోమ్ పని చూస్తూ ఎలా అయిపోయావో? వేళకు భోజనమైనా చేస్తున్నావో లేదో!" అంటూ అప్యాయంగా పలుకరించింది!

"ఏం పరవాలేదండి! వైద్య వృత్తిలో వున్న వాళ్ళం ఎక్కడ వున్నా వొకటే! మా శరీరాలు రాటుదేలిపోతాయి! వేళపాళా చూచుకోవటానికి ఎటు దిరిగి వీలుండదు!" అంటూండగా మల్లిక వచ్చి,

"డాక్టరుగారు కళ్ళు తెరిచి చూస్తున్నారు! మీరొకసారి రండి" అంది. ఆమె కంఠ స్వరంలో ఎంత దాచుకుందామన్నా ఆనందం దాగలేదు!

మంజు గదిలోకి వెళ్ళేసరికి అతను రెండు కనులు తెరిచి చూస్తున్నాడు.

"నర్సింగ్‌హోమ్ దగ్గరకు వచ్చి వీరయ్య గొడవ చేస్తుంటే మల్లికను ఇంటి దగ్గర వుండమన్నాను' నీకు జబ్బు చేసిన దగ్గర్నుండి ఆ అమ్మాయి రాత్రింబవళ్ళు నీకు సేవ చేసింది."

"హలో మంజూ ! అరె రవి! లేచి కూర్చున్నావే! అక్కడ నర్సింగ్‌హోమ్‌లో రఘు కూర్చుని వున్నాడు" అంటూ లోపలకు వచ్చారు ప్రొఫెసర్ రామారావుగారు.

"సార్! మీకందరకూ శ్రమ యిచ్చాను!" అన్నాడు రవి.

"నా సంగతి కేమిగాని యు ఆర్ ధరోలీ ఇన్‌డెబ్టెడెటు మంజు. రఘు మాత్రం' కేవలం మంజు సమయస్ఫూర్తితో ట్రకియాటమి చేయడంతో బతికాడు. హి వోస్ హిస్ లైఫ్ టు మంజు!"

"అలాగా! పాపం వాడు చాలా దురదృష్టవంతుడు. లిల్లీ ఎవరినో పెండ్లి చేసుకున్నదని విని ఆత్మహత్య చేసుకోబోయాడు."

"నీకు తర్వాత జరిగిన విషయాలు తెలియవు! లిల్లీ రాత్రి మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకుంది."

"అరే! ఆమెకేమి కష్టం కలిగింది?"

"లిల్లీ తన అందంతో మగాళ్ళను ఆకర్షించడమే ఎరుగును. డబ్బు కోసం

శుశ్రుత నర్సింగ్‌హోమ్

కోటీశ్వరుడిని పెండ్లాడినా అతనితో కాపురం చేయటానికి ఇష్టపడలేదు లిల్లీ! పరాకాష్ట చెందిన నార్సిస్టిక్ మెంటాలిటీ ఆమెది. వళ్ళు మండిన భర్త ఆమె ముఖాన ఏసిడ్ పోసాడు. ఆస్పత్రిలో జేర్చి వైద్యం చేయించుకుంటూ క్రమంగా కోలుకోసాగింది నిన్న డ్రెసింగ్‌లు విప్పినప్పుడు ఎదురుగా వున్న అద్దంలో తన ముఖం చూచుకుంది వికృతంగా వున్న తన ముఖం చూసి లిల్లీ విపరీతమైన మానసిక వ్యధకు లోనయింది

ఇన్నాళ్ళు తన రూపాన్ని చూచి తానే మోహించి మగపురుగును దరి చేరనిచ్చేది కాదు! ఇక ఇప్పుడు పురుగు కూడా తన ముఖం మీద వాలటానికి సందేహిస్తుంది అనుకుంటూ కన్నీరు కార్చింది.

రాత్రి అందర్ని నిద్ర పోనిచ్చి మేడ మీద నుండి దూకింది తెల్లవారి చూస్తే లిల్లీ కింద రక్తం మడుగులో చచ్చి పడి వున్నది!

ఇప్పుడు చెప్పు రవి! ఎవరు దురదృష్టవంతులో!"

లిల్లీ అలా ఆత్మహత్య చేసుకుందంటే నమ్మడం కష్టం సార్!"

"పోన్లే రవి! పొద్దున్నే పాడు కబుర్లెందుకు! వస్తా! ఎలా వున్నావో చూద్దామని ఇలా వచ్చాను! రఘుకు మాత్రం లిల్లీ చావు కబురు చెప్పకండి! అతను తట్టుకోలేడు!

అలాగే అన్నట్లు తలూపింది మంజు.

* * * * *

చంద్ర, రాకేష్ నర్సింగ్‌హోమ్ నుండి డిస్చార్జి అయి వెళ్ళిపోయారు రవి, రఘు ఇద్దరూ రెండు రోజులలోనే బాగా కోలుకున్నారు!

మంజు శుశ్రుత నర్సింగ్‌హోమ్ కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుని తనలో తనే నవ్వుకోసాగింది. తానేక్షణాన ఈ నర్సింగ్‌హోమ్‌లో అడుగు పెట్టిందో? ఎంతో మంది రోగులు రకరకాల బాధలతో వ్యధలతో ఇక్కడ జేరి అందరూ సంతోషంగా తిరిగి వెళ్ళారు! మనసులో బాధలు మిగిలింది డాక్టర్లయిన రవి, రఘు, మంజులకే!

ఇక వీలున్నంత త్వరలో అమెరికా వెళ్ళి పోవాలి అనుకుంది మంజు. ఇంటి దగ్గర సావిత్రమ్మగారి పోరు ఎక్కువవుతున్నది! ఆమెకు వత్తాసు పలుకుతున్నది తల్లి!

రఘుకు ట్రాకియాటమీ ట్యూబ్ తీసి వేసింది. రెండు రోజులలోనే గాయం దాదాపు మానిపోయి మామూలుగా మాట్లాడగలిగాడు రఘు! ఆ మర్రోజే ఇంటికి వెళ్ళాడు గూడాను.

తన చేతులతో రకరకాల పిండి వంటలు వండి రవిని, మంజును కూడా యింటికి పిలిచి వంట యింటిలో రఘుతో పాటు వాళ్ళిద్దరకూ కొసరి వడ్డిస్తూ విందు భోజనం పెట్టింది నరసమ్మగారు!

రవికి నీరసం తగ్గి నర్సింగ్‌హోమ్‌కు రాగలుగుతున్నాడు. సావిత్రమ్మగారు మళ్ళీ ఇంటి అజమాయిషీ చూసుకుంటుండటంతో భూదేవి, మంజు తమ యింటికి వెళ్ళిపోయారు!

నాలుగురోజులాగి "రవీ! నాకింక ఆట్టే శెలవులు లేవు! అమెరికా తిరుగు ప్రయాణానికి టికెట్ బుక్ చేసుకున్నాను. సరిగా నెల రోజులకు పాన్ ఆమ్ విమానంలో టికెట్ రిజర్వయింది.

ఈ నెల రోజులూ ఉత్తరదేశం వెళ్ళి ఆగ్రా, కాశ్మీరు చూచి వద్దామనుకుంటున్నాను." అంది మంజు.

"అలాగే మంజూ ! నా మూలాన నీ వెకేషన్ అంతా పాడు చేసాను. అలాగే వెళ్ళు" అన్నాడు రవి.

ఉత్తరదేశం వెళుతున్నానని చెప్పటానికి వెళ్ళింది రఘు వాళ్ళింటికి మంజు ఆమెను చూడగానే బావురుమని ఏడ్చింది నరసమ్మగారు.

"రాత్రి గవర్నమెంటు ఆస్పత్రికి వెళ్ళాడమ్మా! తిరిగి వచ్చిం దగ్గర్నుండి పచ్చి మంచినీళ్ళు తాగలేదు! అలా పడి వున్నాడు. పిలిస్తే పలకడు. వాడు భోం చేయకుండా నేనెలా భోం చేసేది? ఇద్దరం పస్తుపడుకున్నాం!

విషయం తెలియక యీ ముసలి ప్రాణం గిలగిల లాడిపోతున్నది!" అని చెప్పిందామె అడగ్గా అడగ్గా!

మంజు క్షణం సేపు ఆలోచించింది. తర్వాత రఘు గదిలోకి వెళ్ళింది.

"రఘూ!" అతని భుజాన్ని కుదుపుతూ పిలిచింది లేచి కూర్చున్నాడు రఘు. అతని ముఖం కన్నీటి చారికలతో మరకలు కట్టింది. జుట్టు చిందర వందరగా వుంది.

"ఏమిటి రఘూ! ఏడవటం ఆడవాళ్ళ సొత్తనుకున్నాను!"

"మంజూ ! లిల్లీ చనిపోయింది, లేదు హత్య చేయబడింది!"

"తెలుసు రఘు! సైకోపదిక్ పర్సనాలిటీ ఆమెది! ఆమెను అర్థం చేసుకుని ఆరాధించే నిన్ను కాదని కోటీశ్వరుడు శివరావును వివాహం చేసుకోవటంలోనే తప్పటడుగు వేసింది! అందుకామె చాలా దారుణమైన శిక్ష అనుభవించింది! కాదనను!"

"మంజూ ! ఆస్పత్రికి వెళితే లిల్లీ గుర్తు కొస్తున్నది. మనసు వికలమై పోతున్నది. నేను మళ్ళా మామూలుగా నా డ్యూటీ నిర్వర్తించగలనా? ఆపరేషన్ థియేటర్ తలచుకుంటే ఆమె జ్ఞాపకాలు వెంటాడక మానవు! ఏం చేయాలి?"

"రఘూ! నా శెలవు ఇంకా నెల రోజులుంది. ఆగ్రా, కాశ్మీర్ చూచి వద్దామని మనసులో వుంది. కాని ఒంటరిగా వెళ్ళాలంటే ఏదో బెరుకుగా వున్నది.

నాతో పాటు నార్త్ టూర్‌కి రారాదా?"

"అలాగే మంజూ ! కొన్నాళ్ళు గుంటూరు వదలి వెళ్ళడమే అన్నివిధాలా శ్రేయస్కరం అనిపిస్తుంది."

★ ★ ★ ★ ★

మంజు, రఘు ఆగ్రా వెళ్ళిపోయారు రవి నీరసం కొంత వరకు తగ్గి నర్సింగ్‌హోమ్‌కు వచ్చి కూర్చోగలుగుతున్నాడు ఆపరేషన్ కేసులు వున్నప్పుడు అతని కొలీగ్ రాధాకృష్ణ వచ్చి చేసి వెళుతున్నాడు.

మల్లిక నర్సింగ్‌హోమ్‌లో వుంటూ సరోజ చెప్పిన పని చేస్తూ నర్స్‌గా తర్ఫీదు పొందుతున్నది.

నీరసం, ఇందు కనపడకుండా వెళ్ళిపోయిందన్న ఆలోచన అతన్ని బాధ పెడుతున్నాయి. ఒకరోజు మధ్యాహ్నం వో పి అయిపోయి విరామం దొరికినప్పుడు ఇందు పని చేసే కాలేజీకి ఫోన్ చేసాడు. ఫోన్ రిసీవ్ చేసుకున్న క్లార్కుతో ఇందును పిలవమని చెప్పాడు.


"ఇప్పుడే పిలుచుకు వస్తాను" అంటూ వెళ్ళినతను అయిదు నిముషాలున్నాక వచ్చి "ఇందువదనగారు లేరు" అని చెప్పాడు.

"ఎక్కడకు వెళ్ళారు?" అంటే "ఏమో సార్! నాకేం తెలుస్తుంది! స్టాఫ్ రూమ్‌లో ఎవరూ ఆమె ఎక్కడకు వెళ్ళింది చెప్పలేదు" అన్నాడు.

ఆ తర్వాత అతను ఎన్ని మార్లు ఫోన్ చేసినా ఇందు గురించి ఇన్ఫర్మేషన్ దొరకలేదు!

(ఇంకా ఉంది)





ఆంతర్యం

— సుస్మితా రమణమూర్తి

కాలింగ్ బెల్ అదే పనిగా మ్రోగుతుంటటంతో మురళి చదువుతున్న పుస్తకాన్ని టేబులు మీద పడేసి విసుగ్గా– ఎవరూ" అంటూ తలుపు తీశాడు

ఎదురుగుండా ఓ ముసలాయన్ని – పాతికేళ్ళ యువకుణ్ని చూసి – 'ఎవరు కావాలండి" అంటూ అడిగాడు

'ఎప్పుడో చిన్నప్పుడు చూశాను బాగా పెద్దవాడివై పోయావు బాబూ! నీవు మా పద్మనాభం అబ్బాయివే కదూ" అంటూ ముసలాయన ఆప్యాయంగా పలకరించేసరికి మురళి ఆశ్చర్యపోతూ – లోపలికి రండి' అంటూ ఆహ్వానించాడు వారిని

నాన్నగారు స్నానం చేస్తున్నారండి! పది నిముషాల్లో పూజ అదీ కానిచ్చేసి వస్తారు అందాకా అలా కూర్చోండి అంటూ కుర్చీలు చూపించాడు తను

అలాగే బాబూ! వీడు మా అబ్బాయి శ్రీధర్ నేనెవరో నీకు గుర్తు లేదనుకుంటాను? నా పేరు చలపతి మీ నాన్నగారు నేను ఆ రోజుల్లో ఒకేసారి ఉద్యోగాల్లో చేరాం ట్రాన్స్‌ఫర్ల ప్రవాహంలో కొట్టుకుపోయి రిటైర్మెంట్ తర్వాతగాని మనూరికి చేరుకోలేకపోయాను చలపతి కూర్చుంటూ చెప్పాడు

అప్పటికీ చలపతిని గతంలో చూసినట్టు గుర్తు రాలేదు మురళికి

మా శ్రీధర్ బి ఇ ఎలక్ట్రికల్ పాసయ్యాడు బాబూ! నేవీలో టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుకి ఇంటర్వ్యూ వచ్చింది మీ నాన్నగారెప్పుడో నాకు రాసినట్టు గుర్తు నీవు కూడా నేవీలోనే పనిచేస్తున్నావు కదూ" చలపతి

నేవీలో చాలా డిపార్ట్‌మెంట్సున్నాయ్ మి వాడికెందులో ఇంటర్వ్యూ వచ్చింది? మురళి

చలపతి చెప్పాడు

అలాగా! నేనూ అక్కడే పన్జేస్తున్నాను. వచ్చే వారంలో ఇంటర్వ్యూలు వున్నాయ్ పది పదిహేను రోజుల్లో అప్పాయింట్‌మెంట్ జరిగిపోతుంది "

"నమస్కారమండీ! ఇంటర్వ్యూ బాగా చేయగలన్న నమ్మకం నాకు బాగా వున్నప్పటికీ మిమ్మల్ని కలిస్తే మంచిదన్న అబిప్రాయంతో నాన్నగారు నన్నిలా తీసుకువచ్చారు మి కథలు చాలా చదివాను ఈ మధ్యేమైనా క్రొత్త కథలు రాశారా? ప్రచురణకు స్వీకరించిన కథలేమైనా వున్నాయా?" శ్రీధర్ నోరు విప్పాడు

మురళి చురుగ్గా చూశాడు శ్రీధర్‌ని – పరిచయం లేకున్నా అంత కలుపుగోలుగా మాట్లాడేస్తున్నాడేమిటి?– అంటూ స్వగతంలో ఆశ్చర్యపోతూ

"ఓ రెండు కథలు రావాల్సినవి వున్నాయండి ఓ ప్రారంభ సంచికకు కథ పంపమంటే పంపాను ఆఫీసు తరఫున రేడియో ప్రోగ్రాం సెట్ చేస్తున్నాను కబుర్లు చెప్పే వాళ్ళేగాని – కలం పట్టుకోగల సత్తా మా ఆఫీసులో ఎవరికి లేదు అన్నీ నేనే చూసుకోవాలి మురళి

మి ఆఫీసర్ కథలు రాసేవాళ్ళని బాగా లైక్ చేస్తారట కదా? మా వాడికి కూడా కథలు రాసే అలవాటుంది శ్రీహరి – అన్న కలం పేరుతో పాతిక కథలు అచ్చయ్యాయ్ ఓ నాలుగు కథలకి బహుమతులు కూడా వచ్చాయ్ కార్టూనిస్టు కూడా సంగీతంలో కూడా ప్రవేశం వుంది మా వాడు పాడిన కొన్ని లలితగీతాలు రేడియోలో వచ్చాయ్ ముఖ్యంగా మా వాడికి స్టేజి నాటకాలంటే తెగ పిచ్చి వీడ్రాసిన నాటకాలు కొన్ని సమాజాలవాళ్ళు ప్రదర్శించారు కూడా '

కొడుకు ప్రతిభ గురించి చలపతి అలా చెప్పుకుపోతుంటే – శ్రీధర్ అదోలా ఫీలై – మా నాన్నగారి తత్వమే ఇంతండీ' గోరంతల్ని కొండంతలు చేసి చెబుతుంటారు కొన్ని కథలకి బహుమతులు వచ్చినంత మాత్రాన – ఆకాశవాణి ద్వారా కొన్ని నాటికలు – పాటలు ప్రసారాలైనంత మాత్రాన నేనేమీ పెద్ద రచయితను కాదు బహుమతులు రాని వాళ్ళంతా నాకంటే చిన్నవాళ్ళూ కాదు ' అంటూ అడ్డుపడ్డాడు

యూ ఆర్ వెరి కరెక్ట్! కొన్ని వందల కథలు రాసి కూడా బహుమతులు రాని రచయితలు చాలామంది వున్నారు మీరన్నట్లు వారు మంచి కథకులు కారని అనలేం! బహుమతులు రావడం కథలు ఎంపిక చేసేవారి అభిరుచుల మిద ఆదారపడి వుంటుంది మన అభిరుచి – వారి అభిరుచి యాదృచ్ఛికంగా కలిస్తే బహుమతి వస్తుంది సో పూర్తిగా అదృష్టం మిదే ఆధారపడి వుంటుంది మురళి

"అవునండీ!" శ్రీధర్.

ఏంట్రా మురళీ! ప్రొద్దునే ఇంట్లో సాహిత్య సభ పెట్టేసినట్లున్నావ్? పద్మనాభం లోపలినుంచి

తల్లి

కన్ను పాప కన్న మిన్న
కన్నపాప తల్లికి
కన్నపాప సుఖముకన్న
మిన్న లేదు తల్లికి!

వెన్నపూస వంటి మనసు
ఎన్ని చూడ తల్లిది
సన్నజాజి వంటి తెలుపు
కన్న తల్లి హృదయము!

తన్ను తాను కాల్చుకొనును
కన్న పాప కోసమై
ఎన్ని బాధలైన ఓర్చు
కన్నతల్లి కల్పవల్లి!

పాప విడిచి బ్రతుకుటన్న
చావు సమము తల్లికి
పాప కొరకు చావైనా
జీవితమే తల్లికి!

— మేకా సుధాకరరావు

'అంతర్యం'

వస్తూ నవ్వుతూ అన్నాడు

'ఏమిట్రా, విశేషం!? . ఎప్పుడూ పిలిస్తేగాని రానివాడివి మి వాడితో కలిసి మరి వచ్చావ్!? ..." చలపతిని, శ్రీధర్‌ని చూసి ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏముంది? రిటైరైనా 'కృష్ణా, రామా' అంటూ నీ లా కూర్చోలేని ఫరిస్థితి కదా నాది మి వాడిలా ఇంటర్ యింతర్వాత డిప్లొమో చేసి – ఏదైనా ఉద్యోగంలో చేరిపోయి వుంటే బాగుండేది. డిగ్రీ చదువో డిగ్రీ చదువో – అంటూ బి ఇ. వెలగొపెట్టాడు. ఉద్యోగాల వేటలో వీడితో బాటు నేనూ తిరుగుతున్నాను " అంటూ శ్రీధర్ విషయం క్లుప్తంగా వివరించి చెప్పాడు చలపతి.

విషయం విన్న పద్మనాభం మురళి వేపు తన దృష్టిని సారించాడు ఈ వ్యవహారం సానుకూలపర్చే బాధ్యత నీదే – అన్న భావం ఉట్టిపడేలా.

"మా ఆఫీసర్‌కి సాహిత్యమంటే కాస్త పిచ్చి వుండటం వల్ల – నేను ఇంటర్వ్యూకి వెళ్ళినప్పుడు సెలక్షన్ బోర్డులో తనూ ఒక మెంబర్ కావడం వల్ల రికమండేషన్ లేకున్నా నాకు సునాయాసంగా ఉద్యోగం వచ్చింది ప్రస్తుతం మా ఆఫీసర్ ఆఫీసు పనిమిద హెడ్డాఫీసుకి వెళ్ళారు. వారొచ్చేలోగా మి వాడి ఇంటర్వ్యూ అయిపోతుంది మిగతా ఆఫీసర్లకు కథల్రాసే వాళ్ళంటే మంచి అభిప్రాయంలేదు. ఆఫీసు సమయంలో కథల్రాసుకుంటారన్న చెడు అభిప్రాయం వుంది మా ఆఫీసరే గనక వుంటే పనిగట్టుకుని మన దగ్గరకు వచ్చినందుకు వీళ్ళ పనీ జరిగేది – మనకు మాటా దక్కేది "

మురళి తన అసహాయ స్థితిని – పరిస్థిని వివరించి చెప్పాడు

ఎంతో నమ్మకం పెట్టుకుని వచ్చిన తండ్రీ కొడుకులకు ఆశాభంగమైంది

'అలాగంటే ఎలారా? ఆ రోజుల్లో వీడి మావయ్యగారి మూలంగా ఇద్దరం ఒకేసారి ఉద్యోగాల్లో చేరగలిగాం అయిదారేళ్ళ నుంచి పన్జేస్తున్న వాడివై వుండి కూడా మి ఆఫీసర్ లేడని తప్పుకుంటే ఎలా? మరొకరి ద్వారా పని జరిగేటట్లు చూడాలిగాని." పద్మనాభం

"మీరన్నట్లు మిగతా ఆఫీసర్లతో పరిచయం వున్నప్పటికి ఇలాంటి వ్యవహారంలో నేనెప్పుడూ తల దూర్చలేదు మీరింతగా చెబుతున్నారు కాబట్టి కాదనలేను. స్సరే శ్రీధర్‌గారూ! మీరు ధైర్యంగా ఇంటర్వ్యూకి వెళ్ళి బాగా చేయండి ఉద్యోగం మీకు తప్పకుండా వచ్చేలా ప్రయత్నిస్తాను. ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకోండి. ఇంటర్వ్యూలో పొరపాటున కూడా మీరు రయితనని – కార్టూనిస్టనని – సింగర్‌నని పరిచయం చేసుకోకండి ఇప్పటి ఆఫీసర్లకి రచయితలంటే మంచి అభిప్రాయం లేదని గుర్తుంచుకోండి." మురళి

"అలాగేనండీ! బాగా ప్రిపేరయ్యాను ఇంటర్వ్యూ బాగా చేస్తాను." శ్రీధర్

"నీవు చెప్పినట్లే మా వాడు చేస్తాడు బాబూ! నీ మాట సాయం వుంటే మా వాడికి ఉద్యోగం వస్తుందన్న నమ్మకం నాకుంది. ఎవరికైనా ఏదైనా ముడుపు కట్టాల్సొచ్చినా ఓ అయిదువేల దాకా కట్టగలను. ఉద్యోగం మాత్రం వచ్చేలా చూడు " చలపతి అర్థింపుగా

'అలాంటి అవసరం లేదులెండి. మీరు ధైర్యంగా వుండండి. నేను చెప్పినట్లు మి వాడు చేస్తే చాలు, మి కోసం ఈ విషయంలో మరో ఆఫీసర్‌తో మాట్లాడి మి వాడికి ఉద్యోగం వచ్చేట్లు చేస్తాను." మురళి

'చాలా సంతోషం బాబూ! నీకు చాలా శ్రమిస్తున్నాను. ఏమీ అనుకోకు మా అవసరం అలాంటిది " నొచ్చుకుంటూ చలపతి.

"ఇట్సాల్ రైట్! మా ఫాదరొకటి మీరొకటీ కాదు నాకు ధైర్యంగా వుండండి నేను బయటకు వెళ్ళిపోతున్నందుకు క్షమించండి మరో అరగంటలో సాహితీ సభొకటుంది నాకు వెళ్ళకపోతే బాగుండదు. నాన్నగారూ మీరు మాట్లాడుతూండండి. నేను బయటకు వెళుతున్నాను. మళ్ళీ కలుస్తానండీ! శ్రీధర్ విష్ యూ ఆల్ ద బెస్ట్!" అంటూ మురళి బయటకు

అందుకు కావలసిందల్లా, నిశ్చింతగా ఉండే మనసు, నియమితమైన ఆహారం!



అవును, పాపకు స్తన్యపానం చేయించడానికి యోగ్యంగా అవడానికోసం కావల్సింది సూటిగా చెప్పాలంటే అది. వీలైనంత వరకు ప్రశాంతమైన మనస్సుతో ఉండండి. మరి మీరు తీసుకునే ఆహారంలో ఎటువంటి పదార్థాలుండాలంటే, దాంతో మీ శరీరంలో, పాపకోసం ఎక్కువగా పాలు పడేలా ఉండాలి.

భీతి-చింతా రెండు ఒక్కటే

చింత అన్నది మీకే కాదు, మీ పాపకి కూడా హానికరం కావచ్చు. చింతించడం వలన మీలో ఉదాసీనత, ఆవేదన, అస్వస్థతగా ఉండనిపించడం—అంతేకాదు మీలోని పాలు ఎండిపోవచ్చు.

మీకే గనక ఆరోగ్య విషయంలో ఏదైనా సమస్య గనక వుంటే, దిగులుపడి చతికిలబడి పోవద్దు. కొంచెం ధైర్యంగా మెలగండి. మీ డాక్టరు దగ్గరికి వెళ్ళి మీ సమస్య ఏమిటో చెప్పండి. ఆయన మీ సమస్యని తప్పకుండా అర్థం చేసుకుంటారు. ఎందువల్లనంటే ఆయన మీ డాక్టరు గనక—ఆయనపైన పూర్తిగా నమ్మకాన్ని ఉంచవచ్చును.

పుష్టికరమైన ఆహారాన్ని తీసుకోవడం మొదలెట్టండి

పుష్టికరమైన ఆహారాన్ని గూర్చి తెలుసుకోవడానికి గ్రంథాలేవీ చదవనూ అక్కర్లేదు. కేలరీ ధార్టులు చూడనూ అక్కర్లేదు. మీ పాపయొక్క వృద్ధి వికాసాల కోసం ఎక్కువగా ప్రోటీన్లు కావాలనుకుందాం. ప్రోటీన్లు శరీర నిర్మాణం చేసే ద్రవ్యం, అవి పాలు, కోడిగ్రుడ్లు, మాంసం వీటిలో వుంటాయి. మరైతే మీరు ప్రోటీన్లు సమృద్ధిగా వున్న పదార్థాలను తినాలి మీకు అటువంటి పదార్థాలలో ఎంత ఎక్కువలో ప్రోటీన్లు లభిస్తే, మీ పాపకు మీ పాలలోంచి అంత ఎక్కువగా ప్రోటీన్లు లభ్యమవుతాయి మరి ఒక్క విషయం గుర్తుంచుకోండి మీ ఆహారంలో కార్బోహైడ్రేట్లు అవసరమైన దాని కన్న ఎక్కువగా ఉండకూడదు ఎందుకంటే అందువల్ల మీ పాల యొక్క ప్రమాణంపై దాని గుణాలపైనా దుష్ప్రభావం పడవచ్చు. ఆ రకమైన జాగ్రత్త, అటువంటి చిన్నదైన, సూటియైన ఉపాయాలు మీ పాపకు సరియైన ప్రకారంగా స్తన్యపానం చేయించడానికి సహాయకరంగా ఉంటాయి.

అయితే దైవవశాత్తు మీ ఆరోగ్యం విషయంలో పెద్ద సమస్య గనక వస్తే, అటువంటి పరిస్థితిలో చాలా బాగా ఆలోచించి, మీ పాపకు ఎటువంటి ఆహారం యివ్వాలంటే మరి తల్లిపాల తర్వాత అన్నిటికన్న ఉత్తమంగా ఎంచబడుతూన్న దాన్ని.

స్ప్రే డ్రయిడ్ అమూల్ స్ప్రే

అమూల్‌స్ప్రే, పుష్టినిచ్చే దృష్టితో చూస్తే మహత్తరంగా సంతులితమైన ఆహారం. ఎందుకంటే దీన్లో చాలా ఎక్కువైన తీరులో ప్రోటీన్లు, దాంతోబాటే, తేలికగా అరగగలిగే కార్బోహైడ్రేట్లు, సరియైన సంతులిత రూపంలో అత్యావశ్యమైన విటమిన్లూ, ఖనిజ పదార్థాలు ఉన్నాయి. ఇది అంతకు ముందే మరగబెట్టిన నీటిలో టక్కున కరిగిపోతుంది. మొదటిగానే పేస్టులా తయారు చేయవలసిన అవసరం ఉండదు.

పొదుపు

అమూల్‌స్ప్రే. డబ్బాలలో దొరికే శిశుఆహారాలన్నిటికన్న పొదుపైనది. ఎందుకంటే యిది ఆధునికమైన పాల సంఘం యొక్క ఉత్పాదన—"శ్వేత విప్లవం" తీసుకురావడంలో అందరికన్న ముందడుగు వేసారు.

జాగ్రత్త పడటం

పాప ఆహారానికి ఉపయోగించే అన్ని వస్తువుల్నీ సీసానీ, ఎప్పుడూ ఆరోగ్యకరంగా బాగా శుభ్రంగా కడిగి నీటిలో మరగబెట్టాలి పాప ఆహారాన్ని తయారు చేయడానికి కూడా మరిగిన నీటినే వాడండి పాప సరియైన పోషణకోసం డబ్బాపైన యివ్వబడిన అమూల్‌స్ప్రే మోతాదుల ప్రకారమే ఖచ్చితంగా పాప ఆహారాన్ని తయారు చెయ్యండి

ఉచితం! అమూల్ బేబీ పుస్తకంలో

ఉపయోగకరమైన విషయాలు యీ అధ్యాయాల్లో ఉన్నాయి అవి గర్భధారణ, ప్రసవానికి ముందర జాగ్రత్త, ప్రసవము, తల్లిపాలు, ఇతర ఆహారములు, మిశ్రమ ఆహారమును అలవాటు చేయుట, పిల్లవాని దినచర్య పిల్లవాని అభివృద్ధి జబ్బులను అరికట్టుట, ప్రథమ చికిత్స, సాధారణ రోగములు, జబ్బుతోనున్న పిల్లవాని సంరక్షణ, జ్ఞాపకముంచుకోవలసిన విషయములు ఈ పుస్తకం తెలుగు, ఇంగ్లీషు, హిందీ, తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ భాషల్లో దొరుకుతుంది దానికోసం పోస్ట్ బాక్స్ 10124, బొంబాయి 400 001 అడ్రసుకు మీ పేరూ, పూర్తి అడ్రసు యిస్తూ రూ 1 25 స్టాంపుల్ని పంపండి




అమూల్‌స్ప్రే

తల్లిపాల తరవాతనే ఇది

అమ్మకం చేయించువారు
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001, గుజరాత్

ASP/AS TEL7/83



వెళ్ళిపోయాడు.

* * *

బాబూ, శ్రీధర్! ఓసారి మురళిగారింటికి వెళ్ళి రాకూడదూ? వివరాలేవైనా తెలుస్తాయి కదా? ఇంటర్వ్యూ జరిగి నెల రోజులు కావస్తోంది కూడాను!" శ్రీధర్ బయటకు వెళ్ళిపోబోతూంటే చలపతి కొడుక్కి సలహా పారేసాడు.

"వారిని కలియకుండా ఇంటర్వ్యూకి వెళ్ళి వుంటే బావుండేది. ఇంత జరిగింతర్వాత మళ్ళీ వారి ముఖం చూడ్డం అనవసరం!" శ్రీధర్ చికాగ్గా.

"ఏం జరిగింది!? ...." ఆశ్చర్యంగా చలపతి.

"మనం అనుకోనిది – ఎదరు చూడందే జరిగింది. ఇంటర్వ్యూ బాగా చేసినా అయిదు వేకెన్సీలున్నా నాకు

'అంతర్యం'

ఉద్యోగం రాలేదు."

"మురళి అంత నమ్మకంగా చెప్పాడే!? ... వాళ్ళాఫీసరు ఇంటర్వ్యూ జరిగే రోజుకి రాలేదేమో? ఇంటర్వ్యూ బోర్డులో వారే గన్క వుండి వుంటే నీకు ఉద్యోగం వచ్చేదేమో? పాపం మురళి శ్రమ తీసుకుని మరో ఆఫీసర్ ద్వారా ప్రయత్నం చేసినా రాలేదంటే మన దురదృష్టం!" బాధగా చలపతి.

"ఉద్యోగం రాకపోవడం మన దురదృష్టం కాదు నాన్నా! ఆ మురళిని కలియడం వల్లే ఇలా అయింది. తనను కలియకుండా – తను చెప్పినట్లు చేయకుండా వుండి వుంటే ఇలా జరిగుండేది కాదు. ఇంటర్వ్యూకి ముందు మురళి సెక్షనాఫీసరు సెలక్షన్ బోర్డులో వున్నారో లేదో తెల్సుకున్నా బావుండేది.

ఒకవేళ ఆ ఆఫీసర్ లేకుంటే – మెరిట్‌కి ప్రాధాన్యంలేని రోజులివి. గన్క – మరొకరి ద్వారా ప్రయత్నించినా బావుండేది. మీ మీదున్న నమ్మకంతో గ్రుడ్డిగా ఆ మురళిగాడి వలలో పడిపోయాను."

"మురళేం చెయ్యగలడ్రా? వాళ్ళాఫీసరు ఊర్లో లేడుగా? ..."

"అక్కడే పొరబడ్డాం నాన్నా మనం! మురళి ఆఫీసర్ ఇంటర్వ్యూకి రెండు రోజులు ముందుగానే ఆఫీసు పని ముగించుకుని ఇక్కడికి వచ్చేశారు. అలా వచ్చేస్తారన్న విషయం మురళికి తెలియందేమీ కాదు. వారుండరని – తనేమీ చేయలేనని – మరో ఆఫీసర్‌తో చెప్తానని – రచయితగా నన్ను నేను పరిచయం చేసుకోవద్దని గట్టిగా నొక్కి చెప్పడంలోని వాడి 'అంతర్యం' ఇప్పుడు నాకు పూర్తిగా అర్థమైంది."

"అసలు జరిగిందేమిటో చెప్పరా! అర్థమై చావటంలేదు."

"మురళి డిప్లొమో ఇంజినీర్. టెక్నికల్ అసిస్టెంట్ పోస్టుకి ఆ అర్హత చాలు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌నైనా నాకు ఉద్యోగం రాలేదు."

"ఎందుకిలా జరిగింది?"

"మంచి ఉద్యోగం వస్తే గ్రాడ్యుయేట్లు బయటకు పోతారని వాళ్ళ ఆఫీసర్ చెవిలో ఇల్లు కట్టుకుని పోరాడు మురళి."


"మనల్ని ధైర్యంగా వుండమని – నిన్ను ఇంటర్వ్యూ బాగా చేయమని ఉద్యోగం వచ్చేలా చేస్తానని ఎంతో నమ్మకంగా చెప్పికూడా మురళి ఎందుకిలా చేశాడు!?..."


"తానింత వరకూ ఏకైక రచయితగా ఆ ఆఫీసులో వెలిగిపోతున్నాడుగా? నాలాంటివాళ్ళు ఆ సెక్షన్‌లో వుంటే తనకున్న పరపతి – గౌరవం తగ్గుముఖం పడ్తాయేమోనన్న భయం! వందలకొద్దీ కథలు రాసినా తనకింత వరకూ – ఏ కథకూ బహుమతి రాలేదన్న అసూయ!"

"నిజంగానా!?? ..."

"అవున్నాన్నా! నాకున్న అర్హతల ముందు మురళి దిష్టిబొమ్మై పోతాడన్న భయమే – ఆ సెక్షన్లో నే చేరితే వాడి హోదాకు భంగం వాటిల్లుతుందన్న బెంగ – అసూయతోనే నా దారికి అడ్డు వచ్చాడా రాస్కెల్!" అంటూ శ్రీధర్ కోపంగా బయటకు వెళ్ళిపోయాడు.

చలపతి జరిగింది తెల్సుకుని దిగ్భ్రమతో శ్రీధర్ వెళ్తున్న వేపు చూస్తుండిపోయాడు. □





ఈ సర్టిఫికెటు ఎలా కొనాలి ?
అంతకంటే సులభమైన పని మరొకటి లేదు.
మీ దగ్గరలో ఉన్న పోస్టాఫీసుకి వెళ్ళి మీ పుట్టినతేది, మీ వివరాలు ఇస్తూ (రుజువులేమీ అక్కరలేదు) అక్కడ దరఖాస్తుని పూర్తిచేస్తే వెంటనే ఈ సర్టిఫికేటు లభిస్తుంది ఐతే మీరు 18-45 సం॥రాల మధ్య వయస్కులై ఉండాలి

అటు జీవితానికి భీమా
ఇటు సంసారానికి పొదుపు.

ఈ సర్టిఫికేటు కొన్నవారు చల్లగా ఉండే పది సంవత్సరాలలో మీ పొదుపు మూడురెట్లు పెరుగుతుంది 500 రూ॥నుంచి 5000 రూపాయల వరకు సర్టిఫికెట్లు కొనుక్కోవచ్చు.

వివరాలకు :
మీ దగ్గరలో నున్న పోస్టాఫీసు, మీ జిల్లాకలెక్టరు కార్యాలయంలోని స్పెషల్ ఆఫీసర్లు, మీ దగ్గరలో నున్న జాతీయ పొదుపు వారి ఏజెంట్లు, మీ జిల్లాలోని పొదుపు పథక అధికారి-వీరిలో ఎవరినైనా సంప్రదించండి.

కమీషనర్
స్మాల్ సేవింగ్స్
H. No. 3.6.237/2
హిమాయత్ నగర్
హైదరాబాదు. 29

జాతీయ పొదుపు సంస్థ

పొదుపు నేర్చుకో ముందర - ఖర్చుకెందుకు తొందర

KPA/CSS.W.3



సీరియల్
మల్లిక

(గత సంచిక తరువాయి)

తెల్లారింది. హాస్పిటల్లో కలకలం మొదలయ్యింది. పేషెంట్లు నిద్ర లేచి, కాలకృత్యాలు తీర్చుకుని బ్రేక్‌ఫాస్ట్ కోసం ఎదురు చూస్తున్నారు కిచన్ పనివాళ్ళు హీటెడ్ ట్రక్స్‌లో బ్రేక్‌ఫాస్ట్ పెట్టుకుని, ప్రతి అంతస్థుకి వెళ్ళి ఫుడ్ ట్రేలు ఒక్కొక్కళ్ళకి అందజేస్తున్నారు. నర్సులు ట్రాలీ తోసుకుంటూ రూము రూముకి వెళ్ళి పేషెంట్లకి మందులు ఇస్తున్నారు

మొదటి అంతస్తులో, ఎమర్జెన్సీ రూం లాబీలో మల్లిక, జిమ్, ఫిలిప్ అలాగే కూర్చుని వున్నారు. మల్లిక కిటికీ నుండి బైటికి చూస్తోంది. ఫాగ్ కాస్త తగ్గినా ఇంకా మబ్బు మబ్బుగానే వుంది వాతావరణం

ఎనిమిది గంటల ప్రాంతంలో డాక్టర్ స్టీవెన్‌సన్ వచ్చాడు.

అతని ముఖం చూడగానే ఏదో జరిగిందని తెలుస్తూనే వుంది.

గబుక్కున లేచింది మల్లిక.

"డాక్టర్' భార్గవ్ ..' మల్లిక మాట పూర్తి చెయ్యకుండానే అందుకున్నాడు డాక్టర్,

'అనుకోని కాంప్లికేషన్లు ఎదురయ్యాయి మిసెస్ రామ్! మరికొన్ని టెస్టులు చెయ్యాలి. ఇవి కొంచెం క్లిష్టమైనవి మీ పర్మిషన్ కావాలి "

మల్లిక ముఖం పాలిపోయింది "మీరు చెయాల్సినదంతా చెయ్యండి. దేనికైనా సంతకం పెడతాను. నా భర్తను రక్షించండి ఎంత ఖర్చయినా సరే!' గబగబా అతనిచ్చిన పేపర్ మీద సంతకం పెట్టింది.

డాక్టర్ వెళ్ళగానే ఫిలిప్ కోప్పడ్డాడు. 'చదవకుండానే సంతకం ఎందుకు పెట్టావ్? వీళ్ళు డబ్బుకోసం అనవసరమైన టెస్టులు చేసినా చేస్తారు "

"చదివినా మనకర్థమౌతుందా ఫిలిప్? మళ్ళీ ఆ టైం వేస్టు కూడా ఎందుకు? టైం మించకముందే భార్గవ్‌కి అవసరమైన సహాయం అందటం ముఖ్యం!"

జరిగినకథ–20 : మల్లిక, భార్గవ్ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు వారి జీవితం సాఫీగా జరిగిపోతున్నా పిల్లలు మాత్రం కలుగలేదు వెడ్డింగ్ యానివర్సిరి నాడు భార్గవ్ తప్పతాగి ఇంటికి రాకుండా జిమ్ అపార్ట్‌మెంటులో పడి ఉండటంతో మల్లికకి మనస్సంతా శూన్యంగా అయ్యింది పిల్లలు లేకపోవడమే దీనికంతా కారణం అనుకుంటుందామె తను భార్గవ్‌కి దూరంగా వెళ్ళిపోతే అతను పిల్లల కోసం మళ్ళీ పెళ్ళి చేసుకుంటాడని అనుకుంటుంది. ఆ ఉద్దేశ్యంతోనే నెలరోజులు చికాగోలో గడిపి వస్తానని భార్గవ్‌కి చెప్పి వెళ్ళిపోతుంది. చికాగోకి వెళ్ళి మల్లికని తన వెంట న్యూయార్కు తీసుకు వచ్చేసాడు భార్గవ్. మల్లిక తను ప్రెగ్నెంట్ అని భార్గవ్‌కి చెప్పాలనుకుంటున్న సమయంలోనే అతనికి కారు యాక్సిడెంట్‌లో స్పృహ తప్పింది యాక్సిడెంట్ విషయం తెలుసుకున్న మల్లిక హాస్పటల్‌కి వెళుతుంది. అక్కడ భార్గవ్ తలకట్టుతో కళ్ళు మూసుకుని నిస్సహాయంగా పడి ఉన్నాడు ఫిలిప్, జిమ్ మల్లికకు సహాయార్థం హాస్పటల్ వచ్చారు.

ఫిలిప్ మాట్లాడలేదు.

రెండు గంటల తర్వాత డాక్టర్ స్టీవెన్‌సన్ ఇంకొక మనిషితో తిరిగొచ్చే వరకూ పెద్దగా మాట్లాడలేదు

డాక్టర్ స్టీవెన్‌సన్ తన వెంటనున్న వ్యక్తిని పరిచయం చేశాడు.

"ఈయన డాక్టర్ లారెన్స్. ఈ దేశంలోని టాప్ న్యూరో సర్జెన్స్‌లో ఒకరు!"

ఇప్పుడు న్యూరో సర్జెన్ ఎందుకొచ్చినట్లు? మల్లిక గుండెలో రైళ్ళు పరిగెడుతున్నట్లు దడదడా చప్పుడు!

"ముందనుకున్నట్లుగా అది సింపుల్ కంకషన్ కాదు మిసెస్ రామ్! ఇప్పుడు చేసిన టెస్ట్ వల్ల 'హిమటోమా' అని తేలింది. వెంటనే ఆపరేషన్ చెయ్యాలి." మృదువుగా అన్నాడు డాక్టర్ లారెన్స్.

మల్లిక గుండెలో జెట్ ఇంజెన్ల మోత!

"హిమటోమా?" తనలో తానే అనుకుంటున్నట్లు అంది.

"అవును. మామూలు మాటల్లో చెప్పాలంటే తలకు తగిలిన దెబ్బతో మెదడులో ఆర్టరిలు కొన్ని తెగిపోయాయి. వాటిని రిపేరు చెయ్యటానికి ఆపరేషన్ అవసరం!"

"ఆపరేషన్ చెయ్యకపోతే?"

"మనిషి బ్రతకడం కష్టం."

"చేస్తే అంతా సరౌతుందా?"

"ఖచ్చితంగా చెప్పలేం. కాని మీ భర్త వయస్సు మీరినవాడు కాదు. పైగా మంచి ఆరోగ్యవంతుడు ఈ ఆపరేషన్‌కి తట్టుకుని బ్రతకడానికే ఎక్కువ అవకాశాలున్నాయి!'

"ఆల్‌రైట్ దెన్. ప్లీజ్ గో ఎహెడ్!"

* * * * *

ఆపరేషన్ రూంలోకి తీసికెళ్ళే ముందు భార్గవ్‌ని ఒకసారి చూసింది మల్లిక. అతను స్పృహలో లేడు.

అతని వైపే తదేకంగా చూసింది. ఈ మనిషి బ్రతికి బైటికొస్తాడా? ఇదే ఆఖరి చూపు కాదు కదా?

నో నో! అట్లాంటి పిచ్చి ఆలోచనల్ని మనస్సులోకే రానివ్వకూడదు. భార్గవ్ ఆశావాది' అతను ఓటమిని అంత తొందరగా ఒప్పుకునే రకం కాదు. ఆఖరికి చావుతో కూడా! పిల్లలు పుట్టరు అనే విషయాన్ని అతను ఒప్పుకున్నాడా? తనకి నమ్మకం కలిగించటానికి శారా, అబ్రహాంల కథ ఎంత చక్కగా చెప్పాడు!

లాబీలో కూర్చున్న మల్లిక మనస్సులో ఎన్నో ఆలోచనలు' భార్గవ్‌తో పరిచయం, పెళ్ళి, అతనితో అనుభవించిన స్వర్గసుఖాలు, పిల్లలు పుట్టడం లేదని ఒకళ్ళకొకళ్ళు అనుకోకుండానే దూరమవ్వటం, మళ్ళీ కలియటం, తను ప్రెగ్నెంట్ అయినట్లు తెలియటం, అది భార్గవ్‌కి చెప్పకుండానే ఈ యాక్సిడెంట్ -

ఒక ప్రాణి ఈ లోకం నుండి నిష్క్రమిస్తే ఆ ఖాళీని భర్తీ చెయ్యటానికి ఇంకొక ప్రాణి పుట్టుకొస్తుందంటారు! తన కడుపులో ఈ ప్రాణి పెరుగుతున్నది భార్గవ్‌ని రిప్లేస్ చెయ్యటానిక్కాదు గదా?

ఆ ఆలోచనతో ఆమె శరీరం కంపించింది!

కళ్ళు మూసుకున్న మల్లికకు బైటి ప్రపంచం సంగతే పట్టటంలేదు. ప్రక్కన ఫిలిప్, జిమ్ వున్నారన్న ధ్యాసేలేదు .

* * * * * *

డాక్టర్ వచ్చిన అలికిడికి గబుక్కున లేచి నిల్చుంది.

ఆమె మనస్సు వుద్వేగంతో కంపించిపోతోంది.

ఆమె నరాలు ఆరాటంతో తెగిపోయేలా వున్నాయి. ప్రశ్న అడగటానికి ఆమె నాలుక ఆమె స్వాధీనంలో లేదు. నోరు తెరిచినా మాట రావటంలేదు

డాక్టర్ లారెన్స్‌కి ఆమె స్థితి అర్థమౌతూనే వుంది. ఆమె కళ్ళల్లో, పడగెత్తిన నాగుబాములా, నిల్చుని వున్న ఆ ప్రశ్నను అతను చదవగలడు. అతను ఎన్నో సంవత్సరాలు శిక్షణపొందిన వైద్యనిపుణుడు. రోగుల ఆత్మీయులను ఎలా డీల్ చేయాలో నేర్చుకోవటం కూడా ఆ శిక్షణలో ఒక భాగమే! ఇంతవరకూ ఎంతో మందితో డీల్ చేశాడు కూడా. కానీ ప్రతిసారి అతనికది క్రొత్త అనుభవమే! మనస్సంతా విషాదంతో నిండిపోతుంది. ఇంకా చెయాల్సినదంతా చెయ్యలేక

పోయానేమోనన్న నిస్సహాయత్వంతో కూడిన విషాదమది!

అయామ్ సారి మిసెస్ రామ్! మీ భర్త ప్రాణం కాపాడలేక పోయాను తలవంచి అన్నాడతను

అంతే! శరీరంలోని సత్తువంతా చెవుల్లో చేరగా, ఏం చెబుతాడోనని ప్రాణాలు వుగ్గబట్టి వింటున్న మల్లిక కుప్పకూలిపోయింది

జీవితంలో ఏనాడూ రెండు కన్నీటి చుక్కలైనా రాల్చని ఆమె బోరున ఏడుస్తోంది

ఆమె హృదయంలో అంతవరకూ పేరుకు పోయిన లావాలాంటి దుఃఖం బళ్ళున బ్రద్దలైంది

ఆమె హృదయవిదారకంగా ఏడుస్తోంది ఏమిటేమిటో మాట్లాడుతోంది ఈ లోకంలో ఒంటరిదాన్ని చేసి వెళ్ళిపోయావా భార్గవ్? నిన్నెంత ప్రేమించాను! నిన్ను చూసిన మరుక్షణమే నేను పుట్టాననుకున్నాను అంతకుముందు జీవితమెలా వుండేదో కూడా మర్చిపోయాను నువ్వుంటే నాకు పిల్లలు లేకపోయినా పరవాలేదనుకున్నాను జీవితాంతం నాకు తోడు నీడగా వుంటావనుకున్నాను ఈనాడు నువ్వు చేసిందేమిటి? నాకు దూరంగా, బహు దూరంగా వెళ్ళిపోతావా? నిన్నొకసారి విడిచిపెట్టి వెళ్ళినందుకు ఇంత శిక్ష విధిస్తావా?

నువ్వు లేని లోకాన్నెలా వూహించను? ఒంటరిగా అందులో ఎలా బ్రతకను?

గొంతు బొంగురుపోగా కాస్సేపాగింది, మళ్ళీ ఏదో గుర్తొచ్చి సడెన్‌గా పొట్ట తడుముకుంది మళ్ళీ ఏడవసాగింది

ఇందుకేనా ఈ బిడ్డ నా కడుపులో పడింది? నువ్వు వెళ్ళిపోతూ ఈ బిడ్డని నీ గుర్తుగా మిగిల్చావా? నువ్వు లేకుండా ఈ బిడ్డ నాకెందుకు? నేను ప్రెగ్నెంట్ అయ్యానని తెలిసిన క్షణాన నేను సంతోషపడింది నా గురించి కాదు నీకా వార్తను చెప్పి, నీ నమ్మకం వమ్ము కాలేదు, నువ్వే గెలిచావ్ అని అన్నప్పుడు నీ ముఖంలోని సంతోషం చూసి నా ఓటమిని గెలుపుగా మార్చుకుందామనుకున్నాను ఆ క్షణం కోసం ఎంత ఎదురు చూశాను!

అసలు నా అంత దురదృష్టవంతురాలీ ప్రపంచంలోనే వుండదేమో! పుట్టగానే తల్లిదండ్రులను పోగొట్టుకున్నాను తర్వాత పెంచి పెద్ద చేసిన అమ్మమ్మా పోయింది నువ్వు దొరికావు ఈ నాడు నువ్వూ వెళ్ళిపోయావు ఇప్పుడీ బిడ్డ మిగిలింది మీ అందరి ప్రేమనూ ఒక్కసారి పొందే భాగ్యం నాకు లేదా? నా జీవితంలో ఒక్కొక్క సమయంలో ఒక్కొక్కళ్ళకేనా స్థానం?

ఫిలిప్, జిమ్, చైనీస్ నర్స్ ఆమె దగ్గరజేరి ఓదార్చసాగారు

నీ దుఃఖం మాటలతో పోయేది కాదు కాని, ఏడ్చినందు వల్ల భార్గవ్ తిరిగి వస్తాడా? మనస్సు కుదుట పర్చుకో మల్లికా! జిమ్ అనునయించబోయాడు

రాకెట్‌లాగా లేచింది మల్లిక తిరిగిరాడు కాబట్టే ఏడ్వటం! మాటలతో పోయేది కాదంటూనే ఎందుకు ఒట్టొట్టి మాటలు చెబుతారు? మీకేం తెలుస్తుంది ఆత్మీయులను పోగొట్టుకున్న బాధ? ఒడ్డున నిలబడి ఎన్ని కబుర్లైనా చెప్పవచ్చు గట్టిగా అరిచింది

ఫిలిప్ దగ్గరకొచ్చాడు జీవితంలో ఎప్పుడేది జరుగుతుందో ఎవ్వరం చెప్పలేం జరిగేదాన్ని ఆపలేం భార్గవ్‌ని తెచ్చి నీకివ్వలేను కానీ నీకే అవసరమొచ్చినా నేనున్నాననే సంగతి మర్చిపోవద్దు

అతన్ని విదిలించి కొట్టింది నువ్వు కోరుకున్నట్లే జరిగినందుకు సంతోషంగా వుంది కదూ? ఎప్పుడెప్పుడు మేమిద్దరం విడిపోతామాని గుంటకాడ నక్కలాగా ఎదురు చూసిన వాడివి కదూ నువ్వు? నీ దుష్టబుద్ధి వల్లే నా భార్గవ్ నాకు దూరమయ్యాడు వెళ్ళిపో! నానుండి దూరంగా వెళ్ళిపో!

ఫిలిప్ ఏమీ మాట్లాడలేదు కానీ క్షణంపాటు అతని ముఖం వడదెబ్బ కొట్టినట్లు వడిలిపోయింది


చైనీస్ నర్స్ మల్లిక చేతిని తన చేతిలోకి తీసుకుంది చావుపుట్టుకలు ప్రకృతి సిద్ధమైనవి మిసెస్ రామ్! పుట్టిన ప్రతిజీవీ చచ్చిపోక తప్పదు

కొడుకు చచ్చిపోయిన ఒక స్త్రీ బుద్ధుని దగ్గరకు వచ్చి బ్రతికించమని ప్రార్థించినప్పుడు బుద్ధుడేమంటాడో తెలుసా? ఆ వూళ్ళో ఇంటింటికీ వెళ్ళి, ఎవరింట్లో అయితే చావు లేదో ఆ ఇంట్లో నుండి గుప్పెడు ఆవాలు తెస్తే అప్పుడు బ్రతికిస్తానని

వూరంతా తిరిగినా చావులేని ఇల్లు కనబడక వట్టి చేతులతో తిరిగివచ్చిన ఆ స్త్రీని చూసి బుద్ధుడిలా అంటాడు

అమాయకురాలా! పుట్టిన ప్రతి జీవికీ చావు తప్పదనే విషయం నీకు తెలియదా? ఇకనైనా దుఃఖాన్ని విడిచి నీ కొడుకు అంత్యక్రియలు జరిపించు

బుద్ధుని మాటలతో స్వాంతన పొందిన ఆ స్త్రీ ఇంటికి వెళ్ళి కొడుకు



అంత్యక్రియలు యదాతదంగా జరిపించింది–

ఆ నర్స్ మాటలు పూర్తయ్యీ అవ్వకముందే మళ్ళీ అరిచింది మల్లిక, పుట్టింటి గొప్పలు మేనమామ దగ్గర చెప్పినట్లు బుద్ధుడి గురించి నాకు చెబుతావా? మూర్ఖురాలా' బుద్ధుడు పుట్టిందే మా దేశంలో వెళ్ళి నీ బోదలు ఇంకెవరికైనా చెయ్యి చావు సహజమైనదైనప్పుడు నువ్వూ, నీ డాక్టరూ ఎందుకు చదువు వెలగబెట్టినట్లు? చచ్చేవాళ్ళను చావనివ్వకుండా వందేళ్ళ ముసలివాళ్ళకూ్కడా ఎందుకు ఆపరేషన్లు చేసేట్లు? జలగల్లాగా డబ్బులు పీల్చటానికా?

పూనకం వచ్చినదానిలాగా వూగిపోతోంది మల్లిక ముఖమంతా చెమట దారలు కడుతోంది కళ్ళల్లో జీవం ఎవరో తోడేసినట్టుగా పూర్తిగా పోయింది

నర్స్ బిత్తరపోయి నిలబడిపోయింది

మల్లిక నా స్థితిలో చూసి పిలిప్, జిమ్ అదిరిపోతున్నారు ఆమెకు పిచ్చి పట్టదు కదా అనిపించిందాక్షణంలో

నర్స్' త్వరగా వెళ్ళి డాక్టర్ని తీసుకురా ఈమెకు స్పృహ తప్పేట్లుంది మల్లికను సోపా మీద పడుకోబెడుతూ అన్నాడు పిలిప్

నర్స్ పరిగెత్తింది

★ ★ ★ ★ ★

ఎవరో కుదిపినట్లై వులిక్కిపడి కళ్ళు తెరిచింది మల్లిక ఎదురుగా తన మీదకు ఒంగి వున్న పిలిప్ ముఖం కనబడింది

ఏమిటి మల్లికా, నీలో నువ్వే మాట్లాడుకుంటున్నావ్? ఏదైనా కలొచ్చిందా? ఆదుర్దాగా అడుగుతున్నాడు పిలిప్

అంతా అయోమయంగా వుంది మల్లికకు అయితే అది కలా? నిజం కాదా? బార్గవ్‌కి యాక్సిడెంటవ్వటం, ఆపరేషన్ చెయ్యటం, అతను చచ్చిపోయాడని డాక్టర్ చెప్పటం – అదంతా ఒట్టిదేనా? గాష్' ఎంత బయపడింది'

సడెన్‌గా మల్లిక కళ్ళల్లోకి కాంతి వచ్చింది అయితే అదంతా నైట్‌మేరన్నమాట' నిజమని హడలిపోయాను నువ్విక్కడున్నావేమిటి? బార్గవ్ ఏడి? హుషారుగా అడిగింది

ఈసారి పిలిప్ అయోమయంలో పడ్డాడు ఇలా మాట్లాడుతోందేమిటి? ఇంకా నిద్రమత్తులోనే వుందా? బయంకరమైన కలేదో కనివుంటుంది మెలుకువ వచ్చినా కలేదో వాస్తవమేదో ఇంకా తెలియటం లేదులా వుంది

ఒక్కసారి చుట్టూ చూడు మల్లికా' మనం హాస్పటల్లో వున్నాం బార్గవ్‌కి యాక్సిడెంటైతే ఆపరేషన్ చేస్తున్నారు ఆరుగంటల పైనే అయ్యింది ఆపరేషన్ మొదలుపెట్టి బాగా అలిసిపోయి వున్నావు కొంచెం కునుకు పట్టిందనుకుంటాను–

ఇంకా ఏదో అనబోయి డాక్టర్ అటే రావటంతో చటుక్కున లేచి నిలబడ్డాడు

డాక్టర్ లారెన్స్ వస్తున్నాడు ఏదైనా వార్త చెబుతాడేమో' అంటూ తనూ లేచాడు జిమ్

మల్లికకు మత్తు పూర్తిగా దిగిపోయింది కంగారుగా తనూ లేచి నిలబడి, రెండడుగులు ముందుకు వేసింది

సారి' ఇంతకంటే ముందు రాలేకపోయాను ఆపరేషన్‌కి అనుకున్న దానికంటే ఎక్కువ టైమే పట్టింది నుదురు గోక్కుంటూ అన్నాడు డాక్టర్ లారెన్స్

మల్లిక అతని మాటలు వినిపించుకోలేదు

ఎలా వుంది పరిస్థితి?'

ఆపరేషన్ సక్సెస్‌ఫుల్' ప్రాణానికేం బయంలేదు కాకపోతే కోలుకోవటానికి కొంతకాలం పడుతుంది మోటార్ ఫంక్షన్స్ – అదే నడవటం, మాట్లాడటం, చేతులుపయోగించటం ప్రస్తుతం సరిగ్గా లేకపోయినా క్రమేణా మెరుగవుతుంది కొంతకాలం తలనొప్పి, మతిమరుపు వున్నా బయపడాల్సింది లేదు

డాక్టర్ మాటలు మల్లిక చెవులకు అమృతపు సోనల్లాగా తాకాయి నా బర్త ప్రాణాలతో వుంటే నాకంతే చాలు డాక్టర్' అతను వీల్‌చైర్‌లో వున్నా ఫరవాలేదు నా కళ్ళెదుటుండటమే నాక్కావల్సింది నాకు పతిబిక్ష పెట్టారు ఏమిచ్చి మీ ఋణం తీర్చుకోను?

నీ ముఖం మీద కదలాడే సంతోషమే నువ్వు నాకిచ్చే పెద్ద బహుమానం' మల్లిక చేతిని నొక్కి వెళ్ళిపోయాడు డాక్టర్ లారెన్స్

★ ★ ★ ★ ★ ★

మళ్ళీ తెల్లారింది ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పడుకుని వున్నాడు బార్గవ్

స్పృహ వచ్చినా బాగా నీర్సంగా వున్నాడు అతని బెడ్ ప్రక్కగా టేబిల్ మీద విండో సిల్ మీద రకరకాల పువ్వులు, 'గెట్‌వెల్' కార్డులు వున్నాయి యాక్సిడెంట్ సంగతి తెల్సి మల్లిక ఆపీసువాళ్ళు, బార్గవ్ ఆపీసువాళ్ళు వచ్చి వెళ్ళారు

క్రితంరోజు ఆపరేషన్ తర్వాత, ఇక బార్గవ్‌కేమీ పర్వాలేదని తెలిసినాక మల్లికను ఇంట్లో దింపి వెళ్ళిపోయారు జిమ్, పిలిప్

కలత నిద్ర పోయిన మల్లిక తెల్లారకుండానే లేచి హాస్పటల్‌కి బైలుదేరింది

మల్లిక రూంలోకి అడుగుపెట్టేసరికి బార్గవ్ కళ్ళు తెరిచి చూస్తున్నాడు మల్లికను చూసి నీర్సంగా నవ్వాడు అదంతా జరిగిన తర్వాత ఇదే మొదటిసారి బార్గవ్‌ని తెలివిలో వున్నప్పుడు చూడటం'

మల్లిక మనస్సు ఏదో తెలియని బావంతో స్పందించింది ఆమె కళ్ళల్లో రెండు కన్నీటి చుక్కలు'

గబుక్కున వెళ్ళి అతని చెయ్యి పట్టుకుంది బార్గవ్ చెయెత్తి ఆమె కన్నీళ్ళు తుడవబోయాడు చెయ్యి కొంచెం పైకి లేచింది తప్ప ప్రయత్నించినా ఎక్కువ దూరం పోలేకపోయింది

నిర్జీవంగా మంచం మీద వాలిన చేతిని తన చేత్తో నిమిరింది మల్లిక

ఇదంతా తాత్కాలికమే' కొద్దిరోజులు ఓపిక పడితే పూర్వంలాగే లేచి తిరుగుతావు అనునయంగా అంది

అతనికి చెప్పు, ఎందుకింకా ఆలస్యం చేస్తావ్ – అంటూ మనస్సు తొందర పెడుతోంది ఎలా చెప్పాలో మల్లికకు తెలియటం లేదు

కిటికీ దగ్గరకెళ్ళి కర్టెన్లు ప్రక్కకి లాగింది మూడ్రోజుల నుండి పట్టి పీడించిన పొగమంచు, మబ్బులూ ఏమైపోయాయో – కిటికీలో నుండి సూర్యుడు తన తేజోవంతమైన మందహాసంతో మల్లిక కళ్ళల్లోకి సూటిగా చూశాడు ఆ కాంతి బరించలేక చప్పున కళ్ళు మూసుకుంది మల్లిక

మళ్ళీ కళ్ళు తెరిచి చూసింది తూర్పు దిక్కంతా ఎర్రటికాంతితో మెరుస్తోంది చాలా అందమైన దృశ్యమది ఆమెకెంతో ఇష్టమైన ప్రత్యూషం' అలాగే కాస్సేపు చూస్తూ నుంచుంది

వెనక్కి తిరిగి వచ్చి అతని మంచం ప్రక్కన వున్న కుర్చీలో కూర్చుంది బార్గవ్ చేతిని తీసుకుని తన పొట్టకానించుకుంది

నువ్వు తండ్రివి కాబోతున్నావ్ బార్గవ్'

చాలా పాతమాట అది కానీ, బార్గవ్‌కి ఆ మాట చెప్పే సమయం రాదేమోనని నిన్నంతా తనెంత బయపడింది'

తలెత్తి అతని కళ్ళల్లోకి చూసింది

బార్గవ్ కళ్ళల్లో నుండి ప్రసరిస్తున్న కాంతి ముందు అంతవరకూ కళ్ళు మిరుమిట్లు గొలిపిన సూర్యకాంతి దిగదుడుపే అయ్యింది'


(అయిపోయింది)

అంకితం :–

శ్రీవారు ప్రసాద్‌గారికి ప్రేమతో

–కిమీర





ఒక రోజుకు 300 కి.మీ.- రోజు రోజుకు మీ ట్రక్కు అధిక శ్రమకు లోను గావలసి వస్తుంది ముఖ్యంగా సుదూర ప్రయాణాల్లో. రాత్రింబవళ్లు బారాన్ని లాగవలసి యుంటుంది నిప్పులు కురిసే వేసవికాలం మొదలుకొని తడిసి తడిసి నీరు నిండుకొని బురదమయమయ్యే వర్షాకాలంలోను సంవత్సరం పొడుగునా నిరంతరం ఎడతెరిపి లేకుండ ప్రయాణించ వలసి యుంటుంది మీ ట్రక్కు వీటన్నిటినీ తట్టుకొని నిలచే విధంగా ఎంతో దృఢంగా ఉంటుందా?

అక్కడే అమ్కో బ్యాటరీ రంగంలోకొచ్చేది. ఇది ట్రక్కు ప్రయాణంలోని ఒడిదుడుకులకు, తీక్షణ పరిస్థితులకు తట్టుకొని నిలచేట్టు ప్రత్యేకంగా నిర్మించ బడింది. అధ్వాన్నపుపరిస్థితులలో సైతము ఎదురించి నిలిచేలా పరీక్షించి నిరూపించబడింది.


ఇదంతా అమ్కో కథలో సగం మాత్రమే. మీ బ్యాటరీని సదా ఉత్కృష్ట స్థితిలో యుంచి కాపాడగలుగుమన్నది వారందించే అమ్కో సర్వీస్ ప్లస్. ఏదైనా ఒక అమ్కో సర్వీస్ స్టేషన్‌లోనికి వెళ్ళి చూడండి. మేము చెప్పేదాంట్లో ఎంత సత్యముందో మీరే గ్రహించగలరు. (మీరొకసారి అమ్కో సర్వీస్ ప్లస్ దగ్గర ఆగి గమనించండి మీదగ్గర అమ్కో బ్యాటరీ లేకున్నా పరవాలేదు.)

AMCO Batteries

ఆమ్కో బ్యాటరీస్ లిమిటెడ్
జపాన్‌లోని యువాసావారి సహకారంతో

ABL-1778

పసికూనలు కాదు గడుసు పిండాలు




మధురానుభవాన్ని పంచుతుంది మాతృప్రేమ!

సృష్టి చాల విచిత్రమైనది. అది ప్రదర్శించే అద్భుతాలు మధురానుభూతిని కలిగిస్తాయి. ఆ అనుభూతి కలిగించే స్పందనలో రసతప్త నృత్యం చేసి మోక్షించడమే ప్రకృతి పట్ల ఆరాధనా భావం ఉన్న భావుకుడు చేయదగ్గ పని.

క్షీరదాల పసికూనలను పరిశీలిస్తే వాటి ప్రవర్తన అనూహ్యంగా ఉండి ఆశ్చర్యాన్ని గొలుపుతాయి. ఎలుక, కుందేలు, పిల్లి, కుక్క, ఆవు, కోతి, మనిషి అన్నీ కూడ క్షీరదాలే! పసికూనలకు పాలిచ్చి పెంచే జంతువులను క్షీరదాలు అనవచ్చును. పాలిండ్లు బాగా ఎదిగి ఉండే ఉచ్ఛస్థాయి జీవులన్నీ క్షీరదాలే!

చాలవరకు క్షీరదాలలో అప్పుడే పుట్టిన పసికూనలు గ్రుడ్డివి. పైగా వినిపించవు కూడ! అయినా పుట్టిన కొన్ని గంటలలోనే తల్లి చనుమొనలు గుర్తించి, అవి ఎంతో సునాయాసంగా పాలు త్రాగడం ఎంతగానో ఆసక్తిని కలిగిస్తుంది. కనిపించడానికి, వినిపించడానికి ఆ కూనలకు 24 గంటల నుంచి 72 గంటలు పట్టు


కోతి కూన కాదు గడుసుపిండం!



[illegible] ఆసౌకర్యానికి గురికాకుండా పాలు త్రాగగలగడం విచిత్రమే మనిషిని మినహాయిస్తే మిగతా జంతువులు చనుమొనలను తమ పిల్లలకు అందించవు ఆ పిల్లలే వాటిని వెదకుతాయి మనిషి జాతిలో కూడ తల్లి చనుమొనలను అందించకపోయినా – పసికందు కొన్ని క్షణాలలో పాలిండ్లను కనుక్కోగలుగుతుంది! ఉష్ణోగ్రత భేదంవల్ల – పాలిండ్లకు మిగతా భాగాలకు తేడా ఉంటుందని – దీనివల్ల పసికూనలు చనుమొనలను పసికడతాయని మొదట్లో భావించడం జరిగింది కాని నిజానికి ఉష్ణోగ్రత దేహమంతటా క్షీరదాలకు సంబంధించినంత వరకు ఒకేలా ఉంటుంది మరైతే పసికూనలు పాలిండ్లను పసికట్టి గడుసుపిండాల్లాగా ఎట్లా ప్రవర్తించ గలుగుతున్నాయన్నది ఆలోచనలను రేకెత్తింప చేస్తుంది అంతేకాదు ఒక రోజు కూడ నిండని కుందేలు పిల్లలు తల్లి కోసం ఎదురు చూస్తాయి తల్లి వచ్చినా రెండు నుంచి నాలుగు నిమిషాల సేపు మాత్రమే పాలనిస్తుంది అవి ఈలోగానే పాలిండ్లను కనిపెట్టి చాకచక్యంగా – ముందు అనుభవం లేకపోయినా – పాలు త్రాగడం ప్రకృతి గొప్పతనమే మరి! పాలిండ్ల నుంచి దారగా పాలు రాదు పోతే క్షీరదాలు పిల్లలు పాలు త్రాగేటప్పుడు పాలు బయటికి వచ్చేలా పాలిండ్లను నోటితో అదుముతాయి అయితే ఈ ప్రక్రియ అన్ని క్షీరదాల్లో కనిపించదు ఒక మాతృమూర్తి తన చన్నును ఒత్తి పసికందుకు పాలు త్రాగించడం సర్వ సాధారణం! ఒక గోమాత నోటితో పాలు పొదుగును అదిమి దారలా పాలు వచ్చేలా చేసి దూడకు సౌకర్యాన్ని కలుగజేస్తుంది అయితే మామూలుగా పసికూనలే పాలు త్రాగడంలో ఎక్కువ చొరవను కనబరుస్తాయి పాలిండ్లను పట్టి పట్టి ఎలా పాలు త్రాగాలో నన్న విషయం అవి క్షణాల్లో తెలుసుకొంటాయి జంతు ప్రవర్తనాపరంగా ఈ స్థితి ఈనాటికీ శాస్త్రవేత్తలకు అంతుబట్టకుండా ఉంది!

పసికూనలు కళ్ళు చెవులు లేకపోయినా తల్లి చనుమొనలను గుర్తుపట్టే అంశంపై మ్యూనిచ్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు హడ్సన్ డిస్టలర్ అనే వారలు కూలంకషంగా పరిశోధిస్తున్నారు వీరు మొదట కుందేలు [illegible] పై పరిశీలనలు ప్రారం

బించారు తల్లి కుందేలు చనుమొనలను ఒక టేప్‌తో కనబడకుండా కప్పివేసి కుందేలు పిల్లలను వదిలిపెట్టినప్పుడు అవి స్పష్టంగా చనుమొనలను గుర్తించాయట అంతటితో ఆగక ఆ చనుమొనలపై టేప్ ఏదో ఉందన్న సంగతి కూడ గ్రహించి పాలు త్రాగకుండా ఆలోచనలో పడ్డాయట రెండవ ప్రయోగంగా దేహమంతటా టేప్‌ను కప్పి చనుమొనలను మాత్రమే విడిచిపెట్టి తల్లిని పిల్లలు వద్ద వదిలిపెడితే ఆ కుందేలు పిల్లలు నిరాటంకంగా చనుమొనలను గుర్తించి పాలు త్రాగడం ప్రారంభించాయట మూడవ దఫా చనుమొనలతో సహా తల్లి దేహం మొత్తం టేప్‌ను కప్పి కుందేలు పిల్లలను దగ్గరికి తెస్తే అవి క్షణాల్లో పిల చనుమొనల ఉనికిని కనుక్కొన్నాయట అయితే పాలు త్రాగడం మాని టేప్ అడ్డుందన్న సంగతిని గ్రహించి సంకోచిస్తూ నిలబడ్డాయట ఇలాగే కొంతకాలం క్రితం ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఒక ఆసుపత్రిలో మానవ శిశువులపై కొన్ని ప్రయోగాలు జరిపారు పాలిస్తున్న మాతృమూర్తి వాడే బ్రాసరీని పాలివ్వని ఒక మామూలు స్త్రీ వాడే బ్రాసరీని పసికందుల దగ్గరికి తెస్తే వాటి రియాక్షన్ భిన్నంగా ఉన్నాయట పాలిచ్చే తల్లి వాడే బ్రాసరి ఏదో పసికందు స్పష్టంగా గుర్తించిందట ఆరు రోజుల శిశువైతే పదిమంది దాకా పాలిచ్చే తల్లుల బ్రాసరీలను దగ్గరికి తెస్తే తన తల్లి బ్రాసరి ఏదో పొరపాటు లేకుండా గుర్తిస్తుందట ఆక్స్‌ఫర్డ్ ప్రయోగాలు ఈ విధంగా శిశువు తెలివితేటల్ని సంచలనాత్మకంగా తెలపడం విశేషమే ఇంకా పరిశీలనలు కొనసాగుతునే ఉన్నాయి


జాతి భేదం లేదు తల్లి ప్రేమకు'

మొత్తానికి క్షీరదాల పసికందులన్నీ తల్లి చనుమొనలను ఏమాత్రం అనుమానం లేకుండా - పుట్టిన వెంటనే కూడ - పసికట్టగలవని తెలుస్తుంది అయితే ఈ పసికట్టడానికి ఆధారమేది అన్న విషయం ఇంకా సందేహాస్పదంగానే ఉన్నా - మ్యూనిచ్ పరిశోధకులు ఫెరోమోన్ల ప్రభావమని సలవిస్తున్నారు ఈ ఫెరోమోన్లు సెక్స్ హార్మోన్ల నుంచి ప్రత్యేకంగా రూపొందుతాయని వారి అభిప్రాయం తల్లి లాలాజలం గర్భసంచిలో ఉండే కొన్ని ద్రవాలు కలిసి హార్మోన్ల ఫలితంగా ఫెరోమోన్లు ఏర్పడుతాయని ఇలాంటి ఈ రసాయనికాలు పసికందులకు సుపరిచితాలే కాబట్టి క్షణాల్లో వాటిని గుర్తుపడతాయని చెపుతూ - పాలిండ్ల ప్రాంతంలో ఈ రసాయనికాలు బాగా దట్టంగా ఉండడం వల్ల - చనుమొనలను ముందెనుక చూడకుండా పసికూనలు పసిగడతాయని మ్యూనిచ్ పరిశోధకులు చెపుతున్నారు పసికందు కాని పసికూన కాని ఎయిటి ప్రపంచానికి కొత్త కాని - తల్లికి సంబంధించిన ప్రపంచానికి పాతవేనని అప్పటికే వాటి వయస్సులు కొన్ని నెలలు ఉంటాయని మరచిపోకూడదు

—డాక్టర్ గుమ్మనూరు రమేష్‌బాబు



"కృష్ణ గారడి"లో జయప్రద, కృష్ణ

సినిమా విశేషాలు

-శ్రీ.వి.శ్రీ.

ఉషాకిరణ్ మూవీస్ 8వ చిత్రం 'మల్లెమొగ్గలు' షూటింగ్ ప్రారంభం

ఉషాకిరణ్ మూవీస్ వారి 8వ చిత్రం మల్లెమొగ్గలు' షూటింగ్ కార్యక్రమం ఆగస్టు 23న రాజమండ్రికి సమీపంలో గోదావరి నది తీరాన కుమారదేవం పల్లెకు దగ్గరలో జరిగింది. క్లాప్, కెమెరా, స్విచ్ ఆన్ వంటి ఆర్భాటాలు ఏమీ లేకుండా నిరాడంబరంగా జరిగిన షూటింగ్ ప్రారంభోత్స-వంలో షూటింగ్ ప్రారంభించిన సూచనగా చిత్రకరించే తొలి షాట్‌ను నాయికా, నాయకులు సాగరిక, శ్రవణ్‌పై కెమెరామన్ నవకాంత్ సహకారంతో చిత్రీకరించారు దర్శకులు ఏ. మధుసూదనరావు.

మల్లెమొగ్గలు వయసు, సొగసు, గుబాళించే మనసూ ఉన్న యువతీ, యువకుల కలయికలోని సోయగాలు, మాటామంతీ లేకుండా ఆ లేతమనసులు పంచుకునే అనుభూతులే తొలిగా చిత్రీకరించిన దృశ్యం.

తొలిషాట్ చిత్రీకరణ అనంతరం లక్ష్మీషా, మిఠాయి చిట్టిపై 'ఓ యబ్బలాలో నీ జబ్బలావు' అనే ఓ ఉల్లాసభరితమైన పాటను చిత్రీకరించారు.

'మల్లెమొగ్గలు' చిత్రంలో ఇంకా అన్నపూర్ణ, నిర్మల, వై. విజయ, చలపతిరావు, కోటా శ్రీనివాసరావు నటిస్తున్నారు. నూతన నటీనటులనేక మందిని ఈ చిత్రం ద్వారా వెండి తెరకు పరిచయం చేయబోతున్నది ఉషాకిరణ్ మూవీస్.

ఈ చిత్రానికి కథ, సంభాషణలు : సి. యస్. రావు, పాటలు : వేటూరి, సంగీతం : రమేష్‌నాయుడు, నృత్యాలు : శేషు, కళ : భాస్కరరాజు, నిర్మాణ నిర్వహణ : అట్లూరి రామారావు.

పూర్తిగా పల్లెసీమ వాతావరణంలో రమ్యమైన కథాసంవిధానంతో నిర్మితమవుతున్న ఈ ప్రేమ కథా **చిత్ర నిర్మాత రామోజీరావు.**

"పారిపోయిన ఖైదీలు"తో తుర్రుమన్న తార

పెద్ద బంగళా. గేట్ దగ్గర గూర్ఖాని గెడ్డం పుచ్చుకుని బ్రతిమాలుతున్నాడు **రాజా :** "బాబ్బాబూ! సార్? ఏమండీ, గూర్ఖాగారూ! **ప్లీజ్** నేను ఫాన్‌నండి. ఒక్కసారి...నన్ను వెళ్ళనివ్వండి...

ఆగస్టు 23న రాజమండ్రి సమీపంలో గోదావరి తీరంలో జరిగిన ఉషాకిరణ్ మూవీస్ 8వ చిత్రం "మల్లెమొగ్గలు" షూటింగ్ ప్రారంభోత్సవ సందర్భంలో జితమోహన్ మిత్రా, అట్లూరి రామారావు, నవకాంత్, ఏ. మధుసూధనరావు, శేఖర్‌రెడ్డి, సాగరిక, శ్రవణ్, శేషులను చిత్రంలో చూడవచ్చు.



ఏూ రష్మీ వచ్చారని అమ్మగారితో చెప్పండి."

"రష్మీ లేదు గిష్మీ లేదు. గజ్జిలా తగులుకున్నావ్. వెళ్ళవయ్యా!" హూంకరించాడు గూర్ఖా.

రాజా రెండడుగులు నడిచాడు. చివాలున ప్రాణాలకు తెగించిన వాడిలా, జీవితంలో చిట్టచివరి కోరిక నెరవేర్చుకునే సాహసిలా గోడ ఎక్కి లోపలికి దూకాడు. అదే సమయానికి ప్రీతి (స్మిత) కారిడార్ బయటకు వచ్చి కారులో కూర్చొని, డ్రైవర్ కోసం కేకెట్టింది. కిందపడ్డ రాజా లేచి పరుగెట్టాడు కారు దగ్గరికి. "ప్రీతి! నేను డ్రైవ్ చేస్తా. నీ రష్మీని. నీ గాన్ని," అన్నాడు.

ప్రీతి నొసలు చిట్లించింది.

"ప్రీతీ! అదిసరే... దగ్గరుండి గార్డెన్ పద్ధతిగా చేయిస్తున్నావు. బంగళా కూడా పద్ధతిగా ఉంది. బెడ్‌రూమ్ కూడా పద్ధతిగా ఉండే ఉంటుంది....నే వస్తున్నానని తెలిసీ కూడా ఏంటీ డ్రస్సు? చ ఛ ఏం బాగా లేదు. పద – షాపింగ్ కెళ్ళి డ్రస్సు కొందాం." రాజా ఏం మాట్లాడుతున్నాడో అతనికే తెలీడంలేదు ఆనందోద్రేకంతో.

ప్రీతి "గూర్ఖా!" అని అరిచింది. అంతే. గూర్ఖాతో పాటే పని వాళ్ళందరూ ఎకాయెకీన వచ్చి, రాజాకు దేహశుద్ధి చేసి, రోడ్డు మీద తోసేశారు.

దుమ్ములో దూసుకుంటూ ప్రీతి కారు రయ్యమని వెళ్ళి పోతూంటే రాజా కళ్ళు నులుముకుంటూ లేచాడు. "ప్రీతీ!" అని బాధతో కేకెట్టాడు. అప్పటికే ఆ కారు కనుచూపు మేర దూరం దాటిపోయింది.

వల్లభనేని జనార్దన్ స్వీయ దర్శకత్వంలో నిర్మించే శ్వేత చిత్ర ఇంటర్నేషనల్ వారి "పారిపోయిన ఖైదీలు" చిత్రానికి కొసరాజు రాజేంద్రబాబు, వడ్డమూడి రాజబాబు సహ నిర్మాతలు. వల్లభనేని శ్వేత లానా సమర్పించే ఈ చిత్రం సెప్టెంబర్ విడుదల.



"అసాధ్యుడు"లో నరేష్, అరుణ

"పారిపోయిన ఖైదీలు"లో ముఖ్యప్రాణ్, గౌతమ్, సిల్క్‌స్మిత, రాజా



సెప్టెంబర్‌లో పద్మనాభం "హాస్యాభిషేకం"

కొన్ని హాస్య పాత్రలు పద్మనాభం మీద పండినంతగా మరెవరి మీదా పండవు. "కుమ్మరి మొల్ల, శ్రీరామకథ" చిత్రాల దర్శకుడుగానూ తన తడాఖా చూపించాడు. తన రేఖా అండ్ మురళీ ప్రొడక్షన్స్ పతాకంలో "దేవత" నుంచి "ఒక న్న బ్రహ్మచారి" వరకు రూపొందించిన చిత్రాలలో ని సున్నితమైన హాస్య సన్నివేశాలను, శ్రావ్యమైన పాటలను ఏర్చి కూర్చి "హాస్యాభిషేకం" పేరిట గంటల 30 నిమిషాల హాస్యగుచ్ఛాన్ని తయారు చేశారు. సెప్టెంబర్‌లో విడుదలయ్యే ఈ చిత్రానికి మురళి నిర్మాత. ఈ సంస్థ తాజా చిత్ర "సుందరకాండ" తెలుగు కన్నడ భాషలో తయారవుతుంది. రావణబ్రహ్మగా సత్యనారాయణ నటిస్తారు. ఘంటసాల విజయకుమార్ సంగీత దర్శకుడు.

కాష్మోరా లో హిప్నాటిజం

తులసి (భానుప్రియ)కి నిద్ర పట్టి పట్టనట్టుగా ఉందని గ్రహించిన జయదేవ్ (శ్రీధర్) పక్కనున్న స్టూల్ మీద కూర్చున్నాడు. 'తులసి వంకే చూస్తూ, 'తులసీ! నిన్ను హిప్నటైజ్ చేసి నిద్రలోకి పంపుతున్నానమ్మా....తులసీ! నీకు నిద్ర వస్తున్నట్టుంది...కళ్ళు పూర్తిగా మూతలు పడిపోతున్నాయి....నిద్ర వస్తుంది...మెల్లగా, హాయిగా నిద్రలోకి వెళ్ళిపోతున్నావ్... హాయిగా నిద్రలోకి వెళ్ళిపోతున్నావ్....నిద్ర పట్టేసింది...నిద్ర పోతున్నావ్...నిద్ర పోతున్నావ్!"

సినిమా

అనేసరికి తులసి గాఢ సుషుప్తావస్థలో పడిపోయింది. "నీ పేరేమిటి?"

తులసి పెదవులు మెల్లగా కదిలాయి. "నా పేరు....నా పేరు....తులసి."

"నీకేమైంది?"

"కాష్మోరా ఆవహించబోతోంది." ఎక్కడో నూతిలోంచి వినపడుతున్నట్టుంది తులసి కంఠస్వరం.

"ఎందుకు ఆవహిస్తోంది?"

"దానికి పదకొండేళ్ళు పూర్తయ్యాయి."

"అని ఎవరు చెప్పారు?"

"అన్నయ్య, అంకుల్ చెప్పుకుంటూంటే విన్నాను."

"నీ మనసులో ఏముంది?"

"వెళ్ళిపోవాలనుంది."

"ఎక్కడికి?"

"స్మశానంలోకి."

"ఎందుకు?"

"అంతం అయ్యేటందుకు."

జయదేవ్ గంభీరంగా "తులసీ! నిద్ర అయిపోయింది... మేల్కొంటున్నావ్. మేల్కొంటు న్నావ్. హాయిగా విశ్రాంతిగ ఉంటున్నావ్ విశ్రాంతిగా ఉంటున్నావ్!" అన్నాడు తులసి మెల్లగా కళ్ళు తెరిచింది.



"ఇద్దరు మొనగాళ్ళు"లో విజయశాంతి

యండమూరి వీరేంద్రనాథ్ నవల తులసి ఆధారంగా ఎస్. సుధాకరరెడ్డి నిర్మించే ఉషోదయా మూవీస్ "కాష్మోరా" చిత్రానికి ఎన్ బి చక్రపరి దర్శకుడు.



"కాష్మోరా"లో భానుప్రియ, బేబీ సీత

మొదటి షెడ్యూల్ పూర్తయిన "శ్రీమతిగారు"

"భర్తకు భార్య బానిస కాకూడదనే మతం ఆమెది. అవివాహితురాలుగా ఉంటూ, సంఘసేవలోనే తన జీవితాన్ని గడపాలనుకుంటుంది. కాని, వివాహం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎవరిది పై చేయిగా ఉండాలి? తన భర్తదా? తనదా? గోరంత విషయం కొండంతలవుతుంది. దీంతో కథ అనూహ్యమైన మలుపులు తిరుగుతుంది.... ఆగస్టు 5 నుంచి 17 వరకు ఫస్టు షెడ్యూల్ పూర్తి చేశాం. సెప్టెంబర్ 10 నుంచి 25 వరకు జరిగే తదుపరి షెడ్యూల్‌తో మొత్తంగంతా పూర్తయిపోతుంది." అన్నారు రాజాచంద్ర. ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మురళీమోహన్ ప్రధాన పాత్ర నిర్వహిస్తూ సమర్పించే జయభేరి ఆర్ట్స్ ప్రొడక్షన్స్ "శ్రీమతిగారు" చిత్రంలో జయసుధ, ప్రభాకరరెడ్డి, ప్రసాద్‌బాబు, ఈశ్వరరావు, రాళ్ళపల్లి, పుష్పలత, అన్నపూర్ణతో పాటు ఒక విశిష్టమైన పాత్రలో సుమలత నటిస్తోంది. గణేష్‌పాత్రో మాటలు, చక్రవర్తి సంగీతం, కె.ఎస్. హరి ఛాయ, తార నృత్యాలు, రాజేంద్ర సహదర్శకత్వం, సుబ్బారావు

అందరూ 3-డి సినిమాకు బయలు దేరినట్టున్నారు!



ప్రొడక్షన్, రాజగోపాల్ కూర్పు, కె. అమరేశ్వరరావు సహకార దర్శకత్వంతో కిశోర్ నిర్మాణ సారధ్య వహించే ఈ చిత్రానికి మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత.

నవ జంటతో నవ దర్శకుని చిత్రం

"నాయికా నాయకులుగా కొత్త వారిని పరిచయం చేస్తున్నాం. ఇతర పాత్రలను ప్రముఖులే ధరిస్తారు. నరసాపురం, ఖమ్మం ప్రాంతాలలో అక్టోబర్ నుంచి రెండు షెడ్యూల్స్‌లో షూటింగ్ ముగిస్తాం," అన్నారు గోపాల్‌రాజ్ ఫిలిమ్స్ వారి "గోదావరి పొంగింది" చిత్రానికి కథ సమకూర్చి దర్శకత్వం వహించే సీగంపట్ల రాజగోపాల్. ఈయన గత ఇరవై ఏళ్ళుగా ఎ. వి. ఎం., మోడరన్ థియేటర్స్ సంస్థలలో కథా విభాగం, దర్శకత్వ శాఖల్లో అనుభవం గడించారు. ఆరుద్ర, సి. నారాయణ రెడ్డి వేటూరి గీతాలకు కె. వి. మహదేవన్ స్వరకల్పన చేశారు. బెంజిమిన్ ఛాయ, పి. ఎస్. ఎం. శివం శిల్ప రామమూర్తి కూర్పు. పద్మనాధ్ ప్రొడక్షన్, ఎ. ఎన్. ప్రతాపరావు నిర్వహణలో భానుప్రకాష్ ఎంటర్ ప్రైసెస్ సమర్పించే చిత్రమిది



"మహాశక్తి మాన్" 3-డి చిత్రంలో జయమాలిని

సినిమా

"ప్రేమశాస్త్రం"

"ఇప్పటి ప్రేమికులనేకాదు, ఒకప్పుడు ప్రణయంలో పడ్డవారిని, ఇటుపైన ప్రేమలో [illegible] వారి హృదయాలను కూడా పులకరింపజేసే చిత్రం," [illegible] ఎంటర్ టైన్ మెంట్స్ అధినేత ఎ. సునీల్‌కుమార్. [illegible] "ప్రేమశాస్త్రం" చిత్రంలో మోహన్, జయ, నవతార జయశ్రీ వగైరా తారాగణం. వసంత కుమార్ మాటలు, ఇళయరాజా సంగీతం, అశోక్‌కుమార్ ఛాయతో శ్రీధర్ దర్శకుడు. సెప్టెంబర్ విడుదల.

బాలకృష్ణ, జంధ్యాలతో యువచిత్ర మురారి చిత్రం

స్వర్గీయ చక్రపాణి వద్ద శిష్యరికం చేసి నందువల్ల, మెడిసన్ చదివినందువల్ల కె. మురారికి ప్రజలనాడి బాగా తెలుసునని ఇదివరకు వెలువడిన యువచిత్ర వారి చిత్రాలు నిరూపించాయి. ఈమారియన కఠినాత్ములను గెలుపొందిన తీపి గుండెల తరుణి గాథను జంధ్యాల రచన, దర్శకత్వంలో సెల్యులాయిడ్‌లోకి ఎక్కిస్తున్నారు. "ఆగస్టు 11 నుంచి 21 వరకు రాజమండ్రి ప్రాంతంలో ఫస్ట్ షెడ్యూల్ ముగించారు. అక్టోబర్ 20 నుంచి 31, నవంబర్ 1 నుంచి 10, డిసెంబర్ 1 నుంచి 6 వరకు జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారాయన. "సీతామాలక్ష్మి, గోరింటాకు, త్రిశూలం, అభిమన్యుడు" అనంతరం యువచిత్ర పతాకంలో రూపొందుతూన్న ఈ తాజా చిత్రంలో బాలకృష్ణ, రజని, రాజేష్, గొల్లపూడి మారుతీరావు, శ్రీధర్, శుభలేఖ సుధాకర్, గిరిష్, సి. రామమోహనరావు, జీవా, శివాజీ, సంగీత, రమాప్రభ, అరుణ, చంద్రిక భూమికలు నిర్వహిస్తున్నారు. ఆత్రేయ, ఆరుద్ర గీతాలకు కె. వి. మహదేవన్ బాణీలు కూర్చారు. నందమూరి మోహనకృష్ణ ఛాయ, హరి శిల్పం, తార నత్యాలు, రాజు సాహసాలు, ఇ. వి. వి. సత్యనారాయణ సహకార దర్శకత్వం, యు. వి. బాబు సహదర్శకత్వం, యోగానంద్ ప్రొడక్షన్‌తో కె. నరసింహంనాయుడు సమర్పిస్తారీ చిత్రాన్ని.

బాలకృష్ణ, తాతినేని రామారావులతో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ చిత్రం

"కొత్త సంవత్సరంలో ప్రారంభిస్తున్నాం," అన్నారు విజయవంతమయ్యే చిత్రాలు నిర్మించడంలో వాసికెక్కిన అనుమోలు వెంకట సుబ్బారావు. ఈయన పి. ఎ. పి. బానర్‌లో నిర్మించే 28వ చిత్రంలో నందమూరి బాలకృష్ణ హీరో, తాతినేని రామారావు దర్శకుడు ☐

ఆనాడూ ఈనాడూ కొందరి చర్మసౌందర్యం ఒక్కటే!



సరికొత్త సొగసైన రూపంలో పియర్స్—
అసలైన గ్లిసరిన్ సబ్బు.

పియర్స్ మీ చర్మాన్ని యవ్వనంగా, సుకుమారంగా ఉంచుతుంది.

హిందుస్తాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి.

LINTAS PS 65 2720 TL

తారలు - తీరులు

● ఆ రోజున మనదేశమంతటా వేడుకలు జరుగుతాయి ఎందుకు తెలుసాండి? అంటూ సుహాసిని అందుకు కారణం కూడా తనే చెప్పింది ఆగస్టు 15 గనుక అంటూ ఈ స్వాతంత్ర్య దినోత్సవంనాడు ఈమె పాత్రికేయుల శుభాకాంక్షలను అందుకుంది జయకృష్ణ గెస్ట్ హౌస్‌లో తనకేస్వంతమైనట్లనిపించే స్వచ్ఛమైన మందహాసంతో మాట్లాడుతుంది సుహాసిని నేనిదివరకు రిమేక్ చిత్రాల్లో ఎక్కువగా నటించాను అంటే తమిళం నుంచి తెలుగులో తయారైన చిత్రాలు 15 వరకు ఉంటాయేమో అయితే నేనిప్పుడు నటించే పాతిక పైచిలుకు తెలుగు చిత్రాలలో రిమేక్ ఏదీ లేదు అందామె

● అంబిక చక్కని రచయిత్రి అవడం వల్ల ఇతరుల తత్వాలను బాగా పరిశీలిస్తూంటుంది రాజీవ్‌గాంధిగారికి బలే జ్ఞాపకశక్తండీ అంటూ ఓ విషయం చెప్పింది ఒకసారి మా అమ్మతో నేను ఢిల్లీ వెళ్ళినప్పుడు రాజీవ్‌గారితో ఫోటో తీయించుకోడానికి అనుమతి కోరాను ఫైనాట్? అంటూ ఆయన వెంటనే అంగీరించారు ఆ తర్వాత పదిహేను రోజులకు ఆయన మద్రాసు వచ్చినప్పుడు రాజ్‌భవన్‌లో మా అమ్మ చెల్లాయి రాధ నేను కలుసుకున్నాం గుర్తున్నానా? అని అడిగాను ఫైనాట్? అన్నారాయన ఫైనాట్ అనే మాటను పదే పదే ఉపయోగించడం అలవాటులా ఉంది మన ప్రధానికి అందామె నవ్వుతూ


● అంబికతో పాటు తెలుగు సినిమారంగానికి దూరమైన మరో నటి సులక్షణ చాలాకాలం తర్వాత ఎ వి ఎం స్టూడియోలో ఒక తమిళ చిత్రం సెట్ బయట కనిపించింది కుశల ప్రశ్నల అనంతరం మీకో సంగతి చెప్పనా? మా వారికి నేను రెండో భార్యను అంది నివ్వెరపోయాను ఆమె సంగీత దర్శకుడు ఎం ఎస్ విశ్వనాదం కొడుకు డైరెక్టర్ గోపికృష్ణను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే మరి ఈ కొత్త విషయమేమిటి? అందుకే నమ్మలేకుండా ఉన్నాను ఇంతకీ ఆయన మొదటి భార్య ఎవరు? అని అడక్కుండా ఉండలేకపోయా అదో అటు చూడండి అంటూ దూరంగా ఉన్న మారుతీ కారును చూపిస్తూ పకాలున నవ్వింది ఎక్కడైనా రోడ్డు బాగా లేదనుకోండి ఆ కారు అరిగిపోతుందేమోనని ఎ లారిలోనో జాగ్రత్తగా ఇంటికి చేర్పిస్తారు అంత ప్రేమన్న మాట అయ్యగారికి కారు మీద అంది

● రాధ ఇటీవల జపాన్‌కు వెళ్లొచ్చింది షూటింగ్ కోసం ఆ చిత్రం పేరు జపానిల్ కల్యాణ రామన్ అంటే కల్యాణరామన్ రెండవ భాగమన్న మాట మొదటి భాగంలో శ్రీదేవి ధరించిన పాత్రను రెండవ భాగంలో తను నిర్వహిస్తోంది జపాన్ విశేషాలెన్నో ఉన్నాయి గాని అంతకుమించిన విశేషమొకటుంది అంటూ ఆమె ఇలా అంది మెర్రిలాండ్ పిక్చర్స్‌వారి ఇదయ కోవిల్ అనే చిత్రంలో నేను గుఱ్ఱపు స్వారి చేశాను ఆ గుఱ్ఱాన్ని గంటకు వెయ్యో లేక వెయ్యిన్నర రూపాయల అద్దె చొప్పునో తీసుకువచ్చారట విస్తుపోయాను సుమండీ ఆ గుఱ్ఱం ఖరీదు ఎంత ఉంటుందని అడిగాను మీరు నమ్ముతారో - లేదో రెండున్నర లక్షల రూపాయలట ఇదేం చోద్యమబ్బా అనిపించింది అంత డబ్బుకు చక్కా ఓ ఇంపోర్టెడ్ కారునే కొనుక్కోవచ్చుగా? అంది ఈమె మద్రాసు సమీపాన వళసరవాక్కంలో నాలుగు గ్రౌండ్ల స్థలంలో బ్రహ్మాండమైన బవంతి కట్టించింది ఆ ప్రాంతంలో ఆ బంగళా ఒక్కటే ఉంది బిక్కుబిక్కుమంటూ చుట్టుప్రక్కల నాలుగైదు ఇళ్ళయినా ఎవరైనా కట్టిస్తేగాని అక్కడికి మకాం మార్చడానికి ధైర్యం కలగడంలేదు అంది వొయ్యారంగా కనురెప్పలార్పుతూ

● ఊర్వశి స్పష్టంగా ఉచ్చరించలేక పోయినా ఓమోస్తరుగా తెలుగు మాట్లాడగల్గుతోంది నేను నటించే చిత్రాలలో నా పాత్ర పేరు ఏమిటని అడిగి తెలుసుకుంటాను శాంతి అని వుంటే మాత్రం మార్చమని కోరుతాను ఎందుకో తెలుసాండీ ఆ పేరుతో నేను నాయిక పాత్రలు ధరించిన నాలుగైదు తమిళ చిత్రాలు అంత బాగా ఆడలేదు అంది ఊర్వశి ఎవరి నమ్మకం వాళ్ళది మరి

-(జి వి జి)

రైతుల పాలిటి కల్పతరువు
రామగుండం యూరియా




ఆంధ్రప్రదేశ్‌లో తయారు చేయబడుతున్న
యూరియా, రామగుండం యూరియా.
అన్ని పంటలకు, అన్ని కాలములకు అనువైన ఎరువు.

వాడండి
రామగుండం యూరియా.

**స్వస్తిక్ బ్రాండ్
యూరియా**

**దీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్
ఆఫ్ ఇండియా లిమిటెడ్.**
అమ్మకపు విభాగము
6-2-30/C, లకిడి కా పూల్,
హైదరాబాదు-500 004



మగపిల్లవాడు పుట్టే సూచనలు!

గర్భిణీ స్త్రీకి తన కుడికన్ను ఒక్కపిసరు పెద్దదైనట్టు కుడితొడ ఒక్కరవ్వ లావైనట్టూ కనుక అనిపించి కనుపిస్తే ఆవిడకు నిశ్చయంగా కొడుకు పుడ్తాడట స్త్రీ గర్భందాల్చిన ఎనిమిదో వారంలో ఆమె కుడి తొడ కాస్త లావెక్కి కుడికన్ను కొంచెం విప్పారుతుందని, అలా జరిగితే ఆమెకు కచ్చితంగా మగపిల్లాడు పుట్టడం ఖాయమని పాట్నాకు చెందిన డాక్టరు రుషి భార్గవగారు నొక్కి వక్కాణించారట

కత్తిపోట్లకు దారితీసిన కొళాయి తగాదా!

నంద్యాలకు చెందిన దాసరి నాగరాజు అనే అతను దస్తగిరి అనే వ్యక్తి నీటి కొళాయి వద్ద అనునిత్యం పోట్లాడుకునే వారట ఈ పోట్లాట తారకస్థాయికి చెంది ఒకనాటి సరపుటనలో దస్తగిరి ఆ నాగరాజును కత్తితో కసితీరా కసకస పొడిచి పారిపోయాడట నాగరాజు తీవ్ర విషమ స్థితిలో ఆసుపత్రిలో వున్నాడట

ఆవేదనతో ఆత్మహత్య!

మద్రాసు కరుణానిధి నగరుకు చెందిన ఇరుళప్పన్ అనే అతనికి నాలుగు నెలల క్రితం పెళ్ళయిందట భార్య 24 ఏళ్ళ వసంతతో అతనిటీవలె కాపురం పెట్టాడట అగష్టు 27న ఇరుళప్పన్ వుద్యోగానికి వెళ్ళాక వసంతకు పక్కింటి వారితో ఎదో విషయంలో పోట్లాట వచ్చిందట ఆ పోట్లాటలో పక్కింటాయన గమ్మున వసంత జుట్టు పుచ్చుకుని లాగి క్రింద పడేసి తన్నాడట అనుకోని యీ అఘాతాని కామె కొయ్యబారిపోయి అనక పరాయి మొగాడు తనను పది మందిలో తన్నాడన్న వేదనతో ఆ రాత్రి తనమీద కిరసనాయిలు పోసుకుని నిప్పంటించేసుకుని చనిపోయిందట

ఫాల్గుణి డైరీ

బెయిలు దొరకని డాక్టర్!

ఢిల్లీకి చెందిన సునీల్‌అరోరా అనే వో డాక్టర్ తన వద్ద పనిచేసే వో 23 ఏళ్ళ అమ్మాయిని బలాత్కరించి అనుభవించాడట ఆ అమ్మాయి యీ విషయం పిర్యాదు చేస్తే ఆ డాక్టరుగారు తాను ఆమెను ఆమె యిష్టప్రకారమే అనుభవించానని కోర్టులో శలవిచ్చాడట జడ్జిగారు అతనికి బెయిలివ్వను పొమ్మన్నారట

భార్య ప్రియుని చంపిన భర్త!

వందవాసి మరుదాడుకు చెందిన 42 ఏళ్ళ పచ్చయ్యప్పన్ అనే అతని భార్య 31 ఏళ్ళ పాంచాలికి అదే వూరుకు చెందిన 40 ఏళ్ళ రాజు అనే ఒకతనితో రహస్య ప్రేమాయణ సంబందం వుందట ఈ విషయంమీద అనుమానం వచ్చిన పచ్చయ్యప్పన్ తాను పొలంలో పడుకుంటానని చెప్పి వెళ్ళిపోయి అర్ధరాత్రి తిరిగి యింటికి వచ్చేసరికి అతని భార్య పాంచాలి ఆ పక్కింటి రాజుతో పక్కమీద కులుకుతోందట ఆ సీను చూసిన పచ్చయప్పన్ ఆవేశంతో చేతిలో వున్న కొడవలితో రాజును నరికాడట మెడ జబ్బలు, పొట్ట మీద బయంకర గాయాలతో అతను ఆసుపత్రిలో వూగిసలాడుతున్నాడట

లారీ ఢీకొని పసి పిల్ల మృతి!

మద్రాసుకు చెందిన ఒట్టేరిలో గుణశేఖరన్ అనే అతని మూడేళ్ళ కూతురు మిఠాయి కావాలని ఏడ్చిందట ఇంటి బయటకు తీసుకు వచ్చి పక్కకొట్లో లేకపోవడంవల్ల పిల్ల నక్కడ నించోమని తాను రోడ్డు దాటి వెళ్ళాడట ఆ పిల్ల కూడా తండ్రి వెనుక పరిగెత్తేసరికి అప్పుడే రయ్యిన వస్తున్న లారీ ఆమె మీదుగా పోయి ఆ పసి పిల్లను బలి తీసుకుందట

పెళ్ళొద్దు బాబోయ్!


జపాను మహిళలు పెళ్ళొద్దు బాబోయ్ సుఖానున్న ప్రాణాన్ని దుఃఖాన్న పెట్టుకోడం తప్ప పెళ్ళిలో పరమార్ధం లేదని వోహో అంటూ యేటిడు ఇంటి చాకిరి చేస్తూ అదే స్వర్గమని మురిసి పోయే వోపెక తమకు లేదని, హాయిగా ఎంచక్కా స్వతంత్రంగా బ్రతకడమే తమకు యిష్టమనీ కామోద్రేకాన్ని తీర్చుకోడానికి యావజ్జీవిత బానిసత్వానికి తలవంచక్కరలేదని డంకా బజాయించి మరి అంటున్నారట మగువలే కాక మగవారు కూడా మాకు పెళ్ళొద్దు ఈ బాదరబందీ లొద్దుర బాబూ పెళ్ళాం వద్దు ఇల్లూ వాకిలీ వద్దు పిల్లా జల్లా వొద్దు హాయిగా వంటరిగా ప్రశాంతంగా వుంటాము అంటున్నారట– మరి!

రాయి నెత్తినపడి విద్యార్థి మరణం!

కర్నాటకకు చెందిన చెంబోలా అనే గ్రామంలో వో స్కూలు పక్కనున్న పొలంలో పని చేసుకుంటున్న రైతు తన పొలంలో వున్న వో రాయిని పగల గొట్టడానికి దానిని డైనమైట్ పెట్టి పగలేస్తే ఆ రాయి పేలి ఓ ముక్క ఆకాశమార్గాన్న ఎగిరి స్కూలు అస్బెస్టాసు రేకుల మీదపడి ఆ రేకును చీల్చుకు లోపలకు వెళ్ళి ఆరో క్లాసులో పాఠం వింటున్న విద్యార్థి శివశంకర హనుమంతరావు అనే కుర్రాడి నడినెత్తిన పడిందట ఆ దెబ్బ కతనక్కడి కక్కడే చనిపోయాడట– అకాల మృత్యువన నిదియే

తమ్ముడి ప్రాణం తీసిన అన్న!

వేలూరుకు చెందిన లత్తేరి గ్రామంలో 20 ఏళ్ళ గోవిందరాజ్ తమ పొలంలో వున్న రాళ్ళను పక్క పొలం యజమాని నరసింహనుకు అరవై రూపాయల కమ్మేశాడట ఈ విషయం తెలిసి గోవిందరాజ్ అన్న గోవిందసామి తమ్ముణ్ణి చితక బాదాడట తమ్ముడూ ఎదురు తిరిగి యదాశక్తి అన్నను తన్నాడట తమ్ముడు తనను తన్నడంతో ఆత్రం, ఆవేశం వచ్చిన గోవిందసామి చేతికందిన దుడ్డుకర్రతో తన తమ్ముని బుర్ర పగలేశాడట ఆ దెబ్బకు గోవిందరాజ్ విలవిలా తన్నుకు చనిపోయాడట □



స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్

ఆంధ్ర యూనివర్సిటి, వాల్తేరు

ప్రవేశ ప్రకటన

స్కూల్ ఆఫ్ కరస్పాండెన్స్ కోర్సెస్‌లో 1985-86 అకాడమిక్ సంవత్సరమునకు ఈ దిగువ కోర్సులలో ప్రవేశమునకు భారతదేశంలో నివసిస్తున్న అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరడమైనది

	కోర్సు	అర్హత
1	ఇంట్రడక్టరీకోర్సు (ఇంగ్లీషు & తెలుగు మీడియంలు రెండున్నూ) ఈ కోర్సుకు సాధారణ అకాడమిక్ అర్హతలు లేక పోయినప్పటికీ బి ఏ / బి కామ్ కోర్సులలో చేరుటకు అడ్మిషన్లు సరళం చేయుటకుగాను స్టడీ మెటీరియల్ సరఫరా చేయుట ద్వారా 1986 ఏప్రిల్ / మేలో నిర్వహించే ఎంట్రన్స్ పరీక్షలకు అభ్యర్థులకు తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది కాలవ్యవధి 6 మాసములు	సాధారణ అకడమిక్ అర్హతలు ఏమీ అవసరం లేదు అయితే అభ్యర్థి 1 7-1986 నాటికి 20 సంవత్సరముల వయసు పూర్తియై యుండవలెను
2	బి ఏ (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు రెండున్నూ) స్పెషల్ ఇంగ్లీషు తెలుగు హిస్టరీ ఎకనమిక్స్ పాలిటిక్స్ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ ఫిలాసఫీ మాథమెటిక్స్ సబ్జక్టుల కాంబినేషన్‌తో కాలవ్యవధి 3 సంవత్సరములు	ఇంటర్మీడియెట్ / పి యు సి లేదా సమాన అర్హత లేదా ఈ స్కూలు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత
3	బి కామ్ (ఇంగ్లీషు మరియు తెలుగు మీడియంలు రెండున్నూ) కాస్టింగ్ లేదా సెక్రటేరియల్ ప్రాక్టీస్ ఎలక్టివ్ సబ్జక్టుగా కాలవ్యవధి 3 సంవత్సరములు	ఇంటర్మీడియట్ / పి యు సి లేదా సమానఅర్హతనూ లేదా ఈ స్కూలు నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షలో ఉత్తీర్ణత
4	బి ఎస్‌సి (ఇంగ్లీషు మీడియం మాత్రం) మాథమాటిక్స్ ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ కాంబినేషన్‌తో కాలవ్యవధి 3 సంవత్సరములు	ఇంటర్మీడియెట్ / పి యు సి లేదా సమానఅర్హత ఫిజికల్ సైన్సెస్ మరియు మాథమాటిక్స్‌తో ఉత్తీర్ణత
5	ఎం ఏ ఎకనమిక్స్ (ఇంగ్లీషు మీడియం మాత్రం) కాలవ్యవధి 2 సంవత్సరములు	బి ఎ - ఎకనమిక్స్ (మెయిన్ లేదా అన్సిలరి) లేదా బి ఎల్ లేదా బి జి ఎల్ లేదా ఎం ఏ అప్లయిడ్ ఎకనమిక్స్ ఎం ఎస్‌సి స్టాటిస్టిక్స్ డిగ్రీ కలవారు ఎకనమిక్స్‌ను ఒక సబ్జక్టుగా చదివియున్నట్లయితే అడ్మిషనుకు అర్హులు
6	ఎం ఏ ఇంగ్లీషు లాంగ్వేజి అండ్ లిటరేచర్ కాలవ్యవధి 2 సంవత్సరములు	బి ఏ / బి ఎస్‌సి, బి కామ్
7	ఎం ఎ పబ్లిక్ ఎడ్మినిస్ట్రేషన్ (ఇంగ్లీషు మీడియం మాత్రం) కాలవ్యవధి 2 సంవత్సరములు	బి ఎ పాలిటిక్స్ లేదా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ మెయిన్ లేదా అన్సిలరీగా ఉత్తీర్ణత లేదా బి ఎల్ లేదా బి జి ఎల్
8	ఎం కామ్ (ఇంగ్లీషు మీడియం మాత్రం) లభించు స్పెషలైజేషన్స్ టాక్సేషన్ బ్యాంకింగ్ అకౌంట్సు అగ్రికల్చరల్ ఎకనమిక్స్ అండ్ కో ఆపరేషన్ కాలవ్యవధి 2 సంవత్సరములు	బి.కామ్ మాత్రం
9	పోస్టుగ్రాడ్యుయేటు డిప్లొమో ఇన్ కోఆపరేషన్ అండ్ రూరల్ స్టడీస్ (ఇంగ్లీషు మీడియం మాత్రం) సహకార సంస్థలు మరియు వాటి అనుబంధ సంస్థలలో పనిచేస్తున్న అభ్యర్థులు అధికారులు కాని వారితో సహా ప్రవేశమునకు కోరవచ్చును కాలవ్యవధి 1 సంవత్సరం	బి కామ్ / బి ఏ (ఎకనమిక్స్) మెయిన్ లేదా అన్సిలరీ / బి ఎస్‌సి (అగ్రికల్చర్)

దరఖాస్తు ఫారములను 9-9-1985 నుండి జారీచేయుదురు పూర్తిచేసిన దరఖాస్తులు ఈ దిగువ సంతకపుదారునికి 4 11-1985న ఆలోపుగా చేరవలెను

ఆసక్తిగలవారు ఈ దిగువ సంతకపుదారుని హోదా పేర్న రు 5/-లకు డిడి/మనిఆర్డరు చెల్లించి లిఖితపూర్వకమైన అభ్యర్థన ద్వారా దరఖాస్తుఫారం ప్రాస్పెక్టసులు ఖరీదు నిమిత్తం రొఖముగా స్కూలు క్యాష్ కౌంటరులో కూడా చెల్లించవచ్చును పోస్టల్ ఆర్డర్లు చెక్కులు అంగీకరించబడవు ఈ స్కూలు తరఫున ఏజెంటు ఎవరూ లేరు ఇతరసంస్థలు ఏవైనా ప్రాస్పెక్టసు జారీచేసినను లేదా అడ్మిషన్ విషయంలో ఏ విధమైన హామీలు యిచ్చినను ఈ స్కూలుకు ఎట్టి బాధ్యత లేదు

☞ 1985 జూన్‌లో బి ఏ/బి కాం ఎంట్రన్స్ పరీక్షలకు హాజరై యున్న అభ్యర్థులు, వారికి మార్కులు-కమ్-ఎలిజిబిలిటి సర్టిఫికేట్ అందిన తర్వాతనే దరఖాస్తుఫారం, ప్రాస్పెక్టసులుకోసం వ్రాసుకొనవలెను

వాల్తేరు
తేది 3-9-1985

ప్రొఫెసర్ ఏ. అబ్రహాం,
డైరెక్టర్

సౌభాగ్యపురం –

ఆంధ్రప్రదేశ్‌లో వున్న గ్రామాల్లో ఓ గ్రామం సౌభాగ్యపురంలో వున్న ప్రజలంతా దనవంతులు కారు అలా అని నిర్భాగ్యులూ కారు అన్ని గ్రామాల్లోలాగానే ఆ గ్రామంలో కూడా నాల్గు వర్గాల వారూ వున్నారు నాల్గు రకాల పార్టీల నాయకులూ వున్నారు వారు ఎలా చెప్తే అలా అనుసరించే అజ్ఞాన గొర్రెల్లాంటి జనులూ వున్నారు ఆ గ్రామంలో కావల్సినంత అజ్ఞానం దరిద్రం మూడత్వం వుందా? అంటే లేదు అనటానికి ఆస్కారంలేదు

ఆ గ్రామంలో!

అన్ని జాతులవారు ఎప్పుడూ కల్సే స్థలాలు రెండు ఒకటి ప్రభత్వ సారాయి దుకాణం (ప్రసాదు) దగ్గరున్న రావిచెట్టు దగ్గర రెండూ కరణం కామయ్య ఇంటి ముందు అక్కడే అన్ని విషయాలూ తెలుస్తాయ్!

కరణం కామయ్య!

ఖలునము..

రాణీ మోహన్రావ్

ఆ గ్రామంలో కిరీటం లేని రాజు అని నిస్సందేహంగా చెప్పొచ్చు

కరణం కామయ్యే ఆ గ్రామానికి ఆయువు కామయ్య ద్వారానే ఆ గ్రామంలో పనులన్నీ జరుగుతాయి కామయ్య మాట ఎవరూ ఇంతవరకూ జవదాటలేదు కామయ్య ఆరు అడుగులు పొడుగు నల్లగా ఇనుప స్థంబంలా వుంటాడు ఖద్దరు మీద అబిమానం అనటానికి ఋజువుగా అతడెప్పుడూ ఖద్దరు దుస్తులే దరిస్తాడు దారాళంగా చుట్టలు కాలుస్తాడు

అప్పుడే బోజనం పూర్తిచేసి వసారాలో వున్న పడకుర్చీలో కూర్చుని తాపీగా చుట్ట కాలుస్తున్నాడు కరణం కామయ్య

అలా చుట్ట కాలుస్తూ వుండగానే కామయ్య ముందు ప్రత్యక్షమయ్యాడు నాగులు నాగులు పేరుకు తగ్గ మనిషి కరణంగారి పాలి కాపు మనిషిని వెంటాడే నీడలాగ – దేశానికి పట్టుకున్న కరువులాగ నాగులు ఎప్పుడూ కరణం వెనకే తిరుగుతూ వుంటాడు

దండాల్దొరా వినయంగా అన్నాడు నాగులు

వూఁ చుట్ట పొగ వదులుతూ అన్నాడు కామయ్య

తంవరు నా ఇసయం నీళ్లు నములూ అడిగేడు నాగులు

ఆఁ నీ విషయం ఆలోచించేన్రా నీ పెళ్లాం తప్పుచేసిందని ఎవరో అన్న మాట పట్టుకుని మూర్ఖంగా నీ పెళ్లాన్ని వొదిలేస్తావురా? శాంతంగా అడిగేడు కామయ్య

ఔన్దొరా! అది సెడిపోనాది దానొగ్గేస్తాను అర్చేడు నాగులు

ఒరే ఆవేశం నష్టానికి దారి చూపిస్తుంది నీ బార్య అమాయకురాలు నిదానించి ఆలోచించు

బాగా ఆలోచించేను బాబు తవఁరు నన్ను టౌనుకు పంపిన రేతిరి అది పెసిడెంటు గోరింటి కెళ్లిందని తెల్సింది

అపరా నీ అదిక ప్రసంగం అది ప్రెసిడెంటు ఇంటికి వెళ్లిందని తప్పుగా వూహించి దాన్ని వొదిలేస్తావా? నాగులు నువ్వు కాస్త ఆలోచించు కరణం నచ్చ చెప్పే దోరణిలో అన్నాడు

మిరెయ్యి సెప్పండి లచ్చ సెప్పండి అది సెడిపోయింది దానిమీద నాకు నమ్మకం పోయింది అది పెసిడెంటు గారింటికెళ్లడం కాదు మర్నాడు పెసడెంటు నా యింట్లోంచి రావటం నా కళ్లారా సూసాను దొరా అది అబద్దం కాదు దొరా

దానొగ్గేస్తాను నాగులు కోపంతో వూగిపోతూ అన్నాడు

దాన్ని నువ్వు వొదిలేస్తే నువ్వు వూరొదిలి పోవాలి కఠినంగా అన్నాడు కరణం

బ్రహ్మాస్త్రానికి లొంగిన ఆంజనేయుడిలా కామయ్య మాటకు లొంగిపొయేడు నాగులు నీరసంగా అడుగులు వేసుకుంటూ వెళ్లిపోయేడు

* * *

రావయ్యా పంతులూ ఆదరంగా ఆహ్వానించేడు కరణం కామయ్య

వినయం అతడి సొత్తే అయినట్టు వినయంగా కరణానికి నమస్కరించేడు యగ్నేసం పంతులు

యగ్గేసం సన్నగా వెదురు గెడలా వుంటాడు మోచేతులు దాటని ఖద్దరు లాల్చీ దాని మీద ఖండువా నీర్కావి పంచ పెద్దాపురం థైరు చెప్పులు దరిస్తాడు కరణం కామయ్యకు ప్రాణస్నేహితుడు

ఏఁవిటోయ్! పంతులూ విశేషాలు చుట్ట అంటిస్తూ అడిగేడు కరణం

విశేషాలు మాట ఎలావున్నా మీకో విషయం చెప్పాలి జేబులు తడువుకుంటూ అన్నాడు యగ్గేసం

కామయ్య యగ్గేసానికి చుట్ట ఒకటి ఇచ్చేడు

మన వూరికొచ్చిన కొత్త బడిపంతుల్ని చూసేరా

చూస్తాలేవోయ్ నిర్లక్ష్యంగా అన్నాడు కరణం

మీరలా అంటే ఎలా కరణంగారు ఆ కుర్రకుంక యివేళ చెఱువు దగ్గర కన్పించి

వూఁ కన్పించి ఏవన్నాడు

ఏవన్నాడా? చెప్తా చెప్తా ఆ కుర్ర మేష్టరు యీ వూరి పిల్లల్ని బాగుచేస్తానన్నాడు అసలింతకీ ఎవన్నాడో తెల్సునా కరణంగారూ

చుట్ట పొగ రైలింజన్‌లా పైకి వొదులుతూ అన్నాడు యగ్గేసం

చెప్పవయ్యా అర్చేడు కరణం

అదేనండి! కరణంగారు ఎలిమెంటరి స్కూల్లో పిల్లలు కూర్చోడానికి బల్లలు లేవని ప్రభుత్వం ఇచ్చే గ్రాంటులు ఏమౌతున్నాయని నన్ను నిల్చోని అడిగేడు యగ్గేసం

పంతులూ ఆ కుర్రకుంకకు నా సంగతి తెలీదు పాపం ఈ వూరికి కొత్త అద్సరే నువ్వు వెళ్లి నా మాటగా చెప్పు గ్రాంటులు బల్లల సంగతులు అనవసరం ఎల్లలొస్తే పాఠాలు చెప్పమను రాకపోతే మానేమను అతగాడు పాఠాలు చెప్పినా చెప్పకపోయినా నెల నెలా జీతం తీస్కోమను అనోసరంగా జోక్యం చేస్కోవద్దను కృష్ణుడు అర్జునుడికి బగవద్గీత బోధించినట్లుగా యగ్గేసానికి చెప్పేడు కరణం కామయ్య

యగ్గేసం అంతా విని గొంతు సవరించుకొని

అలాగే అలాగే మీరు చెప్పినట్లు చెప్తాను నిన్న మీకు మనవిచేసిన విషయం

నువ్వడిగిన సొమ్మేనా ఇస్తాను అని లోపలికి వెళ్లి సొమ్ము తెచ్చి యగ్గేసానికిచ్చేడు

ఆ సొమ్మును దైవప్రసాదంలా అందుకున్నాడు యగ్గేసం

సొమ్ము సరిపోయిందా పంతులూ పడకుర్చీలో కూర్చుంటూ అడిగేడు

అమ్మమ్మా ఎంత మాట ఎంత మాట బ్రహ్మ రాతలోనైనా తప్పు వుంటుందేమో కానీ మీ మాటలోను మీరిచ్చిన సొమ్ములోనూ తప్పులు తేడాలు వుండవు బాబూ అన్నాడు యగ్గేసం

ఓ నవ్వు నవ్వేడు కామయ్య

ఆ నవ్వుకు యగ్గేసం అతనోపాటు ప్రకృతి అదిరిపోయింది

కొద్ది క్షణాలు నిశ్శబ్దం రాజ్యం ఏలింది

బాబూ ఈ వార్త విన్నారా

ఏఁవిటోయ్ వార్త

మన యాజులు

ఏవయ్యేడు కొంపదీసి చావలేదు కదా?

రామ రామ చచ్చింది ఆయన కొదండి


Raju

"మరెవరయ్యా పంతులూ ...?"

"కామధేనువులాంటి ఆయనగారి ఆవు కుక్క కాటు వల్ల చచ్చిందండి!"

"ఆఁ ..." ఆశ్చర్యంతో నోరు తెరిచేడు కరణం కామయ్య.

చెప్పవలసిన చావు కబురు చల్లగా చెప్పి నిష్క్రమించాడు యగ్గేసం.

2

ప్రపంచంలో వున్నవి రెండు వర్గాలు. ఒకటి వున్నవాడు రెండు లేనివాడు. ఆ రెండు వర్గాల్లో రెండవ వర్గము యొక్క సంఖ్య ఈ ప్రపంచంలో హెచ్చు.

అలా లేని వాళ్లలో అదే డబ్బులేని వాళ్లలో ఒకడు సోములు. ఆ సోములుకు ఒకసారి ఒక అత్యవసరమైన అవసరం వచ్చింది. ఆ అవసరం డబ్బు అవసరం తెల్సినవాళ్లని అప్పు అడిగేడు. వాళ్లు లాక్కోత్తం దా కొమ్ము అన్నారు. నిరాశ చెందేడు సోములు. ఆ సమయంలోనే యగ్గేసం సోములుకు ఎదురయ్యేడు తన పరిస్థితి – అత్యవసర పరిస్థితి యగ్గేసానికి నివేదించుకున్నాడు.

అంతా విని యగ్గేసం ... వో సలహా ఉచితంగా ఇచ్చేడు. ఆ సలహా నచ్చుతే ఆచరణంలో పెట్టుకోమన్నాడు.

సోములు దిర్ఘంగా ... సుదీర్ఘంగా ఆలోచించేడు. చివరకు ఆనందంగా అడుగులు వేస్తూ కరణం ఇంటికి వెళ్లేడు.

కరణం సోములు గాథ విన్నాడు ...

'ఒరే సోములు ...' పిల్చేడు కామయ్య.

"బాబయ్యా ..." .

"నీకొచ్చిన కష్టం ... మరెవ్వరికీ రాకూడదురా – నువ్వడిగిన రెండు వేలు యిస్తాను. కానీ ... వూరికే

ఖలునకు ....

యివ్వను ..."

"బాబయ్యా ఆ రెండు వేలుకు వడ్డీ యిత్తాను."

"నేను వడ్డీ వ్యాపారినా ... నేను నీలాంటి పేదవాడి దగ్గర వడ్డీ తీసుకోనురా ... నేను చెప్పినట్టు చెయ్యి ..."

"అట్టాగే సేత్తాను బాబు ... సెప్పండి ..."

"నువ్వున్న పెంకుటిల్లు తనఖా పెట్టు ..."

"అట్టాగే ఎట్టాను బాబు" అన్నాడు సోములు.

అలా అనడం ఏఁవిటి పనులు అతి వేగంగా జరిగిపోయ్యేయి. సోములు చేత అయివేజు తనఖా పత్రం రాయించుకొని రెండు వేలు యిచ్చేడు ... రెండు సంవత్సరాలు తర్వాత తనకు రెండు వేలు అప్పు తీర్చమన్నాడు కామయ్య ... అలాగే అన్నాడు సోములు.

రెండు కేలండర్లు చిరిగిపోయేయి.

ఒక రోజు సూర్యుడు ఉదయించిన రెండు గంటల తర్వాత కరణం సోమయ్యను రమ్మని కబురు పెట్టేడు ... కబురు వెళ్లిన వెంటనే కామయ్య యింటి ముందు ప్రత్యక్షమయ్యేడు సోములు.

'ఒరే ... నీకు నేను సొమ్ము ఇచ్చి రెండేళ్లు అయింది నాకు అర్జంటుగా సొమ్ము అవసరం ... నువ్వు సొమ్ము రేపట్లో యివ్వాలి.

సోములు సమాధానం చెప్పలేదు. మౌనం వహించేడు.

"ఏరా ... ఏఁవంటావ్?" గద్దించాడు కరణం కామయ్య.

'సిత్తం ... ఓ నెలలో తమరిచ్చిన డబ్బు యిచ్చేస్తాను నానా కట్టంలో వున్నాను బాబయ్యా".

"నువ్వు నెలలో నా రెండు వేలు యివ్వక్కర్లేదు ... ఓ పని చెయ్యి ...

"మీరు ఏది సెయ్యమన్నా సేత్తాను బాబయ్యా ..."

"నీవున్న యిల్లు (అదే తనఖా పెట్టినది) నా పేర రాసేయరా ..." నెమ్మదిగా అన్నాడు కామయ్య.

"తమరికిల్లు యిచ్చేస్తే ... మేం ఎక్కడుంటాం బాబయ్యా"

"నువ్వు ... నీ పెళ్లాం ... మా యింటి వెనక పాకలో వుండొచ్చు ... నీ పెళ్లాం మా యింట్లో పన్జేస్తుంటుంది. నువ్వు మా పొలంలో పన్జేస్తుంటావు ... రేపు వుదయం నాతో టౌన్‌కు రా ... రిజిస్ట్రీ చేద్దువుగాని ... ఏఁవంటావురా" అన్నాడు కరణం కామయ్య.

"అట్టాగే ... బాబయ్యా" అన్నాడు సోములు.

* * *

'అన్నన్నా ... ఎంత ఘోరం ... ఎంత ఘోరం ..." అరుచుకుంటూ వచ్చేడు యగ్గేసం.

"ఏఁవిటయ్యా ... పంతులూ ... ఏఁవిటా కేకలు ... అరపమిద రైతులా ..." విసుక్కున్నాడు కరణం కామయ్య.

"తమరలా అంటే ... ఎలా ... మీరు అసలు విషయం వింటే ఈ రోజు భోజనం చేయటం మానేస్తారు ..." అన్నాడు యగ్గేసం.

'భోజనం మానేసేటంత వార్తేవిటోయ్ పంతులు ..."

"మన స్కూల్ మేష్టరు పెళ్లాం ... చెఱువుకు నిన్న సాయంత్రం నీళ్లకెళ్లింది. నీళ్లు తెచ్చుకొని వస్తుంటే ఆ పాడు కుక్క ఆ అమ్మాయిని కరచి పారిపోయింది. తెల్లారిసర్కి హరీమంది ... యగ్గేసం.

ఆ వార్త విన్న కరణం కామయ్య కొయ్యబారిపోయేడు ..

ఒక రోజు మేష్టర్ని చూద్దామని మేష్టరు యింటికి వెళ్లాడు. మేష్టరు యింట్లో లేరని భార్య సమాధానం చెప్పింది. ఆమె వేపు నిగాగ్గా చూసేడు ఆమె అందానికి ముగ్ధుడైపోయేడు. ఆమెను తన వశం చేస్కుందామనుకున్నాడు కరణం కానీ యింతలో యీ పాడు వార్త విన్నాడు కరణం

"వస్తా కరణం బాబూ ... మనసు పాడైపోయింది ..." బాధగా అంటూ వెళ్లిపోయేడు యగ్గేసం

ఆ సౌభాగ్యపురంలో ... చాలామంది కుక్క కాటు వల్ల మరణించేరు. గ్రామస్తుల్లో అలజడి రేగింది కరణం కామయ్య తలారిని పిల్చేడు –

"వరే – సూరి –"

"ఏఁ బాబయ్యా ..."

"నువ్వు నీ గూడెంలో వాళ్లు . కల్సి ఆ కుక్క యీ గ్రామంలో ఎక్కడ కనబడేతే అక్కడ చంపండిరా అన్నాడు కరణం కామయ్య.

అలాగే అని వెళ్లిపోయేడు తలారి సూరి
ఆ తర్వాత ...
వారం గడిచింది ...
వూర్లో ఎవరూ ... కుక్క కాటు వల్ల చావలేదు
కరణం పేరు విని కుక్క పారిపోయిందో ?
లేక కరణం కన్న ఎత్తుకు పై ఎత్తు వేసిందో
చెప్పలేం కాని



ఇటీవల ఆంధ్ర సంస్కృతి సమితి భువనేశ్వర్‌లో శ్రీ వాడ్రేవు గవర్రాజు (కొవ్వూరు) ఆధ్వర్యాన శ్రీ వెంకటేశ్వర కళ్యాణం అతి వైభవంగా జరిగినది కళ్యాణ వేదికపై పద్మావతీ శ్రీనివాసులని చూడవచ్చు

ఆ సౌభాగ్యంపురంలో కుక్క లేదు

* * *

ఎవరూ కొనని లంకంత పెరడు వున్న ఓ పెంకుటిల్లును ఓ పార్టీకి మాయ మాటలు చెప్పి తన వల్లో వేసుకొని యిల్లు అతనికి కొనిపించి – టౌను నించి వస్తున్నాడు కరణం కామయ్య అతడి పక్కనే వున్నాడు యగ్గేసం వాళ్ళిద్దరి లాల్చీ జేబులు డబ్బుతో బరువుగా వున్నాయ్ వాళ్ళిద్దరి వెనకగా జెమా జెట్టీలాంటి ఇద్దరు వెట్టీలు నడుస్తున్నారు

ఆ సెరువు సూత్తే మాలచ్మిలాంటి బుగత పెళ్ళం గేపకం వస్తున్నాదిరా – విచారంగా అన్నాడు వో వెట్టి

ఔన్రా బంగారంలాంటి ఎల్ల – ఎ సుఖం అనువవించకుండానే పోయిందిరా సాను బూతిగా అన్నాడు కరణం

మాయదారి కుక్క వారం నుంచి వూళ్లో కనపళ్లేదు వూళ్లో మాత్రం అంతా సుఖంగా వున్నారు యగ్గేసం నెమ్మదిగా అన్నాడు

"యెదవ కుక్క కనపళ్లేదు ... కనిపిస్తే సంపేద్దును ..." కసిగా అన్నాడు వెట్టి.

"ఒరే! మరెవరి కుక్క అయినా అయితే ... కరణంగారు చంపించేవారే ... కాని ఆ కుక్క బాబుగారింట్లో పెరిగిందిరా. ఆ కుక్క అక్కడే తిండి తినేదిరా ... హఠాత్తుగా యింట్లోంచి వెళ్లిపోయింది. ఆ తర్వాత మనుషుల మీద పగబట్టినట్టు వూళ్లో మనుషులను కరచి పిచ్చెక్కిపోయిందిరా – పాపం ..." యగ్గేసం అన్నాడు.

"ఔను పంతులు నువ్వు చెప్పింది నిజమే!" అన్నాడు కరణం.

అంతా మౌనంగా నడుస్తూ వస్తున్నారు ... వాతావరణం నిశ్శబ్దంగా వుంది .. దూరంగా కీచురాళ్లు అరుస్తున్నాయి.

కరణంగారు వేపు చూసేడు యగ్గేసం.

"నీ లాగే నాకూ ఆ కుక్కను చంపాలనే అను-

ఖలునకు ....

కున్నాను కానీ పెంచిన ప్రేమవల్ల చంపలేక పోయాన్రా అదే మరో కుక్క అయితే కరణం కామయ్య మాట పూర్తవకుండానే ఎక్కణ్నుంచి వచ్చిందో మెరుపులా వచ్చి కుందిరా కరణాన్ని కరచి అదే వేగంతో తుప్పల్లోకి వెళ్ళిపోయింది కరణం కామయ్యగారి పెంపుడు కుక్క

అబ్బా చచ్చేన్రోయ్ వెంకడూ ప్రాణం పోతుందిరా వెళ్లండ్రా దాన్ని చంపండ్రా బాధగా అర్చేడు కరణం

ఎట్టింది బాబు ఎవర్ని సంపాల ?

ఇద్దరు వెట్టీలు ప్రశ్నించారు

కుక్కన్రా

ఎ కుక్కను బాబు ?

మా ఇంటి కుక్కనేరా

ఆ కుక్క యీ వూర్లో నేదు కదా బాబు ?

లేదురా అది ఇన్నాళ్ళూ ఎక్కడో వుండి యివేళ నన్ను యీ చీకట్లో కర్చిందిరా వెళ్లండ్రా – వెళ్లి ... దాన్ని చంపండ్రా ... బాధను ఓర్చుకుంటూ అన్నాడు.

* * *

కరణం కామయ్యగార్ని కుక్క కర్చిందన్న వార్త అనతికాలంలో సౌభాగ్యపురం అంతా ప్లేగు వ్యాధిలా వ్యాపించింది. జనం అంతా కరణంగారి ఇంటిముందు మూగేరు. కొందరు పాత గుడ్డ కాల్చి పొగవేయమన్నారు. కొందరు కుర్రాళ్లు సూదిమందు ఆ వూరి ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాకు లేనందువల్ల మందు తేవడం కోసం పట్నానికి ప్రయాణం కట్టారు.

"మీరు కాస్త వోర్చుకుంటే ... నా ఎడం కాలికున్న పెద్దాపురం చెప్పుతో ... ఆ కాటు మీద ఒక దెబ్బ వేస్తాను ఏఁవంటారు– యగ్గేసం ముందుకు వంగుని ఎడం కాలు చెప్పు తీయబోయేడు – మంచంమ్మీద పడుక్కున్న కరణం కామయ్య వొద్దన్నట్టుగా చెయ్యి వూపేడు కొందరు మనుషులు వాళ్లకి తెలిసినవి వాళ్ళు యితర్లు చెప్పుకుంటే వుంటే విన్న భైరాగి చిట్కాలు వాడమని కరణంగార్కి ఉచిత సలహాలు ఇచ్చేరు

కరణం కామయ్య విషం మింగిన నీలకంఠుడిలా బాదతో కళ్ళు మూసుకున్నాడు

ఆ రాత్రి

సౌభాగ్యపురం ప్రజలకు మరో శివరాత్రి అయింది అంతా కరణంగారి యింటి ముందు జాగరం చేసేరు –

తెల్లవారింది

పట్నం నుంచి కుర్రాళ్లు వచ్చి కరణం కామయ్య ఇంటి ముందాగేరు

సూది మందు తెచ్చేర్రా నీర్సంగా అడిగేడు కామయ్య

టౌను అంతా తిరిగేం కరణంగారు అక్కడా స్టాకు లేదంట ... చావు కబురు – క్షమించాలి స్టాకు లేదన్న కబురు చల్లగా చెప్పి వెళ్లిపోయేరు.

అంతలో ...

వేగంగా అక్కడికొచ్చేరు కరణంగారి వెట్టీలు

"ఏఁవిట్రా – ఆ కంగారు ...?" ఆత్రంగా ప్రశ్నించేడు యగ్గేసం –

"బాబూ ... ఆ ముండా కుక్క ..." ఆగేడు ఒక వెట్టివాడు.

"వూఁ – దొరికిందా – చంపేసేరా ...?" ప్రశ్నించేడు కరణం.


"నేదు బాబు ... మేము దాన్ని సంపకుండానే అది నెత్తురు కక్కుని పోలమ్మ గుడి కాడ సచ్చి పడి వుంది బాబయ్య ... పీడ వొదిలిపోనాది" సంతోషంగా చెప్పేడు వెంకడు.

కరణంగారి – కుక్క కాటువల్ల సౌభాగ్యపురం ప్రజలు మరణించేరు –

కరణంగార్ని కరచి ... కుక్క చచ్చిపోయింది –

అంకితం :–

మా గురువుగారైన శ్రీ అంగర వెంకట కృష్ణారావు గార్కి కృతజ్ఞతలతో –రచయిత



హైదరాబాదు నోట్‌బుక్

వాగ్గేయకారులు

వట్టిపల్లి కృష్ణమూర్తిగారు -

ఎన్ని జన్మములైన నెత్తెద నాకేమి?
నన్ను కాపాడుచు నా వెంట నీవుండ .ప.
ఎన్ని జన్మములైన నెన్నడైన చెడి మనసు మారి
నిన్ను జేరుదునన్న నిజము తెల్పిననాడు .అ.ప.
చ. అన్ని వేళల నిన్ను సన్నుతింపకున్న
కొన్ని త్రుటులనైన కూడ మందువుగా
చీకు చింత లేక చేయెత్తి మొక్కుచు
నా కోర్కెలణగార కాశీనాథార్చిత


అని వట్టిపల్లి కృష్ణమూర్తిగారు మాయా మాళవ గౌళలో ఆవేదనతో గళమెత్తినప్పుడు భగవంతుడు వచ్చి అభయ మిచ్చినట్లనిపిస్తుంది. భక్తునికి - నిజమైన భక్తునికి కావలసింది మోక్షంకాదని, నిరంతర భగవన్నామ సంకీర్తనమని రూపగోస్వామి అంటారు. కనుక వట్టిపల్లివారూ ఎన్ని జన్మలైనా ఎత్తడానికి సిద్ధంగా వుంటానంటున్నారు. ఆర్తరక్షణుని అభయం ఉండగా - వర్ధించేవాడు మనవాడయితే - ఎక్కడ జన్మిస్తే ఏమి? ఎన్నిసార్లు జన్మిస్తే ఏమి?వట్టిపల్లివారు రమణ భక్తులు. కనుక

శ్రీ రమణ గురువరుని
సేవింపవే మనసా .ప.
గౌరీశ సన్నిధిని
కఠిన తప మొనరించి
వారి ప్రేమను పంచ
వచ్చినట్టి ఘనుని. అ. ప.
చ. నీవెవడవని యడుగ
నేన నేనని పల్కి
నీ వాసమేదన్న నిఖిలమనుచు దా
మౌనమ్ముగా నుండి పరమ సుఖము లో సంగి
జ్ఞా నియై జగమేలు కాశీనాథార్చితుని.

అని శంకరాభరణంలో ఆలపిస్తుంటే, వటతరు మూలంలో మౌన ముద్రతో శిష్యుల సంశయాలను ఛేదిస్తున్న శంకర భగవత్పాదుల అపరావతారమైన రమణులు సాక్షాత్కరించారనిపించింది. ఇలా వట్టిపల్లి వారు ఇంత వరకు ఐదారువేల కీర్తనలు వివిధానుభూతులతో, వివిధ సన్నివేశాలలో ఆలపించారు. వట్టిపల్లివారి వాణిలో ఇలాటి ఆధ్యాత్మిక సౌరభాలకు కారణమేమిటా?- అని ఆలోచించబోయాను. ఎక్కువ ఆలోచన అవసరం లేకే చిక్కు ముడే విడిపోయింది. ఔను! విజయనగర సామ్రాజ్యం దైవదుర్విలసితంతో దొర్లిపోయిన తర్వాత ఆ సామ్రాజ్యంలోని మండలాల మహీపతులు కళాసాహిత్య పోషకులయ్యారు. అలాటి వారిలో ఒకరు కార్వేటి నగర సంస్థానాధీశులు. వీరి సంగీత సాహిత్య పోషణకు సారంగపాణి పదాలు, మున్నగునవి తార్కాణాలు. ఈ సంస్థాన శాస్త్ర విద్వాంసులు వట్టిపల్లివారు. ఈ వంశంలో షట్శాస్త్ర పారంగతులు. వేదవేత్తలు, జ్యోతిషాయుర్వేదజ్ఞులు ప్రభవించారు. 1920 ప్రాంతంలో . మహావిఖ్యాతులు నరకంఠీరవ శాస్త్రిగారు. ఆయన ప్రతిభను సంస్కృతజ్ఞులు కథలుగా చెప్పుకొనేవారు. ఆయన సుబంధుని వాసవదత్తను బాల్యంలోనే ఆర్యావృత్తంలో రచించారు దానిని విని దేవాచార్యుడు అబ్బురపడ్డాడట.

ఆర్యాంచ కారబాల్యే
దేవాచార్యస్య విస్మయామత్రమ్:

"నరకంఠీరవస్య చరితం" అనే మకుటంతో విరాజిల్లే పంచ చామరాలను విద్యార్థులం తరచు చెప్పుకొనే వాళ్లం. ఆయన ఆంధ్రావళి దౌర్భాగ్యం వల్ల అకాల మృత్యువు వాతపడ్డారు. నూనూగు మీసాల నూత్న యౌవనంలోనే ఆయన కవికుల కంఠీరవులని పేరుపొందారు. అలాటి వంశంలో జన్మించినవారు కృష్ణమూర్తిగారు. వంశానికి ప్రాధాన్యమిస్తున్నానని భ్రమపడవద్దు. ఉత్తమ వంశంలో కుక్కమూతి పిందెలు పుట్టవచ్చు. కాని, కృష్ణమూర్తి గారికి వంశానుగుణమైన యోగ్యతలు లభించడం భాగ్య విశేషం. తండ్రి వీరేశ్వర శాస్త్రిగారు, పండితులు. పితామహులు సాక్షాత్తు నరకంఠీరవ శాస్త్రిగారు. జనని శేషమ్మగారు సంగీతజ్ఞులు. కృష్ణమూర్తిగారు చిత్తూరు జిల్లా ముక్కరవానిపాలెంలో 1924 జనవరి 15న



జన్మించారు. నెల్లూరుజిల్లా బుచ్చిరెడ్డిపాలెం బోర్డు హైస్కూలులో చదివారు. జీవిక కోసం దక్షిణ రైల్వేలో చేరి వాణిజ్య శాఖలో జీవితం గడిపి 1983 జనవరి 31న పదవీవిరమణ చేసి, మద్రాసులో (86/1 మణలి న్యూటౌన్, మద్రాసు-600113) స్థిరపడ్డారు. కాని వట్టిపల్లి వారి దృష్టిమాత్రం, నగర పర్యటన చేస్తున్న జనకుని దృష్టి శిరస్సు మీది జలకుంభమునందే లగ్నమైనట్టు, నిరంతరం ఆధ్యాత్మిక చింతన కీర్తనలలో లగ్నమైంది. దానికి రమణమహర్షుల, కంచికామకోటి పీఠాధిపతుల అనుగ్రహం తోడైంది. ఇకనేమి కీర్తనలు దారావాహికంగా వెలువడడం ప్రారంభించాయి. వాటి ప్రాదుర్భావం ఎలా జరిగిందో వట్టిపల్లివారు వివరించారు:- "1950 అక్టోబర్ నాటి మాట. నేను ఉద్యోగరీత్యా తెనాలిలో మారిస్‌పేటలో కాపురముండెడివాడను. ఉద్యోగము రైల్వేస్టేషనులో అవి శరన్నవరాత్ర పర్వదినములు ఉత్సవములు పాట కచేరిలు హరికథలు జరుగు చోట కొకనాటి సాయంకాలము పోయి యుండగా నేను బావ గీతములు వ్రాసెదనని ఒక సంగీత విద్వాంసునకు నన్నెవరో పరిచయము చేసిరి. నేను రెండు మూడు గీతములు వినిపింపగా, భావము లేక గీతముండునా? భావగీతములేమిటి? హాయిగా త్యాగయ్యవలె మీరు కీర్తనలు వ్రాయకూడదా ఈ పిచ్చి వదిలిపెట్టి?- అన్నారు. సాయంకాలము 5.30 గంటలగుచున్నది. ఆ సంగీత విద్వాంసులు కీర్తిశేషులు ఉప్పలపాటి అంకమ్మగారు. వారింటికి పిలుచుకుని పోయి, తంబుర శ్రుతిచేసి -షణ్ముఖప్రియ రాగాలాపన చేసి, 'ఏది పాట వ్రాయండి' అన్నారు. అప్పుడే రమణవాణి "పలుకవేమిరా?పార్వతీ తనయ!" అన్న కృతి 6-00 గంటలకు వెలువడినది. విచిత్రము! నేనా పాట వ్రాసినది!-అనుకున్నాను. నాకు సంగీతము తెలియదు గదా! ... నేను మదరాసుకు మార్పు చేసికొని వచ్చునంతవరకు కీర్తనలు దినమునకు రెండు మూడు వచ్చుచుండెడివి. వారప్పటికప్పుడు పాడి వినిపించుచుండెడివారు. ఈ విధముగ 80 కీర్తనలను స్వరపరచిరి." ... గుంటూరులో ఎక్కిరాల కృష్ణమాచార్యులుగారి స్నేహము సహృదయత మెరుగులు దిద్దుకొని. వివిధ గతులలో కీర్తనలు వచ్చెడివి. వ్రాసికొనుచుండు వాడను. అని వట్టిపల్లివారు అంటారు. అంతలోనే సర్దుకొని, 'వ్రాయునది నేను కాను.

పలుకునది రామ నామము
పలుకుచు పలికించు పూజ్య పావని తానై
పలుకుట తెలివిగ తలపక
పలికెదు నీ కాశీనాథు పాపములడుచున్."

అన్నారు. ప్రతి కీర్తనలోను కాశీనాథ ముద్ర వుంది వీరి వంశంలోని కాశీనాథశాస్త్రి గొప్ప తర్క వేదాంత శాస్త్రజ్ఞులు. ఆయన పేరు ముద్రగ పెట్టుకున్నారేమో ఈయన.

వట్టిపల్లివారు తమకేమీ రాదని చెప్పుకుంటారు ఆత్మ తత్త్వ దర్శనము; తన్మార్గము పాండిత్యంతో వచ్చేవి కావు-

నాయ మాత్మా ప్రవచనేనలభ్యో
నమేధయా న బహునాశ్రుతేన
యమే వైష వృణుతే తేనలభ్యః
తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వాం.

అని శ్రుతి. ఈ పరమాత్మ పాండిత్యంతో లభించదు. అతనికే అనుగ్రహం కలుగాలి. అప్పుడే అలాటి అనుగ్రహితునికి తన స్వరూపం వివరిస్తాడు - కనుక ఆ అనుగ్రహం వట్టిపల్లివారికి పూర్తిగా వుంది. ఈ కీర్తనలు రేడియోలో ప్రసారం కావడం చాలదు. తిరుమల తిరుపతి దేవస్థానం వంటి సంస్థ ప్రచురించాలి. వట్టిపల్లివారు ఇంకా శతమానం వుండి శతసహస్ర కీర్తనలు రచించాలి.

ఉపశ్రుతి:-

ఏం భాగవతార్‌గారూ, వంగి వంగి నడుస్తున్నారు?- అనడిగాను చనువున్న ఒక హరిదాసుగారిని. ఏముంది, సన్మానపు దండలతో మెడ వంగిపోయింది. వంగి నడవక ఏం చేస్తారు పాపం!- అన్నారు పక్కన వున్నవారు.

-తిరుమల రామచంద్ర

అమెరికాలో ఎయిడ్స్ విలయతాండవం!

గత నాలుగేళ్ళుగా అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలని భయభ్రాంతులకి గురిచేస్తున్న వింత జబ్బు ఎయిడ్స్ (అక్వయిర్డ్ ఇమ్యూన్ డెఫిషియన్సీ సిండ్రోమ్) ఇప్పుడు మరింత విజృంభించి **మహమ్మారిలా** విలయతాండవం చేస్తున్నది. ఇటీవల అమెరికన్ వారపత్రిక 'టైమ్' దీనిని గురించి వరసగా రెండు సంచికల్లో ప్రముఖంగా ప్రచురించింది.

మానవ శరీరంలోని రోగనిరోధక శక్తిని సమూలంగా నాశనంచేసే ఈ వ్యాధి ఒక రకం వైరస్‌వల్ల సంక్రమిస్తున్నట్లు తేలింది. రక్తంలోని తెల్లకణాలలో ఒక భాగం అయిన 'టి' సెల్స్ శరీరంలోని రోగనిరోధక శక్తిని ఉద్దీపింప చెయ్యడంలో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఎయిడ్స్ వైరస్ మొదట ఒక 'టి' కణంలో ప్రవేశించి దానిలో అమిత వేగంగా వృద్ధిచెంది మిగతా కణాలకి వ్యాపించి అన్నిటినీ నాశనం చేస్తాయి. అందువల్ల శరీరంలోని రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణించి ప్రమాదకరమైన అంటువ్యాధులకి గురై రోగి మరణించడం జరుగుతుంది.

అమెరికా సంయుక్తరాష్ట్రాలలో ఈ వ్యాధి తప్పటడుగులువేసే పసిపిల్లల నించి ముదుకాళ్ళ ముసలివారిదాకా ఇంతవరకు దాదాపు 12 వేలమందికి సంక్రమించింది. వీరిలో 600 మంది పిల్లలు ఉన్నారు. ఈ పసిపిల్లల ప్రాణాలని కాపాడటం అసంభవం, కాకపోతే వారిజీవిత కాలాన్ని మరికొంత పొడిగించవచ్చుని పిల్లలకి సంబంధించిన ఎయిడ్స్ రోగనిపుణుడు ప్రొ. ఆర్యే రూబిన్‌స్టెయిన్ అన్నారు.

ఎయిడ్స్ సలింగ సంపర్కం చేసేవారిలో 73 శాతం, మాదక ద్రవ్యాలని ఇంజక్షన్ ద్వారా శరీరంలోకి ఎక్కించుకునే వ్యసనంగల **వారిలో** 17



రాక్ హడ్సన్

శాతం, హిమోఫీలియా (గాయాలు తగిలినప్పుడు రక్తస్రావం ఆగకపోవడం) జబ్బు ఉన్నవారిలో ఒకశాతం ఉన్నట్లు తెలుస్తున్నది. మిగతాశాతం అన్నిరంగాలలో నివారూ ఉన్నారు. వీరికి ఈ రోగం రక్తం ఎక్కించడం ద్వారానో, రోగగ్రస్తులైన వేశ్యలు, మాదక ద్రవ్యాలకి అలవాటుపడిన వారివల్లనో సంక్రమించి ఉండవచ్చునని భావించబడుతున్నది. ఏ రకం లైంగిక సంబంధమైనా ఈ రోగవ్యాప్తికి కారణం కావచ్చుని దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డా. అలెగ్జాండ్రా లెవిన్ అన్నారు.

ఇంతవరకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో దాదాపు 12 వేల మందికి ఈ వ్యాధి వచ్చింది. ప్రతి పదినెలలకీ ఈ రోగులసంఖ్య రెట్టింపు అవుతున్నదని వైద్యులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికి 6 వేలమంది ఎయిడ్స్‌కి బలైపోయారు.

ఎయిడ్స్‌తో బాధ పడుతున్న రాక్ హడ్సన్

ప్రఖ్యాత హాలీఉడ్ సినిమా హీరో, టి.వి. నటుడు రాక్‌హడ్సన్ కూడా ఎయిడ్స్‌తో బాధపడుతున్నట్లు తెలియగానే హాలీఉడ్‌లో కలవరం బయలుదేరింది. ఆయనే తమకి సలింగసంపర్కం అలవాటు ఉన్నట్లు వెల్లడించారు. రాక్‌హడ్సన్‌కి మొదట లివర్ కాన్సర్ అనుకున్నారు. కానీ అది చివరికి ఎయిడ్స్‌గా తేలింది. అమెరికాలో చికిత్సతోపాటు ఆయన పారిస్‌లోని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్‌లో కూడా ఈ జబ్బుని నయం చేయించుకోడానికి వెళ్ళివచ్చారు. కానీ ఫలితం ఎలా ఉంటుందో తెలియదు. హాలీఉడ్ సినీ నటులలో, రంగస్థల కళాకారులలో ఎంతోమంది సలింగ సంపర్కం అలవాటు కలవారే. కానీ కోట్లాది మంది అభిమానులు రాక్‌హడ్సన్ కూడా అలాంటి వ్యక్తేనంటే నమ్మలేకుండా ఉన్నారు. అమెరికన్ సమాజంలో సలింగ సంపర్కం గలవారు ఎంతోమంది ఉన్నారు. 50వ దశకం నించీ సంప్రదాయాల గురించిన నమ్మకాలన్నీ మారిపోవడంతో వారు బహిరంగంగానే ఎన్నో రంగాలలో చురుకుగా పాల్గొనటం ప్రారంభించారు. వారిపై ఎన్నో సినిమాలు, నాటకాలు వచ్చాయి. కానీ ఏ ఒక్క నటుడూ తనకి సలింగ సంపర్కం అలవాటు ఉన్నట్లు చెప్పుకోలేదు. దానికి కారణం ప్రేక్షకులలో తమపట్ల వ్యతిరేక భావం కలుగుతుందని కావచ్చు, తమ వ్యక్తిగత జీవిత సత్యాలు బయటికి తెలిస్తే




సాల్ మైనియో



రేమాన్ నోవరో




ఎరోల్ ఫ్లిన్



టైరాన్ పవర్



మాంట్ గోమరి క్లిఫ్ట్



ఎయిడ్స్ నిరోధక దుస్తులని ధరించిన జైలు కాపలాదారు

వ్రత్తితో భవిష్యత్తు ఉండదేమోనన్న భయంవల్ల ఎవరూ అలాంటివి వెల్లడించలేదు కానీ మూకీ చిత్రాల నాటి నటుడు రేమాన్ నోవరో నుంచి ఇప్పటి మాంట్ గోమరీ క్లిఫ్ట్ వరకూ ఉన్న టైరాన్‌పవర్, ఎరోల్ ఫ్లిన్, సాల్‌మైనియో, ఇంకా నేటి ప్రముఖ హాలీవుడ్ నటులెంతోమందికి, రచయితలు కీన్స్, షేక్స్పియర్, ఆస్కార్‌వైల్డ్, టెన్నిస్ క్రీడాకారుడు బిల్టిన్, కెమాల్‌పాషా, మాలిక్ కాఫర్ యొక్క ఖలాస్లేను, ఎసిలెస్, అలెగ్జాండర్‌లతో సహా గ్రీకుదేశం వారిలో చాలామందికి ఈ అలవాటు ఉండని అంటారు.

భయంకరమైన ఎయిడ్స్ వ్యాధిని అదుపు చెయ్యటానికి అ.సం.రా. లలో ఎన్నో ప్రయత్నాలు ప్రయోగాలు జరుగుతున్నాయి. లక్షల డాలర్లు ఖర్చుపెట్టి వ్యాధిని అదుపు చేసే కేంద్రాలని నిర్వహిస్తున్నారు. అయినా ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుంది. గతంలో ఇలాంటి భయంకరమైన అంటువ్యాధులు ఎన్నో వచ్చాయి. 1918–19లలో స్పానిష్‌ఫ్లూ అనే వైరస్ వ్యాధి వ్యాపించి ప్రపంచంలో 20 లక్షల మందిని బలిగొన్నది. ఒక్క అమెరికా సంయుక్తరాష్ట్రాలలోనే 5 లక్షలమంది మరణించారు. 1848లో కలరా వ్యాధివల్ల ఎదిలక్షలమంది రష్యన్‌లు బలైపోయారు. అయితే ఈ జబ్బులలో జ్వరం తగ్గడం, తిరిగి కోలుకొని ప్రాణాలని నిలబెట్టుకోవటం అనేది ఉంది కానీ ఎయిడ్స్ వ్యాధిపీడితులలో అలాంటి ఆశ కనిపించడంలేదు. ఈ 'శతాబ్దపు జబ్బు'గా ఎయిడ్స్‌ని అమెరికాలో భావిస్తున్నారు దీనికి కారణం ఒక రకమైన వైరస్ అని ఎవరూ ఊహించనంత త్వరగా కనిపెట్టారు ఇది మిగతా రకాల వైరస్‌లలానే వెయ్యిరెట్ల వేగంతో వృద్ధిచెందే ప్రత్యేక జీవలక్షణం కలది.

ఎయిడ్స్‌వైరస్ శరీరంలో ప్రవేశించగానే అందరికీ తీవ్రమైన రోగలక్షణాలు బహిర్గతం కాకపోవచ్చు. కాని వారి ద్వారా అది ఇతరులకి సంక్రమిస్తుంది. మరొక వర్గం వారిలో వ్యాధి నిరోధకశక్తి క్షీణించడంవల్ల కలిగే లక్షణాలు, నలతగా ఉండటం, బరువు తగ్గిపోవటం, లింఫ్ గ్రంథులవాపు వంటివి కనిపిస్తాయి. దీన్ని ఎయిడ్స్ **రిలేటెడ్** కాంప్లెక్స్ లేదా ఎ.ఆర్.సి. అంటారు. ఈ లక్షణాలు ఉన్నవారు ఎక్కడో కానీ తీవ్రమైన వ్యాధికి గురికారు. అ.సం.రా లలో బయటపడిన 12 వేల ఎయిడ్స్ కేసులలో కేవలం 5 నుంచి 10 మందికి మాత్రమే ఈ ఎ.ఆర్.సి. లక్షణాలు ఉన్నాయి. మచ్చుకి చేసిన రక్త పరీక్షల అధ్యయనం ద్వారా అ.సం.రా. లలో 5 నుంచి 10 లక్షల మందిలో ఎలాంటి రోగలక్షణాలూ లేకుండానే ఈ వైరస్ ఉన్నట్లు తేలింది. వాళ్ల భవిష్యత్తు ఏమిటో



ఎయిడ్స్ వ్యాప్తికి మూలకారణంగా భావిస్తున్న ఆఫ్రికా ఆకుపచ్చ కోతి

ఎవరూ చెప్పలేరు. వీరిలో 5 నుంచి 10 శాతం మందికి 5 సంవత్సరాలలోగా ఎయిడ్స్ రావచ్చుని అనుకుంటున్నారు. కానీ ఖచ్చితంగా ఎవరికి వస్తుందన్నది తెలియదు. ఎ.ఆర్.సి. లక్షణాలు కలవారిలో 20 శాతం మందికి మూడేళ్లలోగా ఎయిడ్స్ జబ్బు రావచ్చుట.

ఆఫ్రికాలో ఎయిడ్స్!

మధ్య ఆఫ్రికా దేశాలలో కూడా ఎయిడ్స్‌వ్యాధి కనిపిస్తున్నది, అయితే అక్కడ సలింగ సంపర్కం గలవారిలో కాక మామూలు ప్రజలలో కూడా కనిపిస్తున్నది. తూర్పు ఆఫ్రికాలోని ఒక కెనడియన్ పరిశోధకుడి అంచనా ప్రకారం అక్కడ ఈ వ్యాధి వ్యభిచారంవల్ల వ్యాపిస్తున్నట్లు తేలింది తృతీయ ప్రపంచదేశాలలోని అనారోగ్య పరిస్థితులు ఎయిడ్స్ వ్యాధికి చాలా ఎక్కువగా దోహదం చేస్తాయని భావించబడుతున్నది. మధ్య ఆఫ్రికాలోని పరిశోధకుల అంచనాల ప్రకారం ఎయిడ్స్ ఈ ఖండంలోనే ఉద్భవించిందని తెలుస్తున్నది. అక్కడి ఆకుపచ్చకోతుల రక్తంలో ఈ వైరస్ ఉందట. 200 కోతుల రక్తాన్ని మచ్చుకి పరీక్షిస్తే 70 శాతం కోతులలో ఈ వైరస్ కనిపించిందట. కానీ అది కోతులకి ఏ మాత్రం అపకారం చెయ్యదని తేలింది. గత 20 నుంచి 40 సంవత్సరాలుగా ఈ కోతులవల్ల మనుషులకి ఈ వైరస్ సంక్రమించి ఎయిడ్స్‌గా పరిణమించి ఉండవచ్చునని ఊహిస్తున్నారు. 1960–70 ప్రాంతంలో మధ్య ఆఫ్రికాలోని హైటియన్‌లు తూర్పు అమెరికా, యూరోప్‌లకి వలసవెళ్లారు. వారిద్వారా ఇది అమెరికాలో వ్యాపించినదే కానీ ఆకాశంనించి ఊడిపడ్డది కాదని పరిశోధకుల అభిప్రాయం.


గత నాలుగేళ్లుగా అ.సం.రా.లలో ఎయిడ్స్ వ్యాపిస్తున్నప్పటికీ దానికి గురైనవారి జీవితకాలాన్ని పొడిగించడంలో అప్పటికీ ఇప్పటికీ తేడా ఏమీ కనిపించడంలేదని డా. వోల్‌బెర్‌డింగ్ అన్నారు.

ఎయిడ్స్ రోగుల దయనీయ స్థితి

అమెరికన్ సమాజంలో ఎయిడ్స్‌కి గురిఅయినవారి స్థితి ఎంతో దయనీయంగా ఉంది. వారి నీడ అయినా తమమీద పడటానికి మిగతావారు భయపడుతున్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకి చికిత్స చేస్తున్న ఒక డాక్టరుని ఆయన ఉంటున్న ఫ్లాట్‌ని ఖాళీ చేయవలసిందిగా భవన నిర్మాణ

ఎయిడ్స్ రోగికి కృత్రిమశ్వాస కల్పిస్తున్న అగ్నిమాపకదళం ఉద్యోగి






ప్రథమ బహుమతి పొందిన చిత్రం

"బ్రెయినీ టు మారో"


చిత్రకారుడు : పి. పి. రామకుమార్



ద్వితీయ బహుమతి పొందిన చిత్రం

"సింబల్ ఆఫ్ లవ్"

చిత్రకారుడు : వి. సూర్యనారాయణ



తృతీయ బహుమతి పొందిన చిత్రం

"ఉలూచి- అర్జున"

చిత్రకారుడు : పి. రవికుమార్

రాష్ట్రస్థా చిత్రకళా ప్రదర్శన

బాపట్ల లలితకళా కేంద్రం ఆధ్వర్యంలో 14వ రాష్ట్రస్థాయి చిత్రకళా ప్రదర్శన ఇటీవల బాపట్ల వ్యవసాయ కళాశాల ఆవరణలో జరిగింది. ఈ ప్రదర్శనను ప్రముఖ చిత్రకారులు శ్రీ వడ్లమాని మధుసూదనరావు ప్రారంభించారు. ప్రముఖ చిత్రకళా విమర్శకులు శ్రీ ఎ. వి. టోమ్సె ప్రసంగించారు. వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. బాలసుబ్రమనియన్ ప్రారంభ సభకు అధ్యక్షత వహించారు.

ఈ చిత్రకళా ప్రదర్శనలో మొత్తం 52 చిత్రాలు ఉన్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 20 మంది చిత్రకారులు పాల్గొన్నారు.

ప్రథమ బహుమతి 'పాబ్లో పికాసో అవార్డు' శ్రీ పి. పి. రామకుమార్ చిత్రం 'బ్రెయినీ టుమారో'కు లభించింది.

ద్వితీయ బహుమతి 'దేవీప్రసాద్‌రాయ్ చౌధురి అవార్డు' శ్రీకాకుళం చిత్రకారుడు శ్రీ వి. సూర్యనారాయణ చిత్రం 'సింబల్ ఆఫ్ లవ్'కు లభించింది.

తృతీయ బహుమతి 'దామెర్ల రామారావు అవార్డు' రాజమండ్రి చిత్రకారుడు శ్రీ పి. రవికుమార్ చిత్రం 'ఉలూచి – అర్జున'కు లభించింది.

ఇంకా అయిదు చిత్రాలకు ప్రత్యేక బహుమతులు, కొన్ని చిత్రాలకు అత్యుత్తమ, ఉత్తమ ప్రశంసా పత్రాలు లభించాయి. □

అభినందన ఫిల్మ్ అవార్డులు

హైదరాబాదులోని రవీంద్ర భారతిలో సెప్టెంబర్ 23వ తేదీన "అభినందన ఫిల్మ్ అవార్డుల" ఉత్సవాలని బాంబినో వెర్మిసిల్లి ని ఉత్పత్తిదారులయిన జన జీవన్ ఫుడ్స్ ప్రైవేటు లిమిటెడ్ వారి సహకారంతో నిర్వహిస్తారు.

నాగయ్య అవార్డు డా. అక్కినేని నాగేశ్వరరావు, కన్నాంబ అవార్డు డా. భానుమతి రామకృష్ణ, బి. ఎన్. రెడ్డి అవార్డు శ్రీ కమలాకర కామేశ్వరరావు, గూడవల్లి రామబ్రహ్మం అవార్డు శ్రీ నాగిరెడ్డి, పెండ్యాల నాగేశ్వరరావు అవార్డు శ్రీ ఎస్. రాజేశ్వరరావు, ఘంటసాల అవార్డు శ్రీమతి బాల సరస్వతి, మూదిరెడ్డి సులోచన అవార్డు శ్రీమతి మాలతీ చందూర్, రావూరు వెంకట సత్యనారాయణ అవార్డు శ్రీ ఆచార్య దివాకర్ల వెంకటావధాని, ముట్నూరి కృష్ణారావు అవార్డు శ్రీ సీలం రాజు వెంకట శేషయ్యగార్లకి లభించాయి. సెప్టెంబరు 23న జరిగే అవార్డుల ప్రదానోత్సవంలో వీరికి ఈ అవార్డులని అందజేస్తారు □

అమెరికాలో ఎయిడ్స్....

సహకార సంఘం నోటీసు ఇచ్చింది. ఆ భవనంలోకి ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు రావటంపట్ల భయంతో మిగతా ఫ్లాట్‌లలోవారు తీవ్ర అభ్యంతరాన్ని వెలిబుచ్చారట. అలాగే స్కూలులో చదివే పిల్లలని స్కూళ్ళనించి బయటకి పంపివేశారు. జైళ్ళలో ఉన్న ఎయిడ్స్ రోగులనించి రక్షణకోసం అక్కడి కాపలాదారులు ప్రత్యేకమైన దుస్తులు ధరిస్తున్నారు. అగ్నిమాపక దళంవారు ఈ రోగులు ప్రమాదాలలో చిక్కుకున్నప్పుడు వారిని కాపాడటానికి కృత్రిమ శ్వాస కల్పించడానికి ప్రత్యేక సాధనాలని ఉపయోగిస్తున్నారు. ఎయిడ్స్ ఉన్నవారి పునరావాసానికి ప్రభుత్వం ప్రత్యేక నిర్మాణాల కోసం నిధులని కేటాయిస్తున్నది. ఎయిడ్స్ పాలబడినవారు దానిని 'మరణ'శిక్షగా భావిస్తున్నారట.

అమెరికా, తదితర చోట్ల ఎయిడ్స్ నిరోధక మందులు కొన్ని ప్రయోగ దశలో ఉన్నాయి. పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్ (పారిస్) తయారు చేసిన హెచ్.పి.ఎ.–23 ఎయిడ్స్ వైరస్ క్రిమిలోని జన్యుప్రక్రియ సంకేతాన్ని మార్చే శక్తి కలదిగా భావిస్తున్నారు. ఇంకా కొన్ని మందులు వైరస్ నిరోధక ఔషధాలుగా పని చేస్తాయి. కానీ వ్యాధిగ్రస్తుల శరీరంలో తిరిగి వ్యాధినిరోధక శక్తిని మామూలు స్థితికి తీసుకు రాలేవు. పైగా వాటిని ఎక్కువ కాలం ఉపయోగిస్తే మూత్ర పిండాలు దెబ్బతినటం మొదలైన తీవ్రమైన దుష్ఫలితాలు కలుగుతాయి కాబట్టి నిరంతరంగా వాడటానికి అవి పనికిరావు.

అమెరికన్ సమాజంలోని విశృంఖల ధోరణుల పాలిట శాపంగా పరిణమించిందనుకుంటున్న ఈ భయంకరమైన ఎయిడ్స్ వ్యాధికి నిరోధక వాక్సిన్‌ని తయారు చెయ్యడానికి కృషి జరుగుతున్నది. బహుశః ఒకటి రెండేళ్ళలో అది సాధ్యం కావచ్చుని అనుకుంటున్నారు. వ్యాధినిరోధానికి, నివారణకి కొన్ని మందులు కొంత దోహదం చేసినా నైతిక విలువలపట్ల సమాజంలో సదవగాహన పెరగటం అన్నది కూడా ఎంతైనా అవసరం.

–ఎం.ఆర్.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd, by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3, Editor S Radhakrishna, Phones P B X 61247, 61248 & 75667